WWW.ninadam.co.in

# నినాదం

తెలుగు దినపత్రిక

బుధవారం మే 7, 2025

సంపుటి - 21 | పేజీలు -12 + 8 | సంచిక 230 | వెల - 7

నిఖార్సైన జర్నలిజం

Published from Hyderabad and Vijayawada Circulated from TS and AP.. Warangal, Nizamabad, Nalgonda, Mahabubnagar, Khammam, Karimnagar, Hyderabad, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Anantapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

అత్యంత ధనవం తుడిగా ముందున్న జస్టిస్ విశ్వనాథన్



4




న్యూఢిల్లీ, (నినాదం): కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ చీఫ్‌గా ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ మరో ఏడాదిపాటు కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆయన పదవీకాలం మరో ఏడాది పొడిగించారు.

TV3 CHANNEL

## అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. 4లో

## లిక్కరు ఫ్యాక్టరీకి రేషన్ బియ్యం



- నూకలతో కలిపి తరలింపు
- కొందరు మీడియేటర్ గా కోట్ల దందా
- అధికారుల పాత్రపై ఆరోపణలు

ప్రత్యేక ప్రతినిధి,(నినాదం) : అక్రమార్కులు అధికారిక నేరంచేయగలరా, అందరి కళ్లెదుటే ఏండ్లతరబడి అక్రమ రవాణాను సాగిస్తూ ఎవ్వరికి చిక్కకుండా ఉండగలరా అంటే అక్కడి పరిస్థితులు అవు ననే చెబుతున్నాయి. నూకల మాటున ఏండ్లతరబడీ టన్నులకొద్దీ రేషన్ బియ్యం ఆ జిల్లాలో పట్టపగలే పక్కదారిపడుతున్నాయి. ఓ లిక్కరు ఫ్యాక్టరీ కేంద్రంగా రాష్ట్రంలోని ఓ కీలకజిల్లాలో సాగుతున్న ఈ తతంగం ఆలస్యంగా వెలుగుచూసింది. నలుగురు సభ్యులుగలం ఓ దళారి ముఠా సదరు ఫాక్టరీకి, అక్రమార్కులకు మధ్యవర్తిత్వం వహించగా, కోట్ల విలువైన బియ్యం లిక్కరు లెక్కలోకి వెల్తున్నాయి. దీంతో సిఎం రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్నబియ్యం పథకం అక్కడ ప్రశ్నార్థకంగా మారింది. సివిల్ సప్లై, పోలీసు, విజిలెన్స్ మొదలగు ఇంతమంది కళ్లుగప్పి ఈ దందా ఎలాసాగుతోంది ? సదరు ఈ లిక్కర్ ఫ్యాక్టరీ ఏ జిల్లాకు చెందినది ?బియ్యం అక్రమ తరలింపులో అక్రమార్కులు పాటిస్తున్న టెక్నిక్ కులు ఏంటి?

నినాదం తరువాత సంచికలో....

## నగరంలో మరోమారు హైడ్రా దాడులు

- గచ్చిబౌలీ సంధ్యాకన్వెన్షన్‌లో కూల్చివేతలు
- మైలార్‌దేవ్ పల్లిలోనూ ఆక్రమణల తొలగింపు



హైదరాబాద్, (నినాదం): హైదరాబాద్ నగరంలో హైడ్రా మరోసారి భారీగా కూల్చివేతలను చేపట్టింది. గచ్చిబౌలిలోని సంధ్య కన్వెన్షన్ సెంటర్‌ను లక్ష్యంగా చేసుకొని మినీ హాల్, ఫుడ్ కోర్ట్స్‌తో పాటు అనేక అనుమతులు లేని ▸▸తరువాయి2లో



## కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

- రవాణా, శానిటరీ, భద్రతా, వైద్యం, ప్రచార చర్యలు పక్కాగా ఉండాలి
- చిన్న పిల్లలు, గర్భిణీలు, వృద్ధులకు ఎటువంటి ఇబ్బందులు రావొద్దు
- అధికార యంత్రాంగానికి రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, శ్రీధర్ బాబులు ఆదేశం
- రివ్యూ మీటింగులో పాల్గొన్న సీఎస్, డీజీపీ, ఎండోమెంట్ ప్రిన్స్ పల్ సెక్రటరీ

హైదరాబాద్, (నినాదం): భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం త్రివేణి సంగమం వద్ద ప్రవహించే "అంతర్వాహిని" సరస్వతీ నదీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికార యంత్రాంగానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఐటీ, పరిశ్రమలు, చేనేత శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం మంత్రి సురేఖ ఆధ్వర్యంలో కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల రివ్యూ మీటింగ్ హైదరాబాద్ సెక్రటేరియట్ లోని ఎండోమెంట్ మంత్రి కార్యాలయంలో జరిగింది. అత్యంత పవిత్రమైన ఈ త్రివేణి సంగమ స్నానానికి లక్షలాది భక్తులు మన రాష్ట్రం నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా వస్తారని తెలిపారు. సరస్వతీ నది పుష్కరాలు బృహస్పతి మిథున రాశి (మిథునరాశి) లోకి ప్రవేశించినప్పటి నుండి 12 రోజుల పాటు ఆచరిస్తారని, ఉమ్మడి రాష్ట్రంలో వచ్చిన పుష్కరాలు తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడిన తరువాత వచ్చాయని అన్నారు. 2025 మే 14న రాత్రి 10.35 గంటలకు బృహస్పతి మిథున రాశిలోకి ప్రవేశించే సమయంలో పుష్కరకాలం ప్రారంభమవుతాయని, అప్పటికే ఏర్పాట్లన్నీ పూర్తి కావాలని చెప్పారు. మరుసటి రోజు సూర్యోదయం నుంచి పుష్కర పుణ్యస్నానాలు ఆచరించాల్సి ఉంటుందని గుర్తు చేశారు. ఈ పుష్కరాల కోసం ప్రభుత్వం చేపట్టిన ఏర్పాట్ల వివరాలు భక్తులకు సమగ్రంగా తెలిపేందుకు కాళేశ్వరం సరస్వతి పుష్కరాల వెబ్ పోర్టల్, మొబైల్ యాప్‌ను రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, మంత్రి శ్రీధర్ బాబు ఇటీవల ప్రారంభించారు. సరస్వతీ పుష్కరాలకు వచ్చే భక్తులు, యాత్రికులకు సంబంధించిన వివరాలు తెలిపేందుకు వాటిని ప్రా రంభించినట్టు మంత్రి కొండా సురేఖ తెలిపారు. 'సరస్వతీ పుష్కరాలు' పండుగకు స్నాన ఘాట్ల విస్తరణతో సహా వివిధ అభివృద్ధి పనులను విస్తృతం గా చేపట్టినట్టు ఇరువురు మంత్రులు తెలిపారు. కొన్ని చిన్న చిన్న పనులు పెండింగ్ లో ఉన్నాయని... అవి కూడా పుష్కరాలు ప్రారంభం అయ్యేలోగా అయిపోతాయని అధికారు లకు మంత్రులు నివేదించారు. ఈ పుష్కరాలు విజయవంతం నిర్వహించేందుకు తమ ప్రభుత్వం చాలా క్రియాశీలకంగా పని చేస్తుందన్నారు. సమ్మక్క సారక్క జాతర, కొమురవెల్లి కల్యాణం, భద్రాచలం కల్యాణం మాదిరి ఈ పుష్కరాలు కూడా ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని తాము సంకల్పిస్తున్నట్టు చెప్పారు.

▸▸తరువాయి2లో

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటి మనిషి



- అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉంది
- గత ప్రభుత్వం నిర్వాకంపైనే సిఎం మాట్లాడారు
- ఉద్యోగుల రిటైర్మెంట్ ఎందుకు పెంచారో తెలియదా?
- కాళేశ్వరం కోసం లక్షకోట్లు ఎందుకు పెట్టారో తెలియదా
- కెటిఆర్ వ్యాఖ్యలపై మీడియా చిట్‌చాట్‌లో శ్రీధర్ బాబు

హైదరాబాద్, (నినాదం): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి అని.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల ఇబ్బంది పడుతున్నామని గుర్తు చేశారని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలు,అప్పులు, అరాచకాలు ప్రజలకు తెలియాల్సి ఉందని అందుకు సిఎం అలా మాట్లాడి ఉంటారని అన్నారు. మీడియాతో మంత్రి చిట్‌చాట్ నిర్వహించారు. బీజేపీ వాళ్లు దిగి పోండి అంటున్నారు.. బీజేపీ కేంద్రంలో పాలన చేతకాకపోతే దిగమను. పెహల్గం వైఫల్యంకి దిగిపో అనాలా.. బీజేపీ ఇచ్చిన ఒక్క హామీ అయినా నెరవేర్చారా..? ▸▸తరువాయి2లో

## కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్

- ప్రభుత్వాన్ని నడిపే స్థితిలో లేని రేవంత్
- ఆయన వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమన్న బండి



2

రాజన్నసిరిసిల్ల, (నినాదం): ఇచ్చిన హామీలను నెరవేర్చలేక కాంగ్రెస్ చేతులెత్తేసిందని, సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ నేత, కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా స్పందించారు. సిఎం రేవంత్ వ్యాఖ్యలతో ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ఖేల్ ఖతం, దుకాణ్ బంద్ అంటూ

## మెట్రో ఛార్జీల పెంపునకు రంగం సిద్ధం

నష్టాల నుంచి అధిగమించేందుకు చర్యలు



హైదరాబాద్, (నినాదం): హైదరాబాద్ మెట్రో రైలు ఛార్జీలను పెంచే అవకాశాలపై తాజాగా సంకేతాలు వెలువడ్డాయి. మెట్రో వర్గాల సమాచారం ప్రకారం, 2

## ఆర్టీసీ సమ్మె వాయిదా

- ముగ్గురు ఐఎఎస్‌లతో కమిటీ
- మంత్రి పొన్నంతో చర్చల అనంతరం జెఎసి వెల్లడి

తెలంగాణలో ఆర్టీసి సమ్మె వాయిదా పడింది. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌తో జరిపిన చర్చలు సఫలం కావడంతో ఆర్టీసి కార్మిక సంఘాల నేతలు సమ్మెను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.



2

## బిఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ



- అప్పులు చేసి రాష్ట్రాన్ని అధోగతి చేశారు
- నాటి ఆర్టీసీ సమ్మెతో ఎంతమంది చనిపోయారు
- కెసిఆర్ నిర్వాకం వల్ల నెలకు 6వేల కోట్లు వడ్డీ కడుతున్నాం
- కెటిఆర్ వ్యాఖ్యలపై ఘాటుగా తిప్పికొట్టిన సీతక్క, చామల

*గత ప్రభుత్వం కొన్ని వర్గాలకే కొమ్ము కాసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిందని మంత్రి సీతక్క విమర్శించారు. కేసీఆర్ అప్పు.. తెలంగాణ భవిష్యత్తుకు ముప్పుగా దాపురించిందన్నారు. కేసీఆర్ నిర్వాకం వల్ల నెలకు 6 వేల కోట్ల ప్రజాధనాన్ని అప్పుల చెల్లింపుల కోసం మళ్లించాల్సి వస్తోందని తెలిపారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌పై మంత్రి సీతక్క, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం వీరు మీడియాతో మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డిపై అనవసర వ్యాఖ్యలతో కేటీఆర్ తన అసహనాన్ని ప్రదర్శిస్తున్నారని మంత్రి సీతక్క మండిపడ్డారు. సత్తా ఉన్న నాయకుడు కేసీఆర్ అయితే.. పత్తా లేకుండా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. సత్తా ఉంటే అసెంబ్లీకి వచ్చి సత్తా నిరూపించుకోవాలని హితవు పలికారు.*

హైదరాబాద్, (నినాదం): ఉద్యోగుల పోరాటాన్ని వాడుకున్న చరిత్ర బీఆర్ఎస్‌దని అంటూ మండిపడ్డారు. 40 మంది ఆర్టీసీ కార్మి కుల ఉసురు తీసింది మీరు కాదా? అని ప్రశ్నించారు. ఉపాధ్యాయ, ఉద్యోగ నాయకుల ఇంటి తలు పులు పగుల గొట్టింది ఎవరు కేటీఆర్ అని నిలదీశారు. ఎందరో ఉద్యమకారులను అవమానపరిచి బయటకు పంపిన చరిత్ర గులాబీ పార్టీదని మండిపడ్డారు. అప్పులు, అమ్మకాలు తప్ప బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి శూన్య మంటూ వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి ఒక గాలి బుడగ అని ఎన్నికల్లో ప్రజలే తేల్చారన్నారు. బీఆర్ఎస్ అప్పుల మూలంగా ఎన్నో ఆర్థిక ఇబ్బం దులు ఎదురవుతున్నా యని.. అయినా ఎక్కడా సంక్షేమానికి లోటు లేకుండా చూస్తున్నామని మంత్రి సీతక్క పేర్కొన్నారు. కేటీఆర్‌కు మైండ్ దొబ్బిందని ఎంపీ చామల కిరణ్‌కుమార్ రెడ్డి కూడా మండిపడ్డారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితుల గురించి సీఎం మాట్లాడారని.. కేటీఆర్‌కు మెడ, కాళ్ల నొప్పులు దెబ్బకే పోయాయంటూ ఎద్దేవా చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేశారన్నారు. సమ్మె చేయొద్దు.. రాష్ట్రం బాగు చేసుకుందాం అని సీఎం చెప్పారని.. గతం లో 52

2

## ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

- గాలి జనార్ధన్ రెడ్డి తదితరులకు ఏడేళ్ల జైలు
- ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించిన కోర్టు
- మాజీమంత్రి సబితను నిర్దోషిగా ప్రకటించిన కోర్టు



హైదరాబాద్, (నినాదం): ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనులశాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్‌ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్దన్‌రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు ▸▸తరువాయి2లో

## రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం



2

- సిఎం అనుభవ రాహిత్యం బయటపడుతోంది
- కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తోంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర విమర్శలు

హైదరాబాద్, (నినాదం): తెలంగాణ రాజకీయ వేడి మరోసారి పెరిగింది. సిఎం రేవంత్ వ్యాఖ్యలపై దుమారం రేగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసి డెంట్ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. వ్యక్తిగత దూషణలు, విమర్శలు వచ్చినా సహించామ ని, కానీ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యోగ సంఘాల నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు తట్టుకోలేక ఈ ప్రెస్ మీట్ ఏర్పాటు చేయాల్సి వచ్చిందని ఆయన స్పష్టం చేశారు. తెలంగాణ సాధనలో విద్యార్థులు, ఉద్యోగ సంఘాల

## తెలంగాణ కులగణను అనుసరించండి

మోడీకి ఖర్గే సుదీర్ఘ లేఖ

*దేశవ్యాప్తంగా కులగణన జరపడానికి అన్ని రాజకీయ పార్టీలతో చర్చలు జరపాలని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోడీ ప్రభుత్వాన్ని కోరారు.*



వివరాలు 2లో..

## మేం శాంతినే కోరుకుంటున్నాం

- చర్చలు చేయాల్సి వస్తే ముందుకు వస్తాం
- కాదనుకుంటే యుద్ధానికైనా సిద్ధమే
- మరోమారు నోరు పారేసుకున్న బిలావల్



## పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా

- ఇప్పుడు న్యాయం నన్ను నిర్దోషిగా నిలిపింది
- ఓబులాపురం కేసులో నిర్దోషిత్వంపై సబిత

వివరాలు 2లో..



## క్యూఆర్ కోడ్‌తో కొత్త రేషన్ కార్డులు



నేటి నుంచి దరఖాస్తులు

### మార్పులు, చేర్పులకు కూడా అవకాశం : పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్

అమరావతి (నినాదం): రాష్ట్రంలో మే 7నుంచి కొత్త రేషన్ కార్డుల జారీకి దరఖాస్తులు స్వీకరిస్తామని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కొత్త కార్డులు జారీ, రేషన్‌కార్డు స్ప్లిట్, కొత్త సభ్యుల చేరిక, చిరునామా మార్పులు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు రేషన్‌కార్డుల్లో మార్పుల కోసం 3.28లక్షల దరఖాస్తులు వచ్చాయన్నారు. క్యూఆర్ కోడ్‌తో కూడిన స్మార్ట్ రేషన్‌కార్డును జారీ చేస్తామని చెప్పారు. ఇందులో కుటుంబసభ్యుల పేర్లు చక్కగా కనిపించేలా ఉంటుందని అన్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తే గడిచిన ఆరు నెలలుగా తీసుకున్న రేషన్ వివరాలు కనిపిస్తాయని చెప్పారు. ▸▸తరువాయి5లో

## దేవాలయాల్లో వరుస ఘటనలు

భక్తులు ప్రశాంతంగా దర్శించుకునే ఏర్పాట్లు - అధికారులను ఆదేశించిన సిఎం చంద్రబాబు



అమరావతి (నినాదం): ఇటీవలి వరుస ఘటనల నేపథ్యంలో సచివాలయంలో దేవాదాయ శాఖపై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు .వివిధ దేవాలయాల్లో జరిగిన దుర్ఘటనలపై చర్చించారు. భక్తులకు ప్రశాంత వాతావరణంలో దర్శనం, ఉత్సవాల సమయంలో రద్దీ నియంత్రణ ఏర్పాట్ల పై కీలక నిర్ణయాలు తీసుకున్నారు. తిరుమల తిరుపతి, సింహాచలం సంఘటనలపై ఇప్పటికే అధికారులపై సీఎం చంద్రబాబు తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశారు. సింహచలం ఘటనకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది. ▸▸తరువాయి5లో

# రేవంత్ రెడ్డివి దివాళాకోరు రాజకీయం

నాయకులు పార్టీలకతీతంగా పాల్గొన్నా వాస్తవాన్ని గుర్తుచేస్తూ, అలాంటి నేతలపై ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలు బాధాకరంగా ఉన్నాయని అన్నారు. రేవంత్ రెడ్డి మాట్లాడుతున్న తీరు ఆయన పాలనాపరమైన అనుభవ లేకపోయినదాని సూచనగా ఉందని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు ప్రజలను మోసం చేసే అబద్ధాలుగా తేలిపోయాయని, తాము ఎప్పటి నుంచో ఢిల్లీ పార్టీలను నమ్మరాదని చెబుతున్నామని, రేవంత్ రెడ్డి మాటలు దివాలా కోరి వానిలా ఉన్నాయని చెప్పారు. ప్రస్తుతం ప్రభుత్వ అధికారం ఉన్నప్పటికీ, పలు హామీలు నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. కేటీ–ఆర్ ప్రకారం, ఉద్యమ సమయంలో ఉద్యోగ సంఘాలు, ముఖ్యంగా కపక్షలు కీలకంగా కదం తొక్కాయి. వారి పోరాటం వల్లే తెలంగాణ రాష్ట్రం సాధ్యమైందని తెలిపారు. రాష్ట్రం ఏర్పడ్డ వెంటనే ఉద్యమ నేతలకు గౌరవంగా ఉన్నత జీతాలు కల్పించామన్నారు. రేవంత్ రెడ్డి ఉద్యమంలో భాగం కాలేదని, ఉద్యమ ద్రోహిగా వ్యవహరి స్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై మాట్లాడుతూ, బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేసిన అప్పు మొత్తం 4.15 లక్షల కోట్లకే పరిమితమని, ప్రభుత్వం నుండి విరమించిన సమయంలో ఆదాయం నెలకు 18 వేల కోట్లు– ఉందని వివరించారు. ఇప్పుడూ అదే ఆదాయం వస్తున్నా, కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించలేకపోతోందని విమర్శించారు. కాంగ్రెస్ నేతలు శ్వేతపత్రాలు విడుదల చేస్తూ అప్పు లెక్కల్ని గందరగోళంగా మార్చుతున్నారని, ఒకసారి 6 లక్షల కోట్లు–, తర్వాత 8.29 లక్షల కోట్లు– అన్నారు అంటూ లెక్కల్లో అస్పష్టత ఉన్నదని చెప్పారు. రైతుబంధు, విద్యుత్ సరఫరా, నీటి కొరత వంటి అంశాల్లో కేసీఆర్ హయాంలో స్థిరత ఉందని, ఇప్పుడు అన్ని రంగాల్లో సంక్షోభం నెలకొంది. రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చాక రాష్ట్రాన్ని అస్తవ్యస్తం చేశారని విమర్శలు గుప్పించారు. ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని చెప్పి, ఇప్పుడు వారినే ప్రజల ముందుకు విలన్లుగా చూపించే ప్రయత్నం చేస్తున్నారని కేటీ–ఆర్ వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని ఆర్థికంగా గాడిలో పెట్టిన కేసీఆర్ పాలన తరువాత ఇప్పుడు విపరీత పరిస్థితులు నెలకొన్నాయని, ప్రజలు ఈ పరిస్థితిని గమనిస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కాళేశ్వరం సరస్వతీ పుష్కరాలకు పటిష్ఠ ఏర్పాట్లు చేయండి

భక్తులకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులను ఆదేశించారు. చలువ పందిళ్లు, టెంట్‌లు, శాశ్వత మరుగుదొడ్లు ఏర్పాట్లు చేస్తున్నట్టు అధికారులు వివరించారు. కాళేశ్వరంకు సంబంధించిన వివరాలన్నీ ఆయా వెబ్ సైట్, యాప్ ద్వారా తెలియజేయాలన్నారు. ఆర్టీసీ బస్సులను అవసరానికి అనుగుణంగా నడపాలని ఆర్టీసీ అధికారులకు సూచించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వచ్చాక అమలు చేసిన ఉచిత బస్సు పథకం ద్వారా దేవాదాయ శాఖకు లాభం చేకూరినట్టు మంత్రి కొండా తెలిపారు. మహిళలు పెద్ద సంఖ్యలో ఆలయాలకు వస్తున్నట్టు మంత్రి కొండా సురేఖ చెప్పారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేయాలని మంత్రి సురేఖ సూచించారు. 'ఉత్తరాన ప్రయాగ వద్ద, దక్షిణ భారతంలో కేవలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమంలో మాత్రమే సరస్వతి నది అంతర్వాహినిగా ప్రవహిస్తుందని మంత్రి కొండా తెలిపారు. పవిత్ర సరస్వతీ పుష్కర స్నానం చేసిన వారికి సమస్త పాపములు తొలగిపోతాయని భక్తులు ప్రగాఢంగా విశ్వాసిస్తారని ఆమె తెలిపారు.పీఠాధిపతులతో పవిత్ర పుష్కర స్నానంసరస్వతి పుష్కరాల సందర్భంగా ప్రతి రోజు ఒక పీఠాధిపతి ఈ పుష్కర స్నానం చేయనున్నట్టు మంత్రి కొండా తెలిపారు. పుష్కర ప్రారంభం మే 15, 16వ తేదీన శ్రీ గురుమదనానంద సరస్వతి పీఠం, రంగంపేట, మెదక్ నుంచి శ్రీ శ్రీ శ్రీ మాధవానంద సరస్వతి స్వామిలు పాల్గొని సరస్వతి పుష్కరాలను ప్రారంభిస్తారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర సీఎస్ రామకృష్ణరావు, డీజీపీ జితేందర్, దేవాదాయ శాఖ ప్రిన్స్ పల్ సెక్రటరీ శైలజా రామయ్యర్, ఆర్ అండ్ బీ ప్రిన్స్ పల్ సెక్రటరీ వికాస్ రాజ్, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, ఎండోమెంట్ కమిషనర్ వెంకటరావు, అడిషనల్ కమిషనర్ కృష్ణవేణి, భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ఆలయ ఈఓ మహేశ్, ఆలయ ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు పాల్గొన్నారు.

# ఓబులాపురం మైనింగ్ కేసులో తుదితీర్పు

రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనులశాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది.ఈ కేసులో వీడీ రాజగోపాల్‌కు అదనంగా మరో నాలుగేళ్ల జైలు శిక్ష విధించింది. భూగర్భ గనుల శాఖ డైరెక్టర్‌గా ఉన్నందున అవినీతి నిరోధక చట్టం కింద ఆయనకు అదనపు శిక్షను ఖరారు చేసింది. ప్రభుత్వ అధికారిగా ఉంటూ అక్రమాలకు పాల్పడినందున మొత్తంగా 11 ఏళ్ల పాటు అతడికి జైలు శిక్ష పడిరది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. గాలి జనార్దన్ రెడ్డితో సహా నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. ప్రస్తుతం గాలి జనార్దన్ రెడ్డి కర్ణాటకలోని గంగావతి నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఓబులాపురం మైనింగ్ కేసులో ఆయనకు ఏడేళ్ల జైలు శిక్ష ఖరారు కావడంతో ఆయనపై అనర్హత వేటు పడే అవకాశం ఉంది. 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' అనే పొలిటికల్ పార్టీని స్థాపించి 2023 కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గాలి జనార్దన్ రెడ్డి గంగావతి నుంచి పోటీ చేసి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత మళ్లీ బీజేపీలో చేరిపోయారు. అయితే.. సీబీఐ కోర్టు వెలువరించిన తీర్పును ఉన్నత న్యాయస్థానాల్లో సవాల్ చేసే అవకాశం కూడా ఉంది. ఇకపోతే ఓఎంసీ కేసులో గాలి జనార్దన్ రెడ్డి ఇప్పటికే కొంత కాలం జైలు జీవితం గడిపిన సంగతి తెలిసిందే. ఓబులాపురం మైనింగ్ కేసులో విచారణ దాదాపు 13 ఏళ్లకు పైగానే సాగింది. 3,,400 డాక్యుమెంట్లను పరిశీలించి, 219 మంది సాక్ష్యులను విచారించి.. కర్ణాటక ఫారెస్ట్ ల్యాండ్స్‌లో గాలి బ్రదర్స్ మైనింగ్ తవ్వకాల వల్ల 884.13 కోట్ల రూపాయలను రాష్ట్రం నష్టపోయిందనే ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపి సీబీఐ కోర్టు తుది తీర్పు వెల్లడిరచడం గమనార్హం. 2007 జూన్ 18న ఓఎంసీకి లీజులు కేటాయిస్తూ అప్పటి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్దేశపూర్వకంగానే 'క్యాప్టివ్' అనే పదాన్ని తొలగించారని, తద్వారా అక్రమాలు జరిగాయన్న ఆరోపణలపై 2009లో డిసెంబర్ 7న తొలిసారి సీబీఐ కేసు నమోదు చేసింది. ఆ తర్వాత తెలంగాణ హైకోర్టులో స్టే రావడం, మళ్లీ డివిజన్ బెంచ్ స్టే ఎత్తివేయడం.. ఇలా పలు రకాల పిటిషన్లు వేయడంతో దాదాపు 15 ఏళ్ల పాటు విచారణ కొనసాగింది. ఐదేళ్లు దర్యాప్తునకే సమయం పట్టింది. 2009 నుంచి 2014 వరకు సీబీఐ నాలుగు ఛార్జిషీట్‌లను దాఖలు చేసింది. ఓఎంసీ వ్యవహారంలో 2011లో ఛార్జిషీట్‌ను తొలిసారి వేయగా.. 2014లో తుది ఛార్జిషీట్ తర్వాత సుదీర్ఘంగా విచారణ జరిగింది. 219 మంది సాక్షులను విచారించింది. ప్రత్యక్షంగా, పరోక్షంగా పలు సాక్ష్యాలు, ఆధారాలను సీబీఐ సేకరించింది. అనంతపురంలోని ఓబుళాపురంలో గనుల కేటాయింపు, తవ్వకాలకు సంబంధించి అత్యాధునిక పరికరాలతో సీబీఐ ఆధారాలు సేకరించింది. అక్రమంగా తవ్వకాలు, రవాణా, ఎగుమతులు, విక్రయాల్లో పెద్ద ఎత్తున అవకతవకలు జరిగినట్లు– సీబీఐ గుర్తించింది. ఏపీ, కర్ణాటక సరిహద్దుల్లో పెద్ద ఎత్తున తవ్వకాలు చేపట్టినట్లు అధికారులు గుర్తించారు. దీనిపై పూర్తి ఆధారాలు, సాక్ష్యాల సేకరణతో 2014లో తుది ఛార్జిషీట్ దాఖలైంది. విదేశాలకు అక్రమంగా దాదాపు 60 లక్షల మెట్రిక్ టన్నుల ఇనుప ఖనిజాన్ని ఎగుమతి చేశారని, అక్రమ బినామీ లావాదేవీలు జరిగినట్లు– గుర్తించామని సీబీఐ ఛార్జిషీట్‌లో పేర్కొంది. ఈ కేసు విచారణలో మొత్తంగా 3337 డాక్యుమెంట్లను పరిశీలించారు. ప్రభుత్వం కేటాయించిన 68 హెక్టార్లలో కాకుండా పెద్ద ఎత్తున మైనింగ్ చేపట్టినట్లు సీబీఐ గుర్తించింది. ఈ కేసులో విచారణ దశలోనే ఏ5 లింగారెడ్డి మృతి చెందగా.. ఏ6 శ్రీలక్ష్మి ని 2022లో ఈ కేసు నుంచి తెలంగాణ హైకోర్టు డిశ్చార్జి చేసింది. మొత్తంగా ఈ కేసునుంచి మాజీమంత్రి సబితా ఇంద్రారెడ్డికి ఊరట దక్కడంతో ఆమె ఆనందం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఖేల్ ఖతం.. దుకాణం బంద్

బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సీఎం స్వయంగా చేసిన వ్యాఖ్యలే వారి వైఫల్యానికి నిదర్శనమని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో రైతులకు ఇచ్చిన హామీలన్నీ గాలికొదిలేశారని బండి సంజయ్ ధ్వజమెత్తారు. వృద్ధులకు రూ.4 వేల పింఛన్, మహిళలకు నెలనెలా రూ.2,500, తులం బంగారం వంటి హామీలు నేరవేర్చని ప్రభుత్వం, నిరుద్యోగులకు వాగ్దానం చేసిన రూ.4,000 భృతి కూడా ఇవ్వడం లేదన్నారు. అంతేకాదు, విద్యార్థులకు హామీగా చెప్పిన రూ.5 లక్షల భరోసా కార్డు ఇప్పుడు లేదన్నట్టే తేలిందని విమర్శించారు.సంవిధాన్ చూపిస్తూ రాహుల్ గాంధీ తెలంగాణ ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ బండి సంజయ్, ఆయన వాటికి సమాధానం చెప్పక తప్పదన్నారు. రేపటి నుంచి కాంగ్రెస్ మంత్రులను, ఎమ్మెల్యేలను ప్రజల మధ్య నిలదీస్తామని హెచ్చరించారు. రాజీవ్ రహదారి నిర్మాణం, నాణ్యతపై వస్తున్న విమర్శలపై కూడా బండి సంజయ్ ఘాటుగా స్పందించారు. ఈ రహదారిని కాంగ్రెస్ ప్రభుత్వం నాగుపాముల్లా వంకర టింకరగా నిర్మించిందని, కమిషన్లకు కక్కుర్తిపడి నాసిరకం పనులు చేయించిందని ఆరోపించారు. ఇకపై 2035 వరకు కాంట్రాక్టర్‌తో ఒప్పందం కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే చేసిందని గుర్తు చేశారు. ఈ సమస్యను పరిష్కరించి, 6 లేన్ జాతీయ రహదారిగా విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 2022లోనే ప్రతిపాదనలు చేసిన విషయాన్ని సంజయ్ స్పష్టం చేశారు. ప్రజల దృష్టిని మళ్లించేందుకు కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతోందని బండి సంజయ్ విమర్శించారు. మంత్రి కోమటిరెడ్డకు కూడా కేంద్ర మంత్రి గడ్కరీ ఇదే విషయాన్ని స్పష్టంగా చెప్పినట్టు– గుర్తుచేశారు. లేఖల పేరుతో కేంద్రంపై బురద చల్లడాన్ని తీవ్రంగా ఖండిరచారు. సీఎం వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు, మంత్రులు కూడా స్పష్టత ఇవ్వాల్సిందేనని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రే రాష్ట్రం దివాలా తీసిందని పేర్కొనడం సిగ్గుచేటని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. సోమవారం సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండిరచారు. ప్రభుత్వ పెద్దగా ప్రజల్లో ధైర్యం నింపాల్సిందిపోయి అధైర్యాన్ని నూరిపోస్తూ రాష్ట్రం పరువు తీస్తున్నారని ధ్వజమెత్తారు. కరీంనగర్‌లో బండి సంజయ్ మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ప్రభుత్వం నడపలేమనే స్థితిలో కాంగ్రెస్ ఉందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసే అడ్డగోలు హామీలు ఇచ్చారని.. ఇప్పుడు ఆరు గ్యారంటీలు అమలు చేయలేమని చేతులెత్తేశారని విమర్శించారు. కేంద్రమంత్రులు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదని సీఎం చెప్పడం పచ్చి అబద్ధమన్నారు. ఎన్నికల్లో హామీలిచ్చిన రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ ఇప్పుడు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. హామీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ ఎమ్మెల్యేలను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

## మెట్రో ఛార్జీల పెంపునకు
# రంగం సిద్ధం

మే రెండో వారంలో సవరించిన టికెట్ రేట్లు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ప్రస్తుతం ఎల్ అండ్ టీ– గ్రూప్ ఛైర్మన్ అమెరికా పర్యటనలో ఉన్నారు. ఆయన భారత్‌కు చేరిన తర్వాతే ఛార్జీల పెంపుపై తుది నిర్ణయం తీసుకునే అవకాశం ఉంది. ఎల్ అండ్ టీ హైదరాబాద్ మెట్రో సంస్థ ఈ టారిఫ్ సవరణలతో వార్షికంగా అదనంగా రూ.150 కోట్ల వరకు ఆదాయం పొందాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది. ఛార్జీలు పెంచే అంశంపై ఇప్పటికే సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖల ద్వారా సమాచారం ఇచ్చింది. ప్రస్తుతం మెట్రోలో కనిష్ఠ టికెట్ ఛార్జీ రూ.10 కాగా, గరిష్ఠ ఛార్జీ రూ.60గా ఉంది. ఈ గరిష్ఠ ధరను రూ.75 వరకు పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇటీవలి నివేదికల ప్రకారం, మెట్రో రైలు సేవలతో పాటు ప్రకటనలు, షాపింగ్ మాల్స్ అద్దె లాంటి ఇతర మార్గాల ద్వారా మెట్రో సంస్థ ఏటా సుమారు రూ.1500 కోట్ల ఆదాయాన్ని నమోదు చేస్తోంది. అయితే మెట్రో నిర్వహణ, ఉద్యోగుల జీతాలు, బ్యాంకు రుణాల వడ్డీలు వంటి ఖర్చులతో కలిపి సంస్థకు వార్షికంగా సుమారు రూ.2000 కోట్ల వ్యయం జరుగుతోందని వర్గాలు తెలిపాయి.

# తెలంగాణ కులగణను అనుసరించండి

**న్యూఢిల్లీ, (నినాదం):** దేశంలో మొట్టమొదటిసారిగా కులగణను తెలంగాణ ప్రభుత్వం చేప ట్టింది. కేంద్ర హోంమంత్రిత్వశాఖ తెలంగాణ కులగణన నమూనాను అనుసరించాలని ఖర్గే లేఖలో మోడీ ప్రభుత్వాన్ని కోరారు. తుది కుల గణన నివేదికలో ఏదీ దాచిపెట్టవద్దని.. ప్రతి కులం యొక్క సామాజిక, ఆర్థిక డేటాను ప్రజలకు చేరువలో ఉంచాలి అని ఆయన మోడీ ప్రభుత్వాన్ని కోరారు. అలాగే రిజర్వేషన్లకు సంబంధించిన విషయంపై కూడా ఖర్గే లేఖలో పేర్కొన్నారు. ఆగస్టు 1994 నుండి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో తమిళనాడు రిజర్వేషన్ల చట్టం మాత్రమే రక్షించబడిరది. అదే మాదిరిగా.. ఇతర రాష్ట్రాల చట్టాలను కూడా మన రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చాలి అని ఆయన లేఖలో పేర్కొన్నారు. ఎస్సీ,ఎస్టీ, ఓబిసి రిజర్వేషన్లలో 50 శాతం పరిమితిని కూడా రాజ్యాంగ సవరణ ద్వారా తొలగించేందుకు కులగణన సర్వే ద్వారా స్పష్టమవుతుందని ఆయన లేఖలో తెలిపారు. ఈ కులగణన సర్వే ద్వారా ప్రైవేట్ విద్యా సంస్థల్లో కూడా షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఒబిసిలకు రిజర్వేషన్లు కల్పించే ఆర్టికల్ 15(5)ను అమలు చేయాల్సిన అవసరం నెలకొంటు–ంది అని ఖర్గే లేఖలో పేర్కొన్నారు. న్నత విద్యా శాఖకు గ్రాంట్ల డిమాండ్లపై మార్చి 25, 2025న సమర్పించిన 364వ నివేదికలో విద్య, మహిళలు, పిల్లలు, యువత, క్రీడల పార్లమెంటరీ స్టాండిరగ్ కమిటీ– ఆర్టికల్ 15(5)ని అమలు చేయడానికి కొత్త చట్టాన్ని సిఫార్సు చేసిందని ఖర్గే పేర్కొ న్నారు. సామాజిక న్యాయం అనే అంశాన్ని లేవనెత్తినందుకు ప్రధాని మోడీ, ఆయన సహచరులు కాంగ్రెస్‌పై దాడి చేశారు. అయినప్పటికీ మన రాజ్యాంగ ప్రవేశికలో ప్రతిజ్ఞ చేసినట్లు–గా ఆర్థిక న్యాయం, హోదా, అవకాశాల సమానత్వాన్ని నిర్ధారించడానికి కులగణన ఖచ్చితంగా అవసరం అని ఖర్గే నొక్కి చెప్పారు. మన సమాజంలో వెనుకబడిన అణగారిన వర్గాలకు వారి హక్కులను అందించే కులగణన వంటి ప్రక్రియను నిర్వహించడం ఏవిధంగానూ పరిగణించకూడదు అని ఖర్గే తన లేఖలో పేర్కొన్నారు.

# మేం శాంతినే కోరుకుంటున్నాం

ఇస్లామాబాద్,:
పహల్గాం దాడి నేపథ్యంలో పాకిస్థాన్‌తో సింధూ జలాల ఒప్పందాన్ని రద్దు చేస్తూ భారత్ నిర్ణయం తీసుకోవడంతో పాక్‌లో విమర్శ్వఎదురవుతున్నాయి. దీనిని తప్పించుకునేందుకు అక్కడి నేతలు రకరకాలగా వ్యాఖ్యలుచేస్తున్నారు. దీనిపై మొదట్లో నోరు పారేసుకున్న పాకిస్థాన్ విదేశాంగ మాజీ మం త్రి బిలావల్ భుట్టో ఇప్పుడుమాట మార్చారు. గతంలో సింధూనదిలో నీరు పారకుంటే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశాడు. తాజాగా ప్రతీకార చర్యలకు భారత్ సన్నద్ధమవుతున్న వేళ స్వరం మార్చిన ఆయన.. శాంతి చర్చలకు పాకిస్థాన్ సిద్ధంగానే ఉందని చెప్పాడు. అయితే, విధ్వంసం కావాలా? శాంతి కావాలో భారత్ నిర్ణయించుకోవాలంటూ మరోసారి విషం చిమ్మే ప్రయత్నమే చేశాడు. భారత్ శాంతి మార్గంలో వెళ్లాలని భావిస్తే.. పిడికిలి బిగించకుండా స్వేచ్ఛగా రానివ్వండి. కల్పితాలు కాకుండా వాస్తవాలతో రానివ్వండి. పొరుగువారిగా వారితో కూర్చొని నిజాలు మాట్లాడుదాం. అలా కాదనుకుంటే.. పాక్ ప్రజలను మోకరిల్లేలా చేయలేరని విషయాన్ని వారు గుర్తుంచుకోవాలని బీరాలు పలికారు. పోరాటం చేసేందుకు పాక్ ప్రజలు సిద్ధమే. యుద్ధంపై ఇష్టంతో కాదు, స్వేచ్ఛపై ప్రేమతో మాత్రమేనని బిలావల్ భుట్టో పేర్కొ న్నాడు. ఉగ్రవాద సంస్థలకు మద్దతు, ఆర్థిక సాయం పాక్ అందించిందని పాకిస్థాన్ రక్షణశాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ చేసిన వ్యాఖ్యలతో భుట్టో ఇటీవల ఏకీభవించాడు. ఉగ్రవాద సంస్థలతో పాకిస్థాన్‌కు సంబంధాలు నిజమేనని అంగీకరించాడు. అయితే, అది ముగిసిన అధ్యాయమని.. అది తమ చరిత్రలో ఒక దురదృష్ట భాగమంటూ పేర్కొన్నాడు. ఉగ్రవాదానికి పాక్ బాధిత దేశమని, దాన్ని ఎన్నడూ ప్రోత్సహించలేదన్నాడు. మరోవైపు భారత్‌కు వ్యతిరేకంగా భద్రతా మండలిలో తీర్మానం చేయించాలన్న పాక్ యత్నాలు మరోసారి బెడిసికొట్టాయి.

ఫలితంగా దాయాదికే సభ్య దేశాల నుంచి కఠిన ప్రశ్నలు ఎదురయ్యాయి. ఉగ్రదాడికి పాల్పడిన వారు జవాబుదారీగా ఉండాలని తేల్చిచెప్పాయి. పహల్గాం దాడిలో లష్కరే తోయిబా పాత్రను ప్రశ్నించాయి. అంతేకాదు.. మతం ఆధారంగా అమాయకులను చంపడంపై ఆందోళన వ్యక్తంచేశాయి. భారత్‌తో ద్వైపాక్షిక చర్చల ద్వారానే సమస్యలను పరిష్కరించుకోవాలని పాకిస్థాన్‌కు చాలా దేశాలు ఇప్ప టికే సలహా ఇచ్చాయి. అయితే వేటినీ ఖాతరు చేయకుండా యుద్ధ ప్రేలాపనలు పేలుతున్నారు.

# నగరంలో మరోమారు హైడ్రా దాడులు

నిర్మాణాలను తొలగించారు. ఉదయం నుంచే మూడు భారీ బుల్డోజర్ల సహాయంతో కూల్చివేతల ప్రక్రియ ప్రారంభమైంది. పోలీసులు ఘటనా స్థలంలో బందోబస్తును ఏర్పాటు చేసి, ఎవరికీ లోపలికి వెళ్లేందుకు అనుమతించలేదు. ఈ కూల్చివేతలు ఫెర్టిలైజర్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎంప్లాయిస్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ– లేఅవుట్ పరిధిలో నిర్వహించబడ్డాయి. సంబంధిత లేఅవుట్‌కు ప్రభుత్వ అనుమతులు లేకుండానే రోడ్లు, పార్కులు వంటి ఉమ్మడి భూములపై ఆక్రమణలు జరిగాయని తెలుస్తోంది. రోడ్లను ఆక్రమించి నిర్మించిన గదులు, రెస్టారెంట్లు, ఫుడ్ కోర్టులు వంటి కట్టడాలను హైడ్రా అధికారులు తొలగించారు. ఈ సందర్భంగా పలువురు ప్లాట్ యజమానులు తమ స్థలాలు కనబడకుండా అక్రమ నిర్మాణాలు చేసినట్టు– ఆరోపిస్తూ ఫిర్యాదు చేశారు. అనుమతులు లేకుండా నిర్మించిన వంటగదులు, రెస్ట్‌రూములు, మినీ హాల్ వంటి నిర్మాణాలన్నీ హైడ్రా అధికారుల పర్యవేక్షణలో కూల్చివేశారు. అంతే కాకుండా, జీ ప్లస్ 2 అంతస్థుల్లో నిర్మించిన మూడు ఐరన్ షెడ్లు కూడా తొలగించబడ్డాయి. అదనంగా లేఅవుట్‌ను ఆక్రమించి వేసిన రేకుల ఫెన్సింగ్‌ను కూడా అధికారులు తొలగించారు. నగర శ్రేయస్సు కోసం, భవిష్యత్తులో ఇటువంటి అక్రమ నిర్మాణాలకు తావు లేకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకుంటు–న్నట్లు– అధికారులు పేర్కొన్నారు. శాసనానుగుణంగా మాత్రమే నిర్మాణాలు చేపట్టాలని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఇకపోతే రాజేంద్రనగర్ పరిధిలోని మైలార్ దేవ్ పల్లిలో కూడా కూల్చివేతలు చేపట్టింది . స్థానిక ఇందిరా గాంధీ సొసైటీలో ఆక్రమణలను తొలగించారు హైడ్రా అధికారులు. రోడ్డును ఆక్రమించి ప్రహారీగోడ నిర్మించటంతో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని హైడ్రకు ఫిర్యాదు చేశారు స్థానికులు. స్థానికుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన హైడ్రా అధికారులు కూల్చివేతలు చేపట్టారు. పోలీసు బందోబస్తు మధ్య కూల్చివేతలు చేపట్టారు అధికారులు. ఈ క్రమంలో హైడ్రా అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు.ప్రహారీగోడ నిర్మించిన స్థలం తమదే అంటూ అధికారులతో వాగ్వాదానికి దిగారు ఆక్రమణదారులు. దీంతో ఘటనాస్థలం దగ్గర ఉద్రిక్తత నెలకొంది.

## పన్నెండున్నరేళ్ల క్రితం
# కన్నీళ్లతో కోర్టు మెట్లెక్కా

హైదరాబాద్:ఓబుళాపురం మైనింగ్ కేసులో తనను సీబీఐ కోర్టు నిర్దోషిగా ప్రకటించడంపై మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు. తనను నిర్దోషిగా ప్రకటించిన న్యాయ వ్యవస్థకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఈ కేసు విషయంలో పన్నెండున్నరేళ్ల క్రితం కన్నీళ్లతో కోర్టు మెట్లు ఎక్కానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. ఎన్ని అపవాదులు వచ్చినా తన నియోజకవర్గ ప్రజలు మాత్రం తనకు అండగా నిలిచారన్నారు. ఈ తీర్పు అనంతరం ఆమె కోర్టు వద్ద మీడియాతో మాట్లాడుతూ.. ఏ తప్పూ చేయకపోయినా ఈ కేసులో నన్ను చేర్చడంపై బాధపడ్డాను. న్యాయ వ్యవస్థ ద్వారా తనకు న్యాయం జరుగుతుందని నమ్మాను. ఈరోజు అదే జరిగింది. కానీ, ఇన్నేళ్లుగా నేను పడిన అవమానాలు, ప్రతిపక్షంలో ఉన్నవారు నన్ను అవినీతిపరురాలినని, జైలుకు పోతానని మాటలు అంటుంటే ఎంతో బాధపడ్డాను. అలా ప్రచారం చేసినా నా జిల్లా ప్రజలు, నియోజకవర్గం ప్రజలు నాపై సంపూర్ణంగా విశ్వాసం ఉంచారు. ఎవరెన్ని మాట్లాడినా నమ్మకుండా నన్ను గెలిపిస్తూ వచ్చారు. ఇన్నేళ్లుగా నాతో పాటు ఉండి ధైర్యం చెప్పిన అందరికీ కృతజ్ఞతలని అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సంచలనం రేపిన ఓబులాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మంగళవారం సంచలన తీర్పు వెలువరించింది. ఈ కేసులో ఏ2గా ఉన్న కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్దన్ రెడ్డికి ఏడేళ్ల జైలు శిక్ష విధించింది. అతడితో పాటు– మరో నలుగురికి ఏడేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డికి నాంపల్లి కోర్టు క్లీన్ చిట్ ఇచ్చింది. 2004 నుంచి 2009 మధ్య వైఎస్ రాజశేఖర్ రెడ్డి కేబినెట్లో సబితా గనుల శాఖ మంత్రిగా పని చేశారు. సబితా హయాంలోనే ఓబులాపురం మైనింగ్ స్కామ్ వెలుగు చూడటంతో సీబీఐ అధికారులు ఆమెను కూడా కేసులో నిందితురాలిగా చేర్చారు.

# బీఆర్ఎస్ అభివృద్ధి గాలి బుడగ

రోజులు సమ్మె చేస్తే.. కేసీఆర్ ఒక్క రోజు బయటికి రాలేదని గుర్తు చేశారు. సమ్మె చేస్తున్న వారిని నానా బూతులు ఆ నాడు తిట్టిండని తెలిపారు. రేవంత్‌లా సౌమ్యంగా ఎప్పుడు చెప్పలేదన్నారు. ఆ రోజుల్లో సమ్మె చేస్తే ఉద్యోగ సంఘాల్లో శ్రీనివాస్ గౌడ్‌ను ఎమ్మెల్యే చేశారన్నారు. ఉద్యోగ సంఘం నేతలను మాట్లాడకుండా చేశారని మండిపడ్డారు. మిగులు రాష్ట్రాన్ని ఇస్తే 8 లక్షల కోట్ల అప్పులు చేశారన్నారు. వాస్తవ పరిస్థితులు చెప్పే ప్రయత్నం సీఎం చేశారని చెప్పుకొచ్చారు. ఎన్నడూ కేటీఆర్ ఊరికే లేరని.. ప్రతీరోజు తప్పుడు ప్రచారమే చేశారని ఫైర్ అయ్యారు. తెలంగాణలో బిల్లులు రావడం లేదని.. అవన్నీ ఆ నాడు కేసీఆర్ పెట్టి పోయారన్నారు. మిగులు రాష్ట్రం ఇస్తే అప్పుల రాష్ట్రం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ హయాంలో దోచుకున్నదే కాకుండా.. మళ్లీ వచ్చే వాళ్లు పరిపాలన చేయకుండా చేశారన్నారు. 'తెలంగాణ ప్రజలకు లెక్కలు తెలీవని అనుకుంటు–న్నావా కేటీ–ఆర్... మీ హయాంలో ఒకటో తారీకు జీతాలు ఇచ్చిన దాఖలాలు ఉన్నాయా. లక్ష 50 వేల కోట్లు– అప్పు కట్టాము. మిస్ వరల్డ్‌కు ఖర్చు రూ.250 కోట్లు– కాదు.. రూ.27 కోట్లే. కేటీ–ఆర్.. దోపిడీలో భాగస్వామి. తప్పుడు లెక్కలు చెప్పడం భావ్యం కాదు. మీరు దోచుకున్నంత దేశంలో ఎవరూ దోచుకోలేదు. కేటీ–ఆర్‌కు సిగ్గు శరం లేదు. కాళేశ్వరంలో ఓ అధికారి జైలుకి వెళ్ళాడు. మీరు చెప్తేనే కరెక్ట్ అనేది దుర్మార్గపు ఆలోచన. నీ పగటి కలలు నెరవేరవు. రేపటికి రేపు సీఎం కుర్చీలో కేటీఆర్ కూర్చోలేడు' అంటూ వ్యాఖ్యలు చేశారు. దళితులకు మూడు ఎకరాలు ఎందుకు ఇవ్వలేదు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగో లేకున్నా సీఎం 21 వేల కోట్ల రుణమాఫీ చేసిండు.

రుణమాఫీ చేసినందుకు రాహుల్ క్షమాపణ చెప్పాలా. మేనిఫెస్టో గురించి మాట్లాడే హక్కు కేటీఆర్‌కు లేదు. ఆర్టీసీ సమ్మె 52 రోజులు జరిగితే ఎందుకు మాట్లాడలేదు. రేవంత్ రెడ్డి జూబ్లీహిల్స్ ఇల్లు వద్ద పార్కింగ్ లేక ఇబ్బంది పడుతున్నారు. కేటీఆర్ చెప్పిన 2000 ఎకరాలు తీసుకురావాలి. ఆ 2000 ఎకరాలు బయటపెట్టాలి. పిట్ట కథలు చెబుతుండు. చెల్లెను బయటకు పంపాలి.. బావను పడుకోబెట్టాలి అని చూస్తుండు. సీఎం ప్రజల సమస్యలు పరిష్కారం దిశగా ప్రయత్నం చేస్తుండు. కేసీఆర్ చేప్పిందే చెప్పి వన్ మ్యాన్ షో చేసిండు. దెబ్బ తాకి మెదడు దొబ్బిన కేటీఆర్ మాటలు నమ్మొద్దని ఎంపీ చామల కిరణ్ స్పష్టం చేశారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిముక్కు సూటి మనిషి

మోడీ విదేశాలకు పోతే.. లక్షల కోట్ల పెట్టుబడులు వస్తాయా అని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ఒకరిద్దరు బెదిరించినట్టు– మాట్లాడారు .. దానికి హార్ట్ అయ్యి ఉంటారన్నారు. హెలికాప్టర్ ప్రభుత్వం అద్దెకు తీసుకుందని.. మంత్రులు జిల్లాలు తిరిగితే... కార్ల కంటే హెలికాప్టర్ ఖర్చు తక్కువన్నారు. ఇప్పుడున్న హెలికాప్టర్ గత ప్రభుత్వం హయంలోనే అద్దెకు తీసుకున్నారని,వాళ్లు తిరగకుండా రెంట్ కట్టారని చెప్పారు... తాము వాడుతున్నట్లు– వెల్లడిరచారు. సీఎం ఆవేదనతో మాట్లాడటానికి గల కారణాన్ని మంత్రి శ్రీధర్ బాబు చెప్పుకొచ్చారు. ప్రజా సంక్షేమం కోసం ఆలోచించి సీఎం మాట్లాడారు. చిన్నాభిన్నం చేసిన ఆర్థిక విధానం చూసి ఆవేదనతో మాట్లాడారు. నేను ఇచ్చిన మాట ప్రకారం అన్ని పనులు చేయాలి ... డబ్బులు లేవనే ఆవేదన సీఎంలో ఉంది. బీఆర్ఎస్ వాళ్లకు పేగు బంధం ఉంటే... జీతాలే సరిగా వేయలేదు. వాళ్లకు ప్రేమ ఉన్నట్టా..? మేం రాగానే డీఏ ఇచ్చాం. వాళ్ళలాగా మేము వదిలేయలేదు. కార్పొరేషన్ పేరుతో తెచ్చిన అప్పులు కూడా ప్రభుత్వమే కడుతుంది. కేటీఆర్.. ప్రభుత్వం చేసిన అప్పుల గురించే మాట్లాడుతున్నారని మంత్రి వ్యాఖ్యానించారు. తెలంగాణలో రాజకీయాలు ప్రస్తుతం ఆర్థిక పరిస్థితులు, అందాల పోటీలపై మంత్రి శ్రీధర్ బాబు చేసిన వ్యాఖ్యలు తీవ్ర చర్చలకు దారితీస్తున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముక్కుసూటిగా మాట్లాడే వ్యక్తి అని పేర్కొన్నారు. ఆయన విషయాలను ఉన్నది ఉన్నట్టుగా చెప్తారని, అందువల్ల ఆయనపై అనవసరమైన ఆరోపణలు చేయడం సరైంది కాదని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ ఆర్థిక తప్పిదాలను సరిచేస్తున్నామని సీఎం చెప్పడం, రాష్ట్రానికి అవసరమైన మార్పులు తీసుకురావడంలో ఆయన తీవ్రంగా కృషి చేస్తున్నారని మంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. బీజేపీ ప్రభుత్వంపై మంత్రి శ్రీధర్ బాబు విమర్శలు చేస్తూ, ఈ పార్టీకి పాలించే అర్హత ఎక్కడ ఉందని ప్రశ్నించారు. ఏ వ్యవస్థను కూడా హ్యాండిల్ చేయని బీజేపీకి పాలించే అర్హత ఎక్కడిదన్నారు.

# ఆర్టీసీ సమ్మె వాయిదా

హైదరాబాద్ :రేపటి నుంచి రాష్ట్రంలో సమ్మె చేయనున్నట్లు– కార్మిక సంఘాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో ప్రభుత్వం చర్చలకు పిలుపునివ్వడంతో మంగళవారం తమ సమస్యలపై మంత్రి పొన్నం ప్రభాకర్ తో కార్మిక సంఘాల నేతలు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లారు. పలు సమస్యలపై చర్చించారు. అనంతరం మంత్రి పొన్నం మాట్టాడుతూ.. సమ్మె ఆలోచన విరమించుకోవాలని కార్మిక సంఘాల నేతలకు విజ్ఞప్తి చేశారు. సమ్మెకు వెళ్లి ప్రజలకు ఇబ్బంది కలిగించవద్దని కోరారు. ఇప్పుడిప్పుడే సంస్థ కోలుకుంటుందని.. సమ్మె చేస్తే నష్టం జరుగు తుందని చెప్పారు. కార్మికుల సమస్యలను సిఎం దృష్టికి తీసుకెళ్తామని మంత్రి పొన్నం హామీ ఇచ్చారు. త్వరలోనే కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి చెప్పడంతో తాత్కాలికంగా సమ్మె ను వాయిదా వేస్తున్నట్లు కార్మిక సంఘాల నేతలు వెల్లడిరచారు. నేటి నుంచి సమ్మె చేయాలని నిశ్చయించుకున్న ఆర్టీసీ జేఏసీ నాయకులతో రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ జరిపిన చర్చలు సఫలమయ్యాయి. జేఏసీ నేతల డిమాండ్లను సమ్మతి తెలపడంతో ప్రస్తుతానికి సమ్మె విరమించుకున్నట్లు వారు ప్రకటించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ముగ్గురు ఐఏఎస్ అధికారులతో కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీలో లోకేశ్ కుమార్, కృష్ణభాస్కర్, నవీన్ మిత్తల్ ఉంటారు. కమిటీ– ఉద్యోగ సంఘాలతో చర్చించి వారంలోగా పరిష్కారం చూపాలని సర్కార్ ఆదేశాలిచ్చింది. తమ డిమాండ్లను తీర్చకపోతే ఈ నెల మే 7వ తేదీ నుంచి సమ్మెకు దిగుతామని ఆర్టీసీ జేఏసీ నేతలు ప్రకటించిన సంగతి తెలిసిందే. దీంతో వెంటనే ఆర్టీసీ యాజమాన్యం ఉద్యోగులకు బహిరంగ లేఖ రాసింది. ఇప్పుడిప్పుడే ఆర్థికంగా పుంజుకుంటున్న ఆర్టీసీని సమ్మె ద్వారా దెబ్బతీయవద్దని కోరింది. అలా కాకుండా మొండిగా సమ్మెకు దిగితే మాత్రం కఠిన చర్యలు తప్పవని కూడా హెచ్చరించింది. ఎస్మా చట్టం ప్రకారం ఆర్టీసీలో సమ్మెలు చేయడం నిషేధం. ఇదిలా ఉంటే, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆర్టీసీ ఉద్యోగులతో జరిపిన చర్చలు విజయవంతమయ్యాయి. తమ డిమాండ్లకు మంత్రి సానుకూలంగా స్పందించడంతో ఉద్యోగ సంఘాలు సమ్మెను వాయిదా వేసుకున్నాయి. ఆర్టీసీ జేఏసీ నేతలు సమ్మె వాయిదా వేస్తున్నట్లు– సచివాలయం మీడియా పాయింట్ వద్ద వెల్లడిరచారు. ప్రభుత్వంతో సుధీర్ఘంగా జరిపిన చర్చలు సఫలమయ్యామని ప్రకటించారు. పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి, ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే సాంబశివరావులతో అనేక అంశాలపై చర్చించినట్లు– పేర్కొన్నారు. ఆర్టీసీ యూనియన్ లపై ఆంక్షల తొలగింపు, అన్ని కేటగిరీల్లో ఖాళీ భర్తీ, గుర్తింపు ఎన్నికల నిర్వహణ, కారుణ్య నియామకాలు , ఉద్యోగ భద్రతపై సర్క్యూలర్, నేరుగా ఆర్టీసీకే ఎలక్ట్రిక్ బస్సులు, 2025 నుంచి రిటైర్డ్ ఉద్యోగుల బెనిఫిట్స్ చెల్లింపులు, 2017లో రిటైర్ అయిన వారికి వేతన సవరణ ప్రకారం బెనిఫిట్స్ వంటి డిమాండ్లపై మంత్రి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. అలాగే 2019లో సమ్మె కాలంలో ఉద్యోగులపై వేసిన పోలీస్ కేసులను మాఫీ, తమ అని డిమాండ్లను విడతల వారీగా పరిష్కరిస్తామని సర్కార్ హామీ ఇచ్చిందని పేర్కొన్నారు.

IN THE COURT OF THE HON'BLE III ADDL. JUNIOR CIVIL JUDGE MEDCHAL- MALKAJGIRI DISTRICT AT: KUSHAIGUDA
O.S No. 339 OF 2025

BETWEEN:
Smt. Vijay Laxmi W/o Vithal Rav, Age: 65 years, Occ: House wife; #1125; Hatithal Colony, Gupteshwa, Jabalpur. & 9 others
.....PLAINTIFF No.s 1 to 10
AND
1. The Tashildhar, Malkajgiri Divison, Malkajgiri- Medchal District
2. TO ALL CONCERNED
..DEFENDANT No.s.1 & 2

This is to inform the general public that the above-named Plaintiffs No. 1 to 10 have filed the above suit seeking a Declaration of Legal Heirs in respect of the deceased Sri Sangam Bangaraiah S/o Sangam Balaiah, passed away intestate on 28-12-1993, leaving behind Plaintiffs No. 1 to 10 as his only legal heirs. Any person or persons having any objection to the above proceedings are hereby called upon to produce documentary evidence, if any, before the Hon'ble Court on 09-05-2025 at 10:30 A.M., either in person or through counsel. Failing which, the matter shall be decided on merits. Hence, this Notice.

// BY ORDER OF THE COURT //
COUNSEL FOR PLAINTIFF

B.V.Seshagiri
(T.S 1420/2021) Advocate,
H.No. 18-25, Flat No.104,
NestResidency, Trimulgherry Post,
Secunderabad-500015.
Ph: 9391042116
Newspaper: NINADHAM, publish before Date 09-05-2025

# రియల్ వ్యాపారం ముసుగులో భారీ మోసం

- మహిళను నమ్మించి 93 లక్షల కాజేసిన ఘనుడు
- న్యాయం చేయాలని పోలీసులను ఆశ్రయించిన మహిళ
- ఆన్ లైన్ గేమ్‌లతో జీవితాలు నాశనం
- హుజురాబాద్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్



**జమ్మికుంట, ఏప్రిల్ 6 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన పొనగంటి కావ్య అనే మహిళ వద్ద మాయమాటలు చెప్పి రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి 93 లక్షల రూపాయలను కాజేసిన ఘటన జమ్మికుంటలో చోటు చేసుకుంది. బాధితురాలు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, జమ్మికుంట పట్టణానికి చెందిన మ్యాన కొండ సాయి కిరణ్ అనే యువకుడు పొన్నగంటి కావ్య నివాసం సమీపంలో ఒక ప్రైవేటు కొరియర్ నిర్వహిస్తూ ఉండేవాడని అక్కడ ఆమెను పరిచయం చేసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారంలో పెట్టుబడులు పెడితే అధిక లాభాలు వస్తాయని నమ్మించి పలు దఫాలుగా ఆమె వద్ద నుండి 93 లక్షల రూపాయలను తీసుకొని ఎలాంటి స్థిర చర ఆస్తులు ఇవ్వకుండా మోసం చేశాడని బాధితురాలు కావ్య సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కావ్య తన కూతురు తో కలిసి స్థానికంగా నివాసం ఉంటూ భర్త చనిపోవడంతో ఒంటరి మహిళగా జీవిస్తూ ఉన్న సమయంలో నమ్మించి మోసం చేసిన సాయికిరణ్ తో పాటు అతని తల్లిదండ్రులైన పద్మ శ్రీనివాసుల ను అరెస్ట్ చేసి తమకు న్యాయం చేసి తమ డబ్బులు ఇప్పించాలని వారు పోలీసులను వేడుకుంటున్నారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు జమ్మికుంట పోలీసులు తెలిపారు.

**ఆన్లైన్ గేమ్ లో రెండు కోట్ల మోసపోయిన సాయికిరణ్..?**
మ్యాన కొండ సాయికిరణ్ పేరు ప్రస్తుతం జమ్మికుంటలో హాట్ టాపిక్ గా మారింది. సుమారు 6 నెలల క్రితం 70 లక్షల రూపాయలను అందిన చోట్లల్ల అప్పులు చేసి ఆన్లైన్ గేమింగ్ లో పెట్టి తీవ్రంగా నష్టపోయిన ఘటన అందరికీ తెలిసిందే. జమ్మికుంట పట్టణంలో ఒక ప్రైవేట్ కొరియర్ ను నిర్వహిస్తున్న సాయి కిరణ్, పలువురికి కొరియర్ బ్రాంచెస్ ఇప్పిస్తానని నమ్మించి అధిక డబ్బులు వసూలు చేసి ఆ డబ్బులను ఆన్లైన్ గేమ్ లో పెట్టి నష్టపోయాడు. సాయి కిరణ్ తండ్రి పట్టణంలో ఒక సినిమా థియేటర్లో గేట్ కీపర్ గా పనిచేస్తున్నారు. ఎలాంటి స్థిర చర ఆస్తులు లేని సాయి కిరణ్ చేసిన ఒక్కొక్క కుంభకోణం బయటపడుతుంటే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. గతంలో 70 లక్షలు మాత్రమే అప్పులు ఉన్నాయని అందరు అనుకున్న కారణంలో ఒక మహిళ తనకు 93 లక్షలు రావాలని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఈ విషయం పట్టణంలో చర్చనీయాంశంగా మారింది. కేవలం 23 సంవత్సరాలు యువకుడు సుమారు రెండు కోట్ల వరకు అప్పులు చేసి ఆన్లైన్ గేములు ఆడి డబ్బులు పోగొట్టుకొని ఇంత మంది జీవితాలను నాశనం చేశాడు.

### ఆన్లైన్ గేమ్ లకు దూరంగా ఉండండి : హుజురాబాద్ ఏసీపీ సిహెచ్ శ్రీనివాస్



యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని ముఖ్యంగా ఆన్లైన్ గేమ్ లతో జీవితాలు సర్వనాష్టమవుతున్నాయని అయినప్పటికీ మార్పు రావడంలేదని హుజురాబాద్ ఏసిపి సిహెచ్ శ్రీనివాస్ జి అన్నారు. యువత త్వరగా డబ్బు సంపాదించాలని అత్యాశతో అప్పులు తీసుకొని ఆన్లైన్ గేమింగ్ ఆడుతూ లక్షల పోగొడుతున్నారని అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తల్లిదండ్రులు మీ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారు చేసే పనులను గమనించాలని ఆయన సూచించారు. ఆన్లైన్ లో ఇచ్చే లోన్ యాప్ ల ద్వారా అప్పులు తీసుకోకూడదని ఆ తర్వాత వారు పెట్టే ఇబ్బంది తట్టుకోలేక ఎంతోమంది ఆత్మహత్య చేసుకున్న ఘటనలు మనం చూసామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. గతంలో సాయికిరణ్ పై జమ్మికుంట పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఉన్నాయని ఆన్లైన్ గేమ్ ద్వారా డబ్బులు పోగొట్టుకొని చాలామందిని మోసం చేశారని ఇప్పటికైనా ప్రజలు కళ్ళు తెరిచి ఇలాంటి వ్యక్తులను నమ్మి లక్షలాది రూపాయలు డబ్బులు ఇవ్వకూడదని ఆయన తెలిపారు.

**Protium** ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్)
నిర్లాన్ నాలెడ్జ్ పార్క్ (ఎన్‌కెపి), బి-2, ఏడవ అంతస్తు, పహాడి గ్రామం,
Off: ది వెస్టర్న్ ఎక్స్‌ప్రెస్ హైవే, కామా ఇండస్ట్రియల్ ఎస్టేట్, గోరెగావ్ (ఈ), ముంబయి, మహారాష్ట్ర-400063.

**స్వాధీనతా ప్రకటన**
**(సెక్షన్ 13(4) & అనుబంధం- IV ప్రకారం సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(1)తో చదువబడు విధంగా)**

ఇందుమూలంగా తెలియజేయడమేమనగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (2002 యొక్క 54) (SARFAESI యాక్ట్) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్ (పూర్వపు గ్రోత్ సోర్స్ ఫైనాన్షియల్ టెక్నాలజీస్ లిమిటెడ్) (ఇకముందు ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్‌గా వ్యవహరించబడును) యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు **తేది : 21 ఫిబ్రవరి, 2025**తో జారీ చేసిన డిమాండ్ నోటీసు ప్రకారం **రుణగ్రహీతలు: అల్ మహద్ ఫర్నీచర్ దాని ప్రొప్రైటర్ : అహ్మద్ షర్ఫీ తండ్రి అబ్దుల్ ఖావి షర్ఫీ మరియు సహ-రుణగ్రహీతలు : 1) అహ్మద్ షర్ఫీ తండ్రి అబ్దుల్ ఖావీ షర్ఫీ, 2) షబానా సుల్తానా భర్త అహ్మద్ షర్ఫీ, 3) జమీల్ అహ్మద్ తండ్రి అబ్దుల్ ఖావి షర్ఫీ, 4) ఆయేషా తబస్సుం భర్త జమీల్ అహ్మద్** వారికి చెందిన రుణ ఖాతా **నెం.GS012EEL2355718** క్రింద నోటీసులో తెలిపిన బకాయి మొత్తం **తేది : 17 ఫిబ్రవరి, 2025 నాటికి రూ.7326983.86 (రూపాయలు డెబ్బై మూడు లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై మూడు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే)**ను నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించమని కోరడమైనది.

సదరు రుణగ్రహీత(లు) బకాయి మొత్తమును తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002లోని రూల్ 8తో చదవబడు చట్టములోని సెక్షన్ 13 ఉప సెక్షన్ (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ క్రింద తెలిపిన ఆస్తిని ఈ క్రింది సంతకముదారు **తేది : 05 మే, 2025**న స్వాధీనము చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమైనది.

కావున ప్రత్యేకించి రుణగ్రహీతను మరియు సాధారణ ప్రజానీకమును హెచ్చరించడమేమనగా సదరు ఆస్తులతో ఎటువంటి లావాదేవీలు జరుపకూడదనియు, ఒక వేళ జరిపినట్లయితే **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్** వారికి చెందవలసిన బకాయి మొత్తం **తేది : 17 ఫిబ్రవరి, 2025 నాటికి రూ.7326983.86 (రూపాయలు డెబ్బై మూడు లక్షల ఇరవై ఆరు వేల తొమ్మిది వందల ఎనభై మూడు మరియు పైసలు ఎనభై ఆరు మాత్రమే)** మరియు దానిపై తదుపరి వడ్డీ + వెచ్చించిన వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చుల క్రింద వర్తించును.

సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు రుణగ్రహీతకు లభించే సమయానికి సంబంధించి సదరు చట్టములోని సెక్షన్ 13 సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది.

**స్థిరాస్తి వివరణ:**
**ఎ) స్థిరాస్తులు :** రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.1952/1989, తేది.04.11.1989, ఎస్ఆర్ఓ ఆజంపురా ప్రకారం హైదరాబాద్, సంతోష్‌నగర్ దగ్గర మాదన్నపేటలో గల 415 చ.గ.ల విస్తీర్ణం మున్సిపల్ నెం.17-1-211/1/1/3 (ఇం.నెం.17-1-211/1 యొక్క పాత పోర్షన్) గల ఇల్లు యావత్తు. **సరిహద్దులు:** **(పిటిఐఎన్ నెం.1041716279)** **ఉత్తరం:** 30' వెడల్పు రోడ్డు, **దక్షిణం:** ఇం.నెం.17-1-211/1 యొక్క పోర్షన్, **తూర్పు:** ఇం.నెం.17-1-211/5, **పడమర:** 10' వెడల్పు లేన్.


**స్వాధీనత తేది: 05 మే, 2025** — **సం/- అధీకృత అధికారి**
**స్వాధీనత ప్రదేశం: హైదరాబాద్** — **ప్రోటియం ఫైనాన్స్ లిమిటెడ్**

# పొగతో.. ఉక్కిరిబిక్కిరి

- డంపింగ్ యార్డు తరలించరూ
- సీఎండీ బలరాం సారూ పరిష్కారం చూపరూ



**మంచిర్యాల ప్రతినిధి, మే 6, (నినాదం న్యూస్) :** నస్పూర్ లోని ముక్కిడి పోచమ్మ ఆలయం వద్ద ఉన్న డంపింగ్ యార్డ్ ప్రమాదకరంగా తయారైంది. ఏ సమయంలో చెత్త అంటుకొని మంటలు వస్తాయో తెలియని పరిస్థితి నెలకొంది. పొగ వస్తే చాలు రోజుల తరబడి అలాగే ఉండి ఆ ప్రాంత వాసులను ఊపిరాడనివ్వడం లేదు. డంపింగ్ యార్డ్ లో మంటలు చెలరేగడం ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తోంది. చెత్తతో వచ్చే దుర్వాసనతో పాటు, చెత్త కాలిపోవడం వల్ల వెలువడే పొగతో ఆ ప్రాంత ప్రజలు నిత్యం నరకం అనుభవిస్తున్నారు. ఒక్కసారిగా డంపింగ్ యార్డులో మంటలు రావడం, దట్టమైన పొగ పలు ప్రాంతాల్లో కమ్మేస్తుంది. పొగ కిలోమీటర్ల మేర వ్యాపించడంతో సమీప ప్రాంతాలైన ఆర్కే-5 కాలనీ, సీసీసీ టౌన్షిప్, నాగార్జున కాలనీ, పునరావాస కాలనీలు తాళ్లపల్లి, సింగాపూర్, సుందరయ్య కాలనీ వాసులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. దుర్గంధభరితమైన వాసన, పొగ ఇళ్లలోకి రావడంతో కళ్ల మంటలతో పాటు చిన్న పిల్లలు ఊపిరాడక ఇబ్బందులు పడుతున్నట్లు కార్మిక కుటుంబాలు పేర్కొన్నారు. చిన్నారులు, వృద్ధులు, యువత అనే తేడా లేకుండా తరుచూ వ్యాధుల బారిన పడుతున్నామని వాపోతున్నారు. పొగ



సమస్యతో ఎందరో అనారోగ్యం పాలవుతున్న అధికారులు చీమ కుట్టినట్లు కూడ లేదు. ప్రజల ప్రాణాలంటే పాలకులకు లెక్కలేదా అని వారు మండి పడుతున్నారు. డంపింగ్ యార్డులను నివాసాలకు దూరంగా తరలించాలని కార్మిక కుటుంబాలు వాపోతున్నారు. లేదంటే నిత్యం చెత్తను తడిగా ఉంచాలని అభిప్రాయపడుతున్నారు. డ్రిప్ విదానం అవలంభించడంతో సాధ్యమని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు, సీఎండీ బలరాం సార్ స్పందించి శాశ్వత పరిష్కారం చూపాలని కార్మిక కుటుంబాలు కోరుతున్నారు.

**పేరుకుపోతున్న చెత్త నిల్వలు..**
సింగరేణి సంస్థకు చెందిన పదెకరాల స్థలంలో సంస్థ అధికారుల అనుమతితో మున్సిపల్ అధికారులు డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేశారు డంపింగ్ యార్డ్ ప్రస్తుతం మంచిర్యాల కార్పొరేషన్ ఆదీనంలో ఉండటం తో సింగరేణి అధికారులు అటు వైపు కన్నెత్తి చూడటం లేదు. అధికారులు ఆ స్థలంలో ప్రతి రోజు చెత్తను సేకరించి డంపింగ్ యార్డ్ కు తరలించిన ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రతి రోజు తడి, పొడి చెత్తను వేరు చేసి వాటి నుంచి సేంద్రియ ఎరువు తయారు చేసేందుకు అధికారులు పట్టించుకోకపోవడంతో పేరుకుపోతున్న చెత్త తరుచూ కాలుతూ ఉంటుంది. చెత్త కాలడం వల్ల సమీప కాలనీలతో పాటు వృద్ధాశ్రమంలోని వృద్ధులు సైతం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

**శాశ్వత పరిష్కారం చూపాలి..**
ప్రస్తుతం నస్పూర్ పట్టణంలో 90 వేలకు పైగా జనాభా ఉంది. జిల్లా కేంద్రానికి సమీపంలో ఉండడం, మంచిర్యాల కార్పొరేషన్ లో విలీనం కావడంతో రాబోయే రోజుల్లో మరింత పెరిగే అవకాశం ఉంది. భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని డంపింగ్ యార్డ్ నుంచి పొగ రాకుండా చర్యలు తీసుకోవాలి. చెత్త పేరుకుపోకుండా చేసి సమస్యకు పరిష్కారం చూపేలా ప్రజాప్రతినిధులు, అధికారులు చర్యలు తీసుకోవాలని కార్మిక కుటుంబాలు కోరుతున్నారు.

### బలరాం సారూ.. పరిష్కారం చూపరూ

\- సౌమ్య, నస్పూర్



డంపింగ్ యార్డు నుంచి వెలువడే దుర్వాసన, పొగతో శ్వాస తీసుకోవడం ఇబ్బందిగా మారుతుంది. డంపింగ్ యార్డు నుంచి పొగ తరుచూ వస్తున్న శాశ్వత పరిష్కారం చూపడం లేదు. సీఎండీ బలరాం సార్ స్పందించి డంపింగ్ యార్డ్ ను నివాసాలకు దూరంగా తరలించాలని కోరుతున్నాం. శాశ్వత పరిష్కారం చూపాలని కార్మిక కుటుంబాలు విజ్ఞప్తి చేస్తున్నారు.

HINDUJA HOUSING FINANCE
**HINDUJA HOUSING FINANCE LIMITED**
నమోదిత కార్యాలయం: 27-ఎ, దెవలప్డ్ ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600 032, తమిళనాడు.
ఇ-మెయిల్: auction@hindujahousingfinance.coms

సెక్యూరిటైజేషన్ మరియు పునర్నిర్మాణం ఆఫ్ ఫైనాన్షియల్ ఆస్తులు మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 లోని సెక్షన్ 13(2) కింద డిమాండ్ నోటీసు క్రింద పేర్కొన్న రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు మరియు హామీదారులు మీ స్థిరాస్తిని HHFL నుండి తనఖా పెట్టడం ద్వారా గృహ రుణాలు/ఆస్తిపై రుణం (లు) పొందారు. మీరు తిరిగి చెల్లించడంలో విఫలమైనారు, కావున మీ రుణం/లు నిరర్థక ఆస్తులుగా వర్గీకరించబడ్డాయి. బకాయిల రికవరీ కోసం సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) కింద చివరిగా తెలిసిన చిరునామాలకు డిమాండ్ నోటీసు పంపడమైనది. కానీ అవి అందజేయబడకుండా తిరిగి వచ్చాయి. అందువల్ల దీనిలోని విషయాన్ని సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 3(1)తో చదవబడిన చట్టంలోని సెక్షన్ 13(2) ప్రకారం మరియు మీకు ప్రత్యామ్నాయ సేవ ద్వారా ప్రచురించబడుతున్నాయి. రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలు, హామీదారు, సెక్యూరిటీలు, బకాయిలు, సెక్షన్ 13(2) కింద పంపిన డిమాండ్ నోటీసు మరియు దాని కింద క్లెయిమ్ చేయబడిన మొత్తం వివరాలు క్రింద ఇవ్వబడ్డాయి.

| క్ర. సం. | రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు/ హామీదారులు | డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం |
|---|---|---|
| 1 | AP/GAJ/GAJL/A000000220 & CO/CPC/CPOF/A000005394. 1. శ్రీ అంజనేయులు బెల్దే 2. శ్రీమతి రాణి బెల్దే, ఎఫ్.నం. 101, సన్‌సిటీ, హైదర్‌షాకోట్, మెట్రో, హైదరాబాద్, తెలంగాణ, భారతదేశం - 500091. | 29/04/2025 & 23/04/2025 నాటికి రూ.49,20,987/- ఎన్‌పిఏ తేదీ: 05-04-2025; రుణం మొత్తం రూ. 48,00,000/- & రూ. 67,324/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: షెడ్యూల్ - బి ఆస్తి - ఆం.ప్ర., రంగారెడ్డి జిల్లా, రాజేంద్రనగర్ మండలం, హైదర్షాకోట్ గ్రామం & జి.పి. వద్ద ఉన్న సర్వే నెం.లు 11/1, 11/2, 11/3, 11/4, 11/5 మరియు 14/1, 14/2, 14/3, 14/4 లలోని ప్లాట్ నెం.లు 63, 64, 80, 81 & 86లలో "ప్రాతం రెసిడెన్సీ"గా పిలువబడే కాంప్లెక్స్‌లో 30.00 చ.గ.లు లేదా 25.08 చ.మీ.ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్య వాటాతో పాటు బాల్కనీలు, కామన్ ఏరియా మరియు పార్కింగ్‌తో సహా, 1,053 చదరపు అడుగుల ఆర్‌సిసి ప్లింత్ ఏరియా కలిగిన మొదటి అంతస్తులోని సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం. 101 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: డక్ట్ & ఫ్లాట్ నం. 102. దక్షిణం: ఖాళీ ప్రదేశం, తూర్పు: మెట్లు & 7' వెడల్పు కారిడార్. పశ్చిమం: ఖాళీ ప్రదేశం. | |
| 2 | AP/HDB/TRKP/A000000018 & AP/HDB/TRKP/A000000099. 1. శ్రీ దివ్య బత్తుల 2. శ్రీ తరుణ్ కుమార్ జైని. ఫ్లాట్ నెం.101, సౌమ్య అపార్ట్‌మెంట్స్, వెస్ట్ హుడా కాంప్లెక్స్, కొత్తపేట, సరూర్‌నగర్, కె.వి.రంగా రెడ్డి, మెట్రో, తెలంగాణ, హైదరాబాద్ 500035. | 29/04/2025 & 23/02/2025 నాటికి రూ.37,83,136/- ఎన్‌పిఏ తేదీ: 05-04-2025; రుణం మొత్తం రూ.36,00,000/- & రూ.3,60,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా హయత్‌నగర్ క్రింద జిహెచ్ఎంసి హయత్‌నగర్ సర్కిల్‌లోని బ్లాక్ నెం.11, వార్డు నెం.4 క్రింద రంగారెడ్డి జిల్లా, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, అమన్‌గల్ హయత్‌నగర్ గ్రామం వద్ద ఉన్న సర్వే నెం.లు 294 మరియు 295 లలోని ప్లాట్ నెం. 39 (తూర్పు భాగము) యొక్క తూర్పు పోర్షన్ మరియు ప్లాట్ నెం.38, ప్లాట్ నెం. 37 (పడమర భాగము) పై నిర్మించబడి ఉండి 510.86 చ.మీ.లకు సమానమైన 35.85 చ.గ.ల విస్తీర్ణము గల భూమిలో దామాషా అవిభాజ్య వాటా మరియు ప్రయోజనముతో పాటు స్లాట్ నెం.6లోని స్టిల్ట్ ఫ్లోర్‌లో 100 చ.అ.ల ఒక కార్ పార్కింగ్ ఏరియా మరియు 900 చ.అ.ల (కామన్ ఏరియాలు మరియు బాల్కనీలతో కలుపుకొని) ప్లింత్ ఏరియా కలిగిన "సత్య లేక్ వ్యూ"లోని 5వ అంతస్తులో సగం పూర్తి అయిన ఫ్లాట్ నెం. ఎస్03 యావదాస్తి. సరిహద్దులు: మొత్తం భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం 33 అడుగుల వెడల్పు రోడ్డు. దక్షిణం: పొరుగువారి భూమి. తూర్పు: ప్లాట్ నెం.37 (తూర్పు భాగం). పశ్చిమం: ప్లాట్ నెం.39 యొక్క భాగం (తూర్పు భాగం). | |
| 3 | AP/HDB/LBNG/A000000181. 1. శ్రీ కుమార్ మల్లెల 2. శ్రీ సబిత మల్లెల. ఇంటి నెం-7-85 తొర్రూర్ తొర్రూర్ రంగారెడ్డి తెలంగాణ, మెట్రో, హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ 501511 | 29/04/2025 & 23/04/2025 నాటికి రూ.9,65,216/- ఎన్‌పిఏ తేదీ: 05-04-2025; రుణం మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: షెడ్యూల్-బి (స్థిర ఆస్తి యొక్క వివరణ) రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా వనస్థలిపురం పరిధిలోని తుర్కయాంజల్ మున్సిపాలిటీ క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తొర్రూర్ గ్రామంలో గ్రామకంఠం వద్ద ఉన్న ఆర్‌సిసి రూఫ్‌తో 750 చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 100 చ.గ.లు లేదా 83.61 చ.మీ.ల విస్తీర్ణము గల భూమితో పాటు గ్రౌండ్ ఫ్లోర్ మాత్రమే కలిగి ఉన్న మున్సిపల్ డోర్ నెం.7-32, (పిటిఐఎన్ నం. 1200800753) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: ఇంటి నెం. 7-31, దక్షిణం: పొరుగువారి ఇల్లు, తూర్పు: 20'-0 వెడల్పు రోడ్డు, పశ్చిమం: పొరుగువారి ఇల్లు. | |
| 4 | AP/HDB/MBNR/A000000849. 1. లాలప్ప మేకల 2. సాయమ్మ ఇంటికి. ఇంటి నెం. 1-16 భీంపూర్ గ్రామం మద్దూర్ మండలం నారాయణపేట జిల్లా, సెమిఅర్బన్, నారాయణపేట, తెలంగాణ, భారతదేశం - 509411 | 29/04/2025 & 23/04/2025 నాటికి రూ.8,07,908/- ఎన్‌పిఏ తేదీ: 05-04-2025; రుణం మొత్తం రూ. 8,20,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: తతెలంగాణాలోని నారాయణపేట జిల్లా, మద్దూర్ మండలం, భీమ్‌పూర్ గ్రామంలో 128.33 చ.గ.లు విస్తీర్ణము గల ఎస్.నెం. కలిగిన భూమి, 450 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఇం.నెం. 1-16 గల భవనము యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: దాక్టర్ సాయిలు ఇల్లు & వేరంగమ్మ ఆలయం. పశ్చిమం: మద్దెల్‌బీడ్ చిన్నయ్య ఇల్లు. ఉత్తరం: మ్యాకాలి చంద్రప్ప ఇల్లు. దక్షిణం: సి. సి. రోడ్. | |
| 5 | AP/HDB/SCDB/A000000076. 1. మాధవరెడ్డి సామల 2. బాల్ రెడ్డి సామల. ఇం.నెం. 14-106 బి1-274, ఎన్ఎఫ్‌సి నగర్, ఘట్‌కేసర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, రంగారెడ్డి, తెలంగాణ, మెట్రో, హైదరాబాద్, భారతదేశం 501301. | 29/04/2025 & 23/04/2025 నాటికి రూ.26,83,417/- ఎన్‌పిఏ తేది: 05.04.2025; రుణం మొత్తం రూ. 30,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: (పూర్వపు రంగారెడ్డి జిల్లా, ఎన్.ఎఫ్.సి నగర్), మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా, ఘట్‌కేసర్ మండలం, ఘట్‌కేసర్ మున్సిపాలిటీ క్రింద ఎన్.ఎఫ్.సి. నగర్ వద్ద ఉన్న సర్వే నెం. 259లోని ప్లాట్ నెం.274లో ఆర్‌సిసి రూఫ్‌తో 1542 చ.అ.ల విస్తీర్ణములో 771 చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ మరియు 771 చ.అ.ల మొదటి అంతస్తు గల కట్టుబడి ప్రదేశముతో 372 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నెం. 14-274/బి1 (పిటిఐఎన్ నెం. 1229300806) పాత ఇంటి నెం. 14-106 గల యావదాస్తి. సరిహద్దులు: - ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: 18 మీ.ల వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నం. 275, తూర్పు: 9 మీ.ల వెడల్పు రోడ్డు, పశ్చిమం: ప్లాట్ నం. 273. | |
| 6 | AP/HDB/MBNR/A000000868. 1. శ్రీ మల్లేష్ గౌడ్ బొల్గం 2. శ్రీమతి బుచ్చమ్మ బొల్గం. ఇంటి నెం. 2-111 ఉర్కొండపేట్ గ్రామం, సెమిఅర్బన్, మహబూబ్ నగర్, ఆంధ్రప్రదేశ్, భారతదేశం - 509320 | 29/04/2025 & 23/04/2025 నాటికి రూ.9,63,490/- ఎన్‌పిఏ తేదీ: 05-04-2025; రుణం మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: నాగర్‌కర్నూల్ జిల్లా, ఉర్కొండ, ఉర్కొండపేట గ్రామం వద్ద ఉన్న 140 చ.అ.ల ప్లింత్ ఏరియా గల గ్రౌండ్ ఫ్లోర్‌తో 168 చ.గ.ల విస్తీర్ణము గల ఇంటి నం. 2-111 (అసెస్‌మెంట్ నం. 320569900250) యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: జిపి రోడ్ దక్షిణం: సెరి సందు మరియు తిపుమణి బాలకిష్టమ్మ ఇల్లు, తూర్పు: వడ్డెమోని ఎల్లమ్మ ఇల్లు. పశ్చిమం: జిపి రోడ్. | |
| 7 | AP/HDB/SRPT/A000000041. 1. శ్రీ షేక్ షబ్బీర్ 2. శ్రీమతి షేక్ నజియా. ఇం.నెం. 9-18, స్నేహ నగర్, కుదా కుదా, సూర్యాపేట, మెయిన్ రోడ్‌కి సమీపంలో, అర్బన్, సూర్యాపేట, తెలంగాణ, భారతదేశం- 508213 | 29/04/2025 & 23/04/2025 నాటికి రూ.10,01,813/- ఎన్‌పిఏ తేదీ: 05-04-2025; రుణం మొత్తం రూ. 10,00,000/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: సూర్యాపేట మున్సిపాలిటీ మరియు జిల్లా పరిధిలో ఉన్న ఎసిసి రూఫ్ షీట్‌తో ప్లాన్ ప్రకారం మొత్తం వైశాల్యం 132.00 చదరపు గజాలు=100.36 చదరపు మీటర్లు కలిగి ఉన్న నివాస జోన్‌లోని మున్సిపల్ డోర్ నెం. 9-18 గల గృహం యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: యాతకుల రాములు ఇల్లు, దక్షిణం: మారేపల్లి సైదులు ఇల్లు, తూర్పు: 13 అడుగుల రోడ్డు, పశ్చిమం: మారేపల్లి సి.బంద్రయ్య ఇల్లు. | |
| 8 | AP/HDB/LBNG/A000000647. 1. శ్రీకాంత్ కొల్లూరి 2. ఉమా అందె. 10-49 మెయిన్ రోడ్, 1, మెయిన్ స్ట్రీట్ 11 వార్డు మూట కొండూర్ మోటకొండూర్, రూరల్, యాదగిరిగుట్ట, తెలంగాణ, ఇండియా - 508286 | 29/04/2025 & 23/04/2025 నాటికి రూ.7,79,403/- ఎన్‌పిఏ తేది: 05.04.2025; రుణం మొత్తం రూ. 10,00,100/- |
| | సెక్యూర్డ్ ఆస్తి వివరణ: గ్రామ కంఠంలోని జెడ్‌పిపి యాదాద్రి భువనగిరి, ఎంపిపి మోతకొండూర్, రిజిస్ట్రేషన్ జిల్లా నల్గొండ, రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా యాదగిరిగుట్ట, యాదాద్రి భువనగిరి జిల్లా, మోతకొండూర్ మండలం, మోతకొండూర్ రెవెన్యూ గ్రామం, అరెగూడెం గ్రామ పంచాయతీ వద్ద ఉన్న 1274 చ.అ.ల ఆర్‌సిసి రూఫ్ ప్లింత్ ఏరియాతో 200.64 చ.మీ.లకు సమానమైన లేదా 240 చ.గ.ల విస్తీర్ణము గల సగం పూర్తి అయిన (ఫౌండేషన్ లెవెల్ వరకు) నివాస ఇల్లు నం. 1-113, అసెస్‌మెంట్ నంబర్. 182 యావదాస్తి. సరిహద్దులు: ఉత్తరం: సి.సి. రోడ్డు. దక్షిణం: కొల్లూరి స్వామి ఇల్లు. తూర్పు: కొల్లూరి నర్సింహులు ఇల్లు. పడమర: సి.సి. రోడ్డు. | |

పైన పేర్కొన్న రుణగ్రహీతలు సెక్షన్ 13(2) క్రింద నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల వ్యవధిలోపు బకాయిలను చెల్లించాలని సూచించబడుతున్నారు. విఫలమైనచో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని నిబంధనల ప్రకారం సెక్షన్ 13(2) క్రింద పైన పేర్కొన్న తేదీ గల నోటీసు జారీ చేసిన తేదీ నుండి 60 రోజుల గడువు ముగిసిన తర్వాత తదుపరి చర్యలు తీసుకోబడతాయి.

ప్రదేశం: తెలంగాణ, తేదీ: 07.05.2025 — సం/- అధీకృత అధికారి - హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరఫున

# హైకోర్టు న్యాయమూర్తి ప్రియదర్శి అకాల మరణం బాధాకరం

**కోదాడ,మే 6(నినాదం న్యూస్):** హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎం.గిరిజా ప్రియదర్శి అకాల మరణం పట్ల మంగళవారం కోదాడ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రియదర్శిని చిత్రపటానికి,చిత్రపటానికి పూలమాలలు వేసి, మౌనం పాటించి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి ఎంజీ ప్రియదర్శి అకాలమరణం న్యాయ రంగానికి తీరని లోటు అన్నారు. ఆమె విశాఖ జిల్లా లో జన్మించి,పెండ్లి తర్వాత లా డిగ్రీ చేసిందని,న్యాయవాదిగా నమోదు చేసుకొని, జిల్లా న్యాయమూర్తిగా ఎంపికైనారన్నారు.జిల్లా న్యాయమూర్తి గా వివిధ జిల్లాల్లో ఎనలేని సేవలందించారన్నారు. సామాన్య ప్రజలకు న్యాయాన్ని అందుబాటులోకి తేవడంలో స్టేట్ లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో తనదైన ముద్ర వేసారన్నారు.ఆమె హైకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతిని పొందిన అనతికాలంలోనే న్యాయ రంగానికి గర్వకారణంగా నిలిచారన్నారు. అనారోగ్యంతో బాధపడుతున్న ఆన్లైన్లో కేసులు విని,తీర్పులిచ్చారన్నారు. ఆమె అకాల మరణం వార్త అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రామిశెట్టి రామకృష్ణ, ఉపాధ్యక్షులు ఉయ్యాల నర్సయ్య, కోశాధికారి కోడూరు వెంకటేశ్వరావు,సీనియర్



న్యాయవాదులు పాలేటి నాగేశ్వరరావు, సాధు శరత్ బాబు, ఈదుల కృష్ణయ్య, యడ్లపల్లి వెంకటేశ్వరరావు, చలం,నవీన్,కె మురళి,ధనలక్ష్మి, రహీం,బి.గోవర్ధన్,దొడ్డ శ్రీధర్, హేమలత,యశ్వంత్ రామారావు, నాళం.రాజన్న,తాటి మురళి,. రియాజ్, పాషా, నాగరాజు,శరత్ కుమార్,నాగుల్ మీరా, కోదండపాని తదితరులు పాల్గొన్నారు.

# సినీ నటుడు విజయ్ దేవరకొండను వెంటనే అరెస్టు చేయాలి

- గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోతు అంజి నాయక్



**హుజూర్ నగర్ (గరిడేపల్లి) మే6 (నినాదం న్యూస్) :** సినీ నటుడు విజయ్ దేవరకొండను వెంటనే అరెస్టు చేయాలని గిరిజన శక్తి నియోజకవర్గ అధ్యక్షుడు గుగులోతు అంజి నాయక్ డిమాండ్ చేశారు.రెట్రో సినిమా ఆడియో విడుదల కార్యక్రమానికి హాజరైన సినీ నటుడు విజయ్ దేవరకొండ గిరిజనుల గురించి 500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా మినిమం కామన్ సెన్స్ లేకుండా కొట్టుకున్నారని వ్యాఖ్యానించారు.మా జాతి బిడ్డలు పాకిస్తాన్ ఉగ్రవాదులలో పోల్చి గిరిజనులను మనోభావాలను కించపరిచే విధంగా మాట్లాడడం పట్ల తెలంగాణ గిరిజన శక్తి తీవ్రంగా ఖండిస్తుందని అతనిపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని అన్నారు.

# మహిళపై గొడ్డలితో యువకుడి దాడి

- తండ్రిని చంపిందనే కోపంతో హత్యకు యత్నం
- భూ తగాదాలే కారణం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** భూ తగాదాలతో పాటు తన తండ్రిని హత్య చేశారనే కోపంతో ఆవేశానికి గురైన ఓ యువకుడు లక్ష్మి(42) అనే మహిళపై గొడ్డలితో దాడి చేశాడు. ఈ ఘటన జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం పోలీస్ స్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. భూపాల పల్లి జిల్లా కాటారం మండలం దేవరాంపల్లి గ్రామానికి చెందిన మారుపాక లక్ష్మి అదే గ్రామానికి చెందిన మారుపాక సారయ్యను హత్య చేసిన కేసులో నిందితురాలు. కొద్దిరోజుల క్రితమే బెయిల్ పై బయటకు వచ్చింది. లక్ష్మి కాటారం పోలీస్ స్టేషన్ కు వచ్చి తిరిగి ఇంటికి వెళుతుండగా అక్కడే ఆమె కోసం కాపు కాసిన మారుపాక సారయ్య కొడుకు మారుపాక అంజి ఒక్కసారిగా గొడ్డలితో దాడి చేశాడు. చుట్టూ ఉన్నవారు అడ్డుకోవడంతో కొన ఊపిరితో కొట్టు మిట్టాడుతున్న లక్ష్మిని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆస్పత్రికి తరలించారు. దేవరాంపల్లి కి చెందిన మారుపాక సారయ్య మారుపాక లక్ష్మి, కుటుంబానికి మధ్య కొంతకాలంగా భూవివాదం నడుస్తుంది. పాత కక్షలు దృష్టిలో పెట్టుకున్న అంజి కాటారం పోలీస్ స్టేషన్ సమీపంలో మహిళపై గొడ్డలితో దాడి చేసినట్టు తెలుస్తుంది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# వడగండ్ల వానతో తీవ్ర నష్టం





**భీమదేవరపల్లి మే 6 (నినాదం న్యూస్):** హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలో సోమవారం రాత్రి కురిసిన వడగండ్ల వాన మండలంలోని రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చింది. మండల వ్యాప్తంగా వరి కోతకు సిద్ధంగా ఉన్న వారి పంట 42 ఎకరాలలో వడ్లు వరి గొలుసురాలినట్టు భీమదేవరపల్లి మండల వ్యవసాయ అధికారి పద్మ తెలిపారు. కల్లాలపై ఉన్న ధాన్యం కూడా పూర్తిగా తడిసి రైతులకు నష్టం మిగిల్చింది, మామిడి కూడా నేలరాలింది. గట్లనర్సింగాపూర్ గ్రామంలో కోల రాజయ్య 3 మూడు ఎకరాలు, సిరికొండ మనమ్మ 4 ఎకరాలు, సిరికొండ మంజుల 3 ఎకరాలు, సంగా ఐలయ్య, 4 ఎకరాలు, గుండ్ల చక్రపాణి, దురిచినపల్లి సంపత్, తదితర రైతుల వరి పంట వడ్లు రాలి తీవ్ర నష్టం జరిగిందని హుస్నాబాద్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బొల్లంపల్లి కాంతారావు ఆధ్వర్యంలో గట్ల నర్సింగాపూర్ వ్యవసాయ విస్తరణ అధికారి సాధన తో కలిసి పంటలను పరిశీలించారు. పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు.

# ట్రాక్టర్ ఢీకొని బాలుడి మృతి



**మహాదేవపూర్ మే 6, (నినాదం న్యూస్) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం పెద్దంపేట గ్రామంలో మంగళ వారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ ఢీకొని బాలుడు మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. మహాదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ కథనం ప్రకారం గ్రామపంచాయతీ ట్రాక్టర్ చెత్త సేకరణ చేసే సమయంలో డ్రైవర్ కురుసం రామకృష్ణ అతివేగంగా అజాగ్రత్తగా ట్రాక్టర్ నడపడంతో ఇంటి ముందు ఆడుకుంటున్న జనగామ సాన్విక్ (2) పైకి ఎక్కించగా తలకు గాయమై తీవ్ర రక్త శ్రావము కాగా వెంటనే బాలుడిని మహాదేవ పూర్ సామాజిక ఆసుపత్రికి తరలించగా అప్పటికే బాలుడు మృతి చెందినట్లు డాక్టర్లు ధృవీకరించారని బాలుని తండ్రి జనగామ శ్రావణ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వివరించారు.

సంపాదకీయం

# అష్టదిగ్బంధనతో పాక్ ఉక్కిరిబిక్కిరి !

యుద్ధమంటే నేరుగా పోరాటమొక్కటే కాదు...శత్రువును అష్టదిగ్బంధనం చేసి కదలకుండా చేయడం కూడా యుద్ధంలో ఓ భాగమే. పాక్ పరిస్థితి ఇప్పుడు అలాగే ఉంది. అది నిద్రలేని రాత్రులు గడుపుతోంది. ప్రపంచ దేశాలు నమ్మలేని దుస్థితిలో కొట్టుమిట్టాడుతోంది. నిజంగానే యుద్ధం జరిగితే దాని పక్కన నిలబడానికి ఒక్కదేశం కూడా రాకపోవచ్చు. ఇప్పటికే అనేక రకాలుగా భారత్ పాక్‌ను ముప్పుతిప్పలు పెడుతోంది. పహల్గామ్ దాడి జరిగి పక్షం రోజులు పూర్తయ్యాయి. ఇంకా ఎప్పుడు దాడి చేస్తారని కొందరు అధికారంలో ఉన్న బిజెపిని నిలదీసే ప్రయత్నంలో ఉన్నారు. ఇలాంటి వారు యుద్ధతంత్రం గురించి తెలుసుకుంటే మంచిది. సామ,భేద, దాన, దండోపాయాలు అన్నవి యుద్ధంలో బాగా వాడే పదాలు. మొదటి మూడు విఫలమైన తరవాతనే నాలుగోది అయిన దండోపాయం చేపట్టాలి. రావణుడు యుద్ధానికి సై అన్న తరుణం లోనూ అతడి పట్టపుమహిషి మండోదరి అడ్డుపడి సామ,భేద,దాన, దండోపాయల గురించి వివరిస్తుంది. రాముడిని మచ్చిక చేసుకుని బతిమాలి, బామాలి, క్షమించమని వేడుకొమ్మని అంటుంది. చేసిన తప్పును సరిదిద్దుకో మని హెచ్చరిస్తుంది. కానీ రావణుడు ఇవన్నీ మరచి యుద్ధంచేసి పారజితుడు అయ్యాడు. పాక్ కూడా ఉగ్రవాదం ఎగదోసే ప్రయత్నం నుంచి బయటపడి, తన ఉనికిని గుర్తించాలి. భారత్ నుంచి విడిన్డ ముక్కనని గుర్తించాలి. అలా జ్ఞానోదయం కావాలి. అప్పుడే పాక్ ప్రపంచదేశాల్లో మనగలుగుతుంది. కానీ అలా చేయలేక ఉగ్రవాదాన్ని ఎగదోస్తూ తమదేశ ప్రజలను మభ్య పెడుతూ వస్తోంది. ఇప్పుడు పాపం పండింది. ఇంతకాలం ఒక లెక్క..ఇప్పుడో లెక్క. పహల్గామ్ దాడి తరవాత ఇప్పుడు భారత్ విసిరిన ఉచ్చులో పడి గిలగిల కొట్టుకుంటోంది. మోడీ కూడా ఇప్పుడు అదే వ్యూహంతో సాగుతున్నారు. ఇప్పటికే పాక్ యుద్ధభయంతో సైన్యాన్ని మోహరించింది. ఉగ్రవాద శిబిరాలను ఖాళీ చేయించింది. గగనతలంపై ఆంక్షలు విధిచడంతో పాక్ ముప్పు తిప్పలు పడుతోంది. అసలే పాక్ ఆర్థిక వ్యవస్థ అంతంతమాత్రంగా సాగుతున్న వేళ..పాక్‌ను అష్టదిగ్బంధనం చేయడంతో నానా ఇక్కట్లు పడుతోంది. మరోవైపు సింధుజలాల రాకను అడ్డుకుంది. దీంతో నీటి కోసం తపిస్తున్నారు. అలాగే పివోకెపై దాడి చేస్తారన్న భయంతో అక్కడ బలగాలను మోహరించారు. ఇకపోతే ఐక్యరాజ్యసమితలో కూడా తాజాగా పాక్‌కు చుక్కెదురయ్యింది. అంతర్జాతీయంగా కూడా భారత్ బలమైన మద్దతును కూడా గట్టింది. ఇవన్నీ కూడా పాక్‌ను దెబ్బతీస్తున్న ఘటనలుగానే చూడాలి. యుద్ధంలో ఇదొక భాగంగా చూడాలి. ఇలా చేయడం వల్ల అసలు యుద్ధంలో పాక్ అడుగు వేయలేని దుస్థితికి చేరుకుంది. పహల్గాంలో ఉగ్రదాడి ప్రతి భారతీయుని హృదయాన్ని తీవ్రంగా గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందినవారైనా,ఏ భాష మాట్లాడేవారైనా ఆ ఉగ్రదాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు. ప్రతి భారతీయుని రక్తం మరిగిపోతోంది. పాక్‌ను తుదముట్టించాలని ప్రతి ఒక్క భారతీయముడు కోరుకుంటున్నాడు. నిజానికి 370 ఆర్టికల్ రద్దు తరవాత కశ్మీర్‌లో మళ్లీ ప్రశాంత పరిస్థితులు నెలకొంటున్నాయి. పాఠశాలలు, కళాశాలలు కళకళలాడుతున్నాయి. విద్యావాతావరణం మళ్లీ చిగురించింది. నిర్మాణ రంగ కార్యకలాపాలు, అభివృద్ధి కార్యకలాపలు గతంలో ఎప్పుడూ లేని విధంగా వేగం పుంజుకున్నాయి. ప్రజాస్వామ్యం అక్కడ వికిసిస్తోంది. యువత స్వయం ఉపాధితో మళ్లీ శక్తిమంత మవుతోంది. పర్యాటకులు వెల్లువెత్తుతున్నారు. ప్రజల ఆదాయాలు గణనీయంగా పెరుగు తున్నాయి. యువత ఉపాధికి కొత్త అవకాశాలను సృష్టించడం జరుగుతోంది. అయితే పహల్గామ్ ఉగ్రవాద దాడితో పర్యాటకుల వెల్లువ నిలిచిపోయింది. సామాన్య కశ్మీరీల ప్రయోజనాలకు తీవ్ర భంగం వాటిల్లింది.

పహల్గాంలో ఉగ్రవాద దాడి చోటుచేసుకున్న వెనువెంటనే ఆసేతు హిమాచలం అన్ని వర్గాల ప్రజలు ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు. మోదీ ప్రభుత్వం ఎటువంటి చర్య చేపట్టినా తాము సంపూర్ణంగా మద్దతునిస్తామని రాజకీయ పక్షాలు స్పష్టంగా ప్రకటించాయి. ఉగ్రదాడి ఘటన జరిగినప్పుడు సౌదీ అరేబియాలో ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తన అధికారిక పర్యటనను మధ్యలోనే ముగించుకుని స్వదేశానికి తిరిగివచ్చారు. ఉగ్రదాడికి ఇంతకింత మూల్యం చెల్లించుకోక తప్పదని పాక్‌ను కఠినంగా హెచ్చరించారు. ఈ క్రమంలో తీసుకున్న చర్యల వల్లనే ఇప్పుడు పాక్ ఏకాకి అయ్యింది. దానికి ఇప్పుడు చైనా కూడా బహిరంగంగా మద్దతు ఇవ్వలేని దుస్థితి ఏర్పడింది. అందుకే పహల్గాం ఘటనపై తక్షణమే ప్రతీకార చర్యలు చేపట్టాలనే డిమాండ్లు దేశవ్యాప్తంగా వెల్లువెత్తుతున్నాయి. మెరుపుదాడులకు పాల్పడే విమానాలను పాక్ సైనిక దళాలు ముందుగానే పసిగట్టి అడ్డుకుంటాయని సైనిక నిపుణులు గట్టిగానే చెబుతున్నారు. అటువంటి దాడుల ఫలితాలు «ఆశించినవిగా» ఉండకపో వచ్చని కూడా నిపుణులు అంటున్నారు. భారత్ సైనిక పాటవ ఆధిక్యత దృష్ట్యా సర్జికల్ స్ట్రయిక్స్ కన్నా ఇతరత్రా ప్రత్యామ్నాయాలు ఉన్నాయని ప్రభుత్వం ఆలోచిస్తోంది. ఈసారి దెబ్బకొడితే మళ్లీ పాక్ కోలుకోకుండా చేయాల్సి ఉంది. ఎందుకంటే గతంలో నెహ్రూ, ఇందిరల హయాంలో చేసిన తప్పుల వల్ల పివోకె అలాగే ఉండిపోయింది. పాక్ జుట్టు మన చేతిలో చిక్కినా వదిలి పెట్టాం. ఇలాంటి అనుభవాలన్నీ ఇప్పుడు మోడీ ప్రభుత్వం తప్పకుండా గణిస్తోంది. అందుకే సామ,భేద, దాన, దండోపాయాలపై కసరత్తు చేస్తున్నట్లుగా ఉంది. అమెరికా, రష్యాలు సైతం మద్దతుగా ఉన్నాయి. గల్ఫ్ దేశాలు కూడా పాక్‌ను నమ్మేస్థితిలో లేవు. పహల్గాం దాడులకు ప్రతీకారంగా ఎప్పుడు ఎలా ఎలాంటి చర్య తీసుకోవాలనే విషయమై సైనిక దళాలకు ప్రధానమంత్రి సంపూర్ణ స్వేచ్ఛనిచ్చినట్టు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో జాతీయ భద్రతపై అత్యున్నత నిర్ణయాలు తీసుకునేది ప్రధానమంత్రి మాత్రమే. ఆ నిర్ణయాలను అమలుపరిచేది సైనిక దళాలు. పహల్గాంపై భారత్ ప్రతిస్పందన.. కశ్మీర్‌లో అల్లకల్లోలం సృష్టిస్తున్న శత్రు వర్గాలను అణచి వేయడం వంటివన్నీ ఇప్పుడు అమలు జరుగుతున్నాయి. ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వెనకా యుద్ధ తంత్రం దాగివుంది. అందుకే ప్రతి చర్యా పాక్‌ను కట్టడి చేసేలా ఉంటున్నాయి. భయంతో చస్తున్న పాక్ నేతలు అనవసర ప్రేలాపనలు పేలుతున్నారు. ఇదంతా అక్కడి ప్రజలకు కూడా తెలుసు. అందుకే అక్కడి పాలకులపై వ్యతిరేకత వస్తోంది తప్ప..భారత్‌పై పాక్ ప్రజల్ల ద్వేషం కానరావడం లేదు. ఉగ్రవాదాన్ని ఎగదోసే విధానం సరికాదని, పాక్ ప్రశాంతంగా ఉండాలి వారుకోరుకుంటున్నారు. ఈ క్రమంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలు యుద్ధనీతిలో భాగంగా అనుసరిస్తున్నవిగా గుర్తించాలి. అలాగే మరిన్ని కఠిన చర్యలకు కూడా భారత్ సిద్ధంగానే ఉందని కూడా గుర్తించాలి.

## ప్లేఆఫ్స్ రేసులో దూసుకెళ్తున్న ఆర్సీబీకి షాకుల మీద షాకులు




ఐపీఎల్-2025లో వరుస విజయాలతో హోరెత్తిస్తోంది రాయల్ చాలెంజర్స్ బెంగళూరు. ఇప్పటివరకు ఆడిన 11 మ్యాచుల్లో 7 విజయాలతో పాయింట్ల పట్టికలో మొదటి స్థానంలో కొనసాగుతోంది ఆర్సీబీ. నెక్ట్స్ ఆడే 3 మ్యాచుల్లో కనీసం ఒక్కదాంట్లో నెగ్గినా ఆ టీమ్ అధికారికంగా ప్లేఆఫ్స్‌కు చేరుకుంటుంది. ఇప్పుడు ఉన్న జోరులో ఒక్క మ్యాచ్‌లో నెగ్గడం పెద్ద విషయమేమీ కాదు. అందుకే ప్లేఆఫ్స్‌తో పాటు ఫైనల్స్ గురించి ఆ టీమ్ మేనేజ్‌మెంట్ వ్యూహాలు పన్నుతోంది. అయితే ఆర్సీబీకి షాకుల మీద షాకులు తగులుతున్నాయి. మరి.. ఆ షాకుల సంగతేంటో ఇప్పుడు చూద్దాం..

ఆడతారా.. ఆడరా..

వరుస విజయాలతో ఫుల్ జోష్‌లో ఉన్న ఆర్సీబీకి.. ఇంజ్యూరీస్ బిగ్ ఇష్యూగా మారాయి. ప్రధాన ఆటగాళ్లంతా వరుసబెట్టి గాయాలపాలవడం బెంగళూరు మేనేజ్‌మెంట్‌తో పాటు అభిమానుల్ని ఆందోళనకు గురిచేస్తోంది. తాజా సీజన్‌లో అదరగొడుతున్న కెప్టెన్ రజత్ పాటిదార్, ఓపెనర్ ఫిల్ సాల్ట్‌తో పాటు పేసర్ జోష్ హేజల్‌వుడ్ ఇంజ్యూరీస్‌తో ఇబ్బంది పడుతున్నారు. హేజల్‌వుడ్ భుజం గాయంతో బాధపడుతుండగా.. సారథి పాటిదార్ చేతి వేలికి ఇంజ్యూరీ అయిందని తెలుస్తోంది. సాల్ట్ జ్వరంతో బాధపడుతున్నాడని సమాచారం. కారణాలు తెలియవు గానీ పించ్ హిట్టర్ రొమారియో షెఫర్డ్ ప్లేఆఫ్స్ మ్యాచులకు అందుబాటులో ఉండకపోవచ్చని వినిపిస్తోంది.

# దేహ దారుఢ్యంతోనే మానసిక వికాసం

"ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" సందర్భంగా)

**మెదడు చురుకుగా పని చేయడానికి శారీరక ఆరోగ్యమే పునాది. శారీరక ఆరోగ్య సిద్ధికి ఏకైక మార్గం మైదాన క్రీడలు లేదా అథ్లెటిక్స్ క్రీడలు మాత్రమే అని తెలుసుకోవాలి. అందువల్లనే "సౌండ్ మైండ్ ఇన్ సౌండ్ బాడీ" అనే నినాదం వింటున్నాం. పాఠశాల స్థాయి నుండి విశ్వవిద్యా లయ స్థాయి వరకు విద్యార్థినీవిద్యార్థులు, యువత దృష్టిని క్రీడల వైపు ఆకర్షించడంతో పాటు అత్యున్నత ప్రతిభ కనబర్చిన అథ్లెట్లను సన్మానించడం, అథ్లెటిక్ పోటీలు నిర్యవిహించం, అవగాహన పర్చడం లాంటి కార్యక్రమాల నిర్వ హణకు ప్రతి ఏటా 07 మే రోజున "ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవం" నిర్వహించడం ఆనవా యితీగా మారింది. 1996లో ఇంటర్నేషనల్ అమాచూర్ అథ్లెటిక్ ఫెడరేషన్ ప్రారంభించిన ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా పిల్లలు, యువతను క్రీడామైదానాల వైపు ఆకర్షించడమే ప్రధాన ధ్యేయంగా నేటికీ కొనసాగుతున్నది.**

**అథ్లెటిక్స్ అందించే ప్రయోజనాలు**

చురుకైన మెదడుతో విద్యలో ఉన్నతి, మైదాన క్రీడలతో శారీరక ఆరోగ్యం కలుగుతుందని తెలుసుకొని నేటి పిల్లలు, యువత విద్య-అథ్లెటిక్స్‌ను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగితే పరిపూర్ణ వ్యక్తిత్వం కలిగిన రేపటి పౌరులుగా నిలబడతారు. అథ్లెటిక్స్ క్రీడల్లో పరుగు, నడక, ఎగరడం, దునకడం, విసరడం, ఈదడం ఆధారిత పలు క్రీడలు వస్తాయి. అథ్లెటిక్స్‌లో పాల్గొనే పిల్లలు, యువ క్రీడాకారులకు దేహదారుఢ్యం, శారీరక చురుకుదనం, శరీర అవయవాల సమన్వయం, జట్టు స్ఫూర్తి, టీమ్ స్పిరిట్, గెలుపోటములను సమానంగా తీసుకునే తత్వం, సోదరభావం, వ్యక్తిత్వ వికాసం, సామాజిక గుర్తింపు, సోషల్ స్కిల్స్, ఉద్యోగ ఉపాధుల కల్పన, ఆత్మవిశ్వాసం పెరగడం, ధైర్యంగా జీవితాన్ని విజయం వైపు నడవడం లాంటి అనేక ప్రయోజనాలు కలుగుతాయి. క్రీడలకు దేశ సరిహద్దులు, భాషాబేధాలు, జాతి మత లింగ వివక్షలు లాంటివి ఉండవు. అథ్లెటిక్స్ ఓ విశ్వ భాష. ఇవి సరిహద్దులను చెరిపేస్తాయి. అందరికీ ఏకం చేస్తాయి. ప్రపంచ శాంతికి ఊతం ఇస్తాయి. పోటీతత్వాన్ని పెంచుతాయి. నిజాయితీగా ప్రవర్తించడం, ఓటమిని నవ్వుతూ ఒప్పుకోవడం, రేపటి గెలుపుకు పట్టుదల పెంచుకోవడం క్రీడాకారులకే స్వంతం. క్రీడల ద్వారా క్రమశిక్షణ, పట్టుదల, విపరీత పరిస్థితులను తట్టుకునే సామర్థ్యం లాంటి అతి ముఖ్యమైన వ్యక్తిగత ఎదుగుదలకు సంబంధించిన ప్రయోజనాలు కలుగుతాయని తల్లితండ్రులు గమనించాలి.

**తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలకు వినతులు**

2025 ప్రపంచ అథ్లెటిక్స్ దినోత్సవ శుభవేళ తల్లితండ్రులు, విద్యాలయ యాజమాన్యాలు



కొన్ని కఠిన నిర్ణయాలను తీసుకొని అమలుకు నడుం బిగిద్దాం. నేటి అత్యాధునిక డిజిటల్ ఏఐ యుగపు పిల్లలు, యువత అంతా కలిసి ఐక్యతతో మార్కులు, ర్యాంకులు, వీడియో గేమ్స్, స్మార్ట్‌ఫోన్ మాధ్యమాల వెంట పరుగెత్తుతూనే ఉన్నారు. అమ్మనాన్నలతోనే మాట్లాడే కాసింత సమయం దొరకనంత బిజీగా ఉన్న పిల్లలకు మైదాన క్రీడల గూర్చి ఆలోచించే క్షణం తీరిక దొరకడం లేదు. ప్రేమగా అయ్యవ్వ వడ్డించిన భోజనాన్ని కడుపు నిండా తినడం, ఫ్యాన్ల కింద కాలం గడపడం, శారీరక కదలికలకు ఆస్కారం ఇవ్వకపోవడం, స్థూలకాయులుగా కుటుంబాలకు, దేశానికి భారం కావడం జరుగుతోంది. మన పిల్లలు మైదాన క్రీడల్లో పాల్గొనే విధంగా వారిని ప్రోత్సహిద్దాం. విద్యాలయాల్లో క్రీడా మైదానాలు పిల్లలతో కలకలలాడాలి. సరైన మైదానాలు లేని పాఠశాలలకు అనుమతులు ఇవ్వకూడదు. పాఠ్య ప్రణాళికలో క్రీడలకు ప్రాధాన్యం పెంచాలి. తూతూ మంత్రంగా కొన్ని యాజమాన్యాలు పిఈటిలను నియమించి చేతులు దులుపుకుంటూ, వారిని ఇతర విధులకు వాడుకోవడం ఆక్షేపణీయం.

ప్రపంచ అథ్లెటిక్స్ దినం వేదికగా క్రీడా పోటీలు, అథ్లెట్లను సన్మానించడం, మాలథాన్స్, ర్యాలీలు, ట్రాక్ అండ్ ఫీల్డ్ పోటీలు, అవగాహన కార్యక్రమాలు, సామాజిక మాధ్యమ ప్రచారాలు లాంటి పలు కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోంది. శరీర కదలికలే రేపటి ఆరోగ్య గుళికలు. క్రీడలకు దూరమైంతే బరువెక్కి దేశానికే భారం అవుతాం. కాలంతో పాటు వేగంగా కదులుదాం, అనుకున్న లక్ష్యాలను సునాయాసంగా ఛేదిద్దాం.

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

# మనసుకవి ఆచార్య ఆత్రేయ

## నేడు జయంతి సందర్భంగా నివాళి



**విజయవాడ:** ఆచార్య ఆత్రేయ తెలుగు వారికి సుపరిచతమైన సినీ కవి. ఆయన ఎన్నో అందమైన పాటలను, విరహగీతాలను రచించి మెప్పుపొందారు. ఆత్రేయుడు అంటే చంద్రుడు అని కూడా అర్థం. మబ్బుల చాటున చందమామ దోబూచులాడినట్లు ఆత్రేయ రాసిన కొన్ని సినిమా పాటల వెనుక ఆయన ఆంతర్యాన్ని, అనుభవాన్ని, అన్వేషణలు కలబోసి ఉంటాయి. సినిమా పాటల్లో తేలికైన పదాలతో ఎంత బరువైన భావాలనైనా పలికించిన ఆత్రేయను సినీ వేమన అనొచ్చు. అలాగే జీవితంలో ఎన్నో ఎత్తుపల్లాను చవిచూసిన ఆత్రేయను 'అపర శ్రీనాథుడు' అని కూడా అనొచ్చు. ఆత్రేయ తనకు ఎదురైన అనుభవాలను పాటల్లో పొదిగి, తన గుండె బరువును దించుకున్నట్లుగా కూడా కొందరు పెద్దలుచెబుతారు. మనసుకవిగా ముద్ర వేసుకున్న ఆచార్య ఆత్రేయ పూర్తి పేరు 'కిళాంబి వేంకట నరసింహాచార్యులు'. పేరులో ఆచార్యని, గోత్రంలోని ఆత్రేయను తీసుకొని 'ఆచార్య ఆత్రేయ' అని పెట్టుకున్నారాయన. 1921 మే 7, నెల్లూరు జిల్లా, సూళ్లూరుపేట మండలం, మంగళంపాడు గ్రామంలో సీతమ్మ, కృష్ణమాచార్యులకు జన్మించారు.భక్తిరస ప్రధానంగానూ ఆత్రేయ కలం అద్భుతాలు సృష్టిం చింది. శేషశైలావాస శ్రీవెంకటేశా అంటూ ఆయన శ్రీనివాసుడికి జోలపాడిన విధం మరిచిపోలేనిది. శ్రీ వెంకటేశ్వర మహత్యం చిత్రంలోని ఈ పాట అప్పటికీ ఇప్పటికీ ఎప్పటికీ.. విన్న వెంటనే శ్రీవారి చెంతకు పట్టుకెళ్లిపోతుంది. మనసు గతి ఇంతే మనిషి బతుకు ఇంతే మనసున్న మనిషికీ సుఖము లేదంతే అంటూ ఆయన కలం నుంచి ఎన్నో ఆణిముత్యాలు జాలువారాయి. తక్కువ మాటలతో ఎక్కువ భావాలను పలికించడంలో ఆత్రేయ దిట్ట. ఆయన పాటలు తెలుగు సినిమాను కొత్త పుంతలు తొక్కించాయి.

ప్రేక్షకుడ్ని సినిమాలో మమేకమయ్యేలా చేయడంలో ఆయనకాయనే సాటి. 1989, సెప్టంబర్ 13.. ఎందరో సినీ అభిమాను లను విషాదంలో ముంచుతూ ఈ లోకాన్ని విడిచివెళ్లారు ఆత్రేయ. మనసుతో ఆయ న పలికించిన భావాలకు ఆచార్యత్వం వహించారు. కనుకనే ఆచార్య ఆత్రేయ అయ్యారు. ఆయన కలం మూగపోయినా పాటలు ఆగవు. ఆపాటలు ఆగినా అందులోని రాగా లకు అంతం లేదు. వాటిలో పలికిం చిన భావాలకు మరణం లేదు. ఆత్రేయ ఆగని మనోభావాల ఉధృతికి చెరగని ముద్రలాంటి వారు. ఇందులో అనుమానం లేదు.

# ఎండాకాలం తాతీల్

తాతీల్‌లలో అమ్మగారింట్లో
గడిపిన బాల్యం మరువలేనిది... మళ్ళీ రానిది
వాళ్లకు తెలిసినన్ని ఇకమతులు ఇప్పటికి మనకు తెల్వయి
వాళ్ల పలికే శాత్రాలు తర్వాయిబట్టి ఒకటి తర్వాత ఒకటి
ఒడవకుండా శాంతాడు లెక్క వస్తనే ఉంటాయి
అజా కాకముందే ఎగిలి వారంగనే లేవాలె
అని నేర్పిన ఆరోగ్య సూత్రాలు
కష్టం చేసి బతకాలె బిడ్డా
దొడ్డు బట్టదోసెడు అంబలి కోసమే చేసేదంతా
అని చెప్పిన నీతి సూత్రాలు ఎప్పటికి ఆచరణీయాలు
గడ్డికోసి దుడ్డేకేసి బర్రెకు కుడితికి పెట్టి
చంటి పిల్లలా చూసుకొని సున్నితత్వాన్ని బోధించి
ప్రేమ నేర్పిన ప్రేమ పంచిన పెద్దమనుషులు
మూడురాళ్ల పొయ్యి మీద వంట మొత్కాకుల ఇస్తార్లు
ఇంక ముత్తేమంత తిను బిడ్డ అన్న ప్రేమ ఏడ దొరికాల్నే అవ్వ
మంచినీళ్ల బాయికాడ మంచినీళ్లు ఎత్తుకొచ్చి
కలుషితం కాని నీళ్లు తాపిన కల్మషం లేని మంచి మనసులు
బుర్రకాయతో ఈతకు దింపి భయం పోగొట్టిన ధైర్యశాలులు
నెత్తిన రుమాలు చుట్టుకొని కిర్రు చెప్పులు వేసుకొని
కాలుకు ముల్లు నాటకుండా భుజాన ఎత్తుకొని
బోడగుట్ట చెరువుకట్ట మీదికెల్లి సావటి దాకా సవారు చేసినం
ఏడ దొరుకుతది తాత అంతకు మించిన సింహాసనం
ఎంత అలసినా మొగురానికి ఒరిగి పగటి నిదుర పనికి చేటు
అని పిట్ట కునుకు తీసిన నాడు సమయం విలువ తెలిసింది
పొద్దు కూకంగానే బుక్కెడు తిని నులక మంచం వేసుకొని
మొగలు వైపు చూస్తు ఆడుకుంట పాడుకుంట
పొడుపు కథలు విప్పి చెప్పి జీవన నైపుణ్యాలు నార్పెటోళ్ళు
తాటి ముంజలు తెచ్చి పలంచే మీద పెట్టి
ఈత పండ్లుతెచ్చి తనాబిల దాచి
మామిడి పండ్లు తెచ్చి అర్రల మాగేశి
దాచి దాచి ఇచ్చిన ప్రేమ ఇప్పుడు ఏడ దొరుకుతది తాత
గోటీలు గిల్లిదండ అష్టాచెమ్మా పచ్చీసలు
తాటిముంజ కాయల బండ్లు ఇచ్చిన ఆనందం
సొప్పతో ఫంక చేసి ఉరికిన రోజులు
ఇపుడు విమానాలు కూడా ఇయ్యయి
పాతాళ్ల గరిగెతో దేవినట్టు ప్రతి ఎండాకాలం తాతీల్లల్ల
అమ్మగారిల్లె యాదికస్తది
అమ్మమ్మ తాతనే గుర్తుకస్తరు .

(తాతీల్ అనే ఉర్దూ పదానికి అర్థం సెలవులు)



బొల్లం బాలకృష్ణ,
కరీంనగర్,9989735216

# సుప్రీంకోర్టు న్యాయమూర్తుల ఆస్తులు వెల్లడి

## అత్యంత ధనవంతుడిగా ముందున్న జస్టిస్ విశ్వనాథన్



న్యూఢిల్లీ,మే6(ఆర్‌ఎన్‌ఎ): సుప్రీం కోర్టు న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. ఈ మేరకు వెబ్‌సైట్‌లో తమ ఆస్తుల వివరాలను పొందుపరిచారు. రాజకీయనాయకులు ముఖ్యంగా ఎన్నికైన ప్రజాప్రతినిధులు చేయలేని పనిని వారు చేసి ఆదర్శంగా నిలిచారు. ఏప్రిల్ 1న జరిగిన సుప్రీంకోర్టు జడ్జెస్ ఫుల్ కోర్టు మీటింగ్‌లో ఆస్తుల వివరాలు వెల్లడించాలని నిర్ణయించారు. ఈ నిర్ణయం మేరకు సుప్రీంకోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో న్యాయమూర్తులు తమ ఆస్తుల వివరాలను వెల్లడించారు. సుప్రీం కోర్టులో మొత్తం 33 మంది న్యాయమూర్తులకు గాను 21 మంది జడ్జిలు తమ ఆస్తుల వివరాలను వెబ్‌సైట్‌లో ఉంచారు. ఈ క్రమంలో న్యాయమూర్తుల్లో అత్యంత ధనిక న్యాయమూర్తి జస్టిస్ కె.వి విశ్వనాథన్ అని లెక్కలు చెబుతున్నాయి. ఆయన తన ఆస్తుల వివరాలను సుప్రీం కోర్టు అధికారిక వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. ఇంతకీ జస్టిస్ కెవి విశ్వనాథన్ ఆస్తులు ఎంత.. అలాగే మిగిలిన జస్టిస్‌ల ఆస్తుల వివరాలను ఇప్పుడు తెలుసుకుందాం. సుప్రీం కోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ కె వి విశ్వనాథన్ సూపర్ రిచ్ అని తేలింది. సుదీర్ఘ కాలం న్యాయవాదిగా పనిచేసి అనంతరం సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా జస్టిస్ విశ్వనాథన్ నియమితులయ్యారు. రూ.120 కోట్ల రూపాయలు పెట్టు-బడులు పెట్టడంతో పాటు గత పది ఏళ్లుగా రూ.91 కోట్ల రూపాయలు ఆదాయపన్ను చెల్లించారు జస్టిస్. సుప్రీంకోర్టులోని మొత్తం 33 మంది న్యాయమూర్తుల్లో నిన్న (సోమవారం) అర్ధరాత్రికి సుప్రీంకోర్టు వెబ్‌సైట్స్‌లో 21 మంది న్యాయమూర్తులు తమ తమ ఆస్తుల వివరాల వెల్లడించారు. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ కన్నాకు బ్యాంక్ అకౌంట్లో రూ.55.75 లక్షల ఫిక్స్డ్ డిపాజిట్స్ , పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్‌లో రూ. 1.06 కోట్లు- ఉన్నాయి. సౌత్ ఢిల్లీలో టూ బెడ్ రూమ్ డీడీఏ ఫ్లాట్‌తో పాటు- కామన్వెల్త్ గేమ్స్ విలేజ్‌లో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్ సంజీవ్ కన్నాకు ఉంది. కూతురితో కలిసి మరో ఫోర్ బెడ్ రూమ్ ఫ్లాట్లో 56శాతం వాటాదారుడుగా సంజీవ్ కన్నా ఉన్నారు.

తదుపరి సీజేఐ కానున్న జస్టిస్ గవాయ్‌కు బ్యాంక్ అకౌంట్లో రూ.19.63 లక్షలు, పీపీఎఫ్ అకౌంట్‌లో రూ.6.59 లక్షలు ఉన్నాయి. జస్టిస్ గవాయ్‌కు అమరావతి నాగపూర్‌లో వారసత్వంగా వచ్చిన వ్యవసాయ భూములు కూడా ఉన్నాయి. మహారాష్ట్రలోని అమరావతిలో వారసత్వంగా వచ్చిన ఇల్లుతో పాటు- ముంబై, ఢిల్లీలో రెసిడెన్షియల్ అపార్ట్‌మెంట్స్ ఉన్నాయి. అలాగే జస్టిస్ ఓకాకు పీపీఎఫ్‌లో రూ.92.35 లక్షలు, ఫిక్స్ డిపాజిట్ల రూపంలో రూ.21.76 లక్షలు ఉన్నాయి. జస్టిస్ ఓకాకు మారుతి బలేనో కారు ఉండగా దానిపై రూ.5.1 లక్షల రుణం ఉంది.

# సిబిఐ చీఫ్‌గా ప్రవీణ్ సూద్ కొనసాగింపు

## మరో ఏడాది పదవీకాలం పొడిగింపు



**న్యూఢిల్లీ:** కేంద్ర దర్యాప్తు సంస్థ సీబీఐ చీఫ్‌గా ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ మరో ఏడాదిపాటు కొనసాగనున్నారు. ఈ మేరకు కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఆయన పదవీకాలం మరో ఏడాది పొడిగించారు. ఈ మేరకు డిఓపిటి త్వరలో ఉత్తర్వులు ఇవ్వనుంది. ఈనెల 25తో ప్రవీణ్ సూద్ రెండేళ్ల పదవీకాలం ముగియనుంది. ఈ క్రమంలో ఆయన పదవీ కాలం మరో ఏడాది పొడిగిస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది.

2023, మే 25న సీబీఐ డైరెక్టర్‌గా ప్రవీణ్ సూద్ నియమితులయ్యారు. కాగా నూతన డైరెక్టర్ నియామకంపై సెలెక్ట్ కమిటీ-సమావేశంలో ఏకాభిప్రాయం కుదరలేదు. నూతన సీబీఐ డైరెక్టర్ నియామకం కోసం సోమవారం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ సంజీవ్ ఖన్నాలతో కుడిన సెలెక్ట్ కమిటీ సమావేశమైంది.

తదుపరి డైరెక్టర్ కోసం పలువురు పేర్లతో డిఓపిటి జాబితాను రూపొందిం చింది. ప్రతిపాదిత అధికారుల పేర్లపై సెలెక్ట్ కమిటీలో చర్చ జరిగింది. ఏకాభిప్రాయం కుదరకపోవడంతో ప్రస్తుత డైరెక్టర్ ప్రవీణ్ సూద్ పదవీ కాలాన్ని మరో సంవత్సరం పొడిగించాలని కేంద్రం నిర్ణయం తీసుకుంది.

లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ సోమవారం ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. సౌత్ బ్లాక్‌లోని ప్రధాని కార్యాలయంలో ఈ సమావేశం జరిగింది. పహల్గాం దుర్ఘటన అనంతరం తలెత్తిన పరిస్థితులు, సైన్యం సన్నద్ధతపై రాహుల్‌తో అభిప్రాయాలు పంచుకున్నట్టు సమాచారం. ఈ సందర్భంగా రక్షణ శాఖ కార్యదర్శి రాజేష్ కుమార్ సింగ్, సీనియర్ అధికారులు కూడా పాల్గొన్నారు. నిజానికి ఈ సమావేశం సీబీఐ తదుపరి చీఫ్ ఎంపిక కోసం జరిగింది. సీబీఐ చీఫ్‌ను ప్రధాని, ప్రతిపక్ష నేత, ప్రధాన న్యాయమూర్తులతో కూడిన కమిటీ- ఎంపిక చేయాల్సి ఉంది. దాంతో రాహుల్‌తో పాటు-సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా కూడా ప్రధాని కార్యాల యానికి వచ్చారు.

ప్రస్తుత సీబీఐ చీఫ్ ప్రవీణ్ సూద్ ఈ నెలలో పదవీ విరమణ చేయాల్సి ఉంది. సీబీఐ డైరెక్టర్ పదవీకాలం సాధారణంగా రెండేళ్లు ఉంటుంది. అయితే, ప్రత్యేక పరిస్థితుల్లో దీనిని ఐదేళ్ల వరకు పొడిగించే వెసులుబాటు చట్టంలో ఉంది. కర్ణాటక కేడర్‌కు చెందిన 1986 బ్యాచ్ ఐపీఎస్ అధికారి అయిన ప్రవీణ్ సూద్, గతంలో ఆ రాష్ట్ర డీజీపీగా పనిచేశారు. సుబోధ్ కుమార్ జైస్వాల్ స్థానంలో ఆయన 2023 మే నెలలో సీబీఐ డైరెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు.

# కార్గో ఎయిర్‌పోర్టుతో విధ్వంసం


**• ఆందోళనకు దిగిన ప్రజాసంఘాలు**




**శ్రీకాకుళం, మే6(నినాదం న్యూస్):** పచ్చటి ఉద్దానంలో విధ్వంసకర ఎయిర్‌పోర్ట్ నిర్మాణాలను చేపట్టవద్దని రైతు, మహిళా, విద్యార్థి, యువజన ప్రజా సంఘాలు డిమాండ్ చేశారు. రాంపురం, భేతాళపురం, చీపురుపల్లి పంచాయతీలోని గ్రామాల రైతులకు సంఘీభావాన్ని ప్రకటించారు. గ్రామాలను పర్యటించి ఆందోళనలో ఉన్న బాధిత ప్రజలకు మద్దతును తెలిపారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి చపర వెంకట రమణ, సీపీఎం కార్యదర్శి డి.గోవిందు, సీపీఐ ఎమ్మెల్ న్యూ డిమాక్రసీ జిల్లా కార్యదర్శి తాండ్ర ప్రకాశ్, ఉపకార్యదర్శి వంకల మాధవ రావు, వంశధార సాధన కమిటీ-సభ్యులు కొర్ల హేమారావు , నల్ల అడ్డి మాస్టర్, జీడీ రైతాంగ జిల్లా కన్వీనర్ తెప్పల అజయ్, పిడిఎస్ యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎమ్ వినోద్ మాట్లాడుతూ ఏ అభివృద్ధి పనులను చేపట్టినా ప్రజలకు ప్రయోజనం, వారి ఆమోదం పరిగణనలోకి తీసుకుని పాలకులు ఆలోచన చేయాలని, ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఎయిర్ పోర్టు నిర్మాణాన్ని చేపట్టడం సరికాదని ప్రజలు తమ నిరసనలు తెలుపుతున్న వాస్తవాన్ని ప్రభుత్వం గమనించాలని వారు కోరారు. మందస మండలం రాంపురం, గంగువాడ గ్రామాలలో కార్గో ఎయిర్ పోర్ట్ వ్యతిరేక పోరాట కమిటీ- అధ్యక్షుడు కొమర వాసు పిలుపు మేరకు అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా అధ్యక్షుడు సోర్ర రామారావు, ప్రజా కళ మండలి జిల్లా అధ్యక్షుడు రాపాక చిరంజీవి, రంగం కళాకారులు కొనారి సూధన్ ఆధ్వర్యంలో కళజాతర కార్యక్రమం నిర్వహించి బాధిత రైతులకు బాసటగా నిలిచారు. శ్రీకాకుళం జిల్లాలోని పలాస అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని మందస, వజ్రపుకొత్తూరు మండలాల సముద్రతీర ప్రాంతాలలోని సుమారు 13 గ్రామాల ప్రజల భూభాగంలో గ్రీన్‌ఫీల్డ్ కార్గో ఎయిర్ పోర్టు నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న చర్యలను నిలుపుదల చేయాలని వారు కోరారు. మందస, వజ్రపుకొత్తూరు మండలాల పరిధిలోని సముద్ర తీరంలోని ఈ ప్రాంతంలో ఎయిర్పోర్ట్ నిర్మాణానికి అవసరమైన స్థలాలను ఎంపిక చేసి సుమారు 14 వందల ఎకరాల ప్రజల జీవనాధార భూముల్ని ప్రజల నుంచి కొనుగోలు చేసే యత్నాలకు పూనుకుంటు-న్నారనే సమాచారాన్ని తెలుసుకున్న ప్రజలు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో ప్రజల ఆమోదం లేకుండా ఈ కార్గో ఎయిర్ పోర్ట్ నిర్మాణ చర్యలను చేపట్టడం సరైందికాదని వారు విమర్శించారు. ఉద్దానంలోని రైతులు, ప్రజలు తమ జీవనాధారాన్ని ధ్వంసం చేసే ఈ ఎయిర్పోర్ట్ నిర్మాణం వద్దని వ్యతిరేకిస్తూ పోరాట బాటను పట్టారని తెలిపారు. ప్రజల భూములకు నష్టపరిహారాన్ని లెక్కించడానికి బదులు ప్రజల జీవనాధారాన్ని ధ్వంసం చేస్తున్నామనే స్పృహతో ప్రభుత్వం వ్యవహరించాలని సూచన చేశారు. ప్రజల ఆమోదంలేని ఇటు-వంటి నిర్మాణాలను ప్రభుత్వం ఇక్కడ ఏర్పాటుకు ప్రయత్నాలను మానుకోవాలని వారు డిమాండ్ చేశారు. ప్రజాందోళన ఉధృతం కాకముందే ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ఇప్పటికే సంబంధిత గ్రామాల ప్రజలు ఉద్యమబాట పట్టిన వైనాన్ని గమనించే ప్రజా సంఘాలుగా మేము వచ్చామని వారన్నారు. వెంటనే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని రైతులకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బాధిత రైతు నాయకులు జోగి అప్పారావు, చిత్త.గున్నయ్య, ఎన్.పరుశురాం, మర్ల. సంతోష్, డా.వై.యస్.ఆర్. ఉద్యానవన యూనివర్సిటీ బోర్డు మెంబెర్ బత్తిని లక్ష్మణ్, గుంటు.లోకనాథం, గుంటు రామస్వామి, జోగి రాజు, ఎల్.నారాయణతో పాటు పెద్ద ఎత్తున గ్రామాల రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లాలో మరోమారు ప్రకంపనలు

**• భయాందోళలకు గురైన ప్రజలు**



**ఒంగోలు, మే6(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో మరోసారి భూప్రకంపలను ఆందోళనకు గురిచేస్తున్నాయి.. జిల్లాలోని పలుచోట్ల ఈ రోజు స్వల్పంగా భూమి కంపించింది.. పొదిలి, దర్శి, కురిచేడు, ముండ్లమూరు మండలాల్లో సెకను పాటు-స్వల్పంగా భూమి కంపించినట్టు స్థానికులు చెబుతున్నారు. భూప్రకంపన సమయంలో పెద్ద శబ్దాలు వచ్చినట్టుగా తెలుస్తోంది.. పెద్ద శబ్దాలతో భూమి కంపించటంతో భయాందోళనకు గురైన ప్రజలు.. ఇళ్ల నుంచి బయటకు పరుగులు తీశారు.. సోమవారం రోజు తెలంగాణలోని కొన్ని జిల్లాల్లో స్వల్ప భూప్రకంపనలు సంభవించిన విషయం విదితమే.. కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, నిర్మల్, పెద్దపల్లి జిల్లాల్లో సోమవారం భూమి కంపించింది. ఈ పరిణామంతో ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు. ఇళ్లలోని వస్తువులు కదలడం, భూమి కొద్ది సెకన్ల పాటు కంపించడంతో ఏం జరుగుతుందో తెలియక భయంతో ఇళ్ల నుంచి బయటకు వచ్చేసినట్టు స్థానికులు వెల్లడించారు.. అయితే, కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ప్రకంపనల ప్రభావం కాస్త తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తోంది.. చొప్పదండి, గంగాధర, రామడుగు మండలాల్లో భూమి కొన్ని క్షణాల పాటు- కంపించినట్లు స్థానికులు వెల్లడించారు.. కాగా, ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాల్లో భూప్రకంపనలు ఆందోళన కలిగించాయి.

## అదుపుతప్పి బోల్తాపడ్డ ఆటో

**• పలువురు కూలీలకు గాయాలు**

**పార్వతీపురం, మే6(నినాదం న్యూస్):** దినసరి కూలీలతో వెళుతున్న ఆటో అదుపుతప్పి బోల్తాపడటంతో పలువురు కూలీలకు గాయాలయ్యాయి. ఈఘటన మంగళవారం మన్యం జిల్లా పార్వతీపురం రూరల్‌లో జరిగింది. మండలంలోని పెద్దమరికి గ్రామం నుంచి కారాడవలస వెళుతున్న ఆటో మార్గమధ్యంలోని కృష్ణపల్లి గ్రామ శివారు మలుపు వద్ద అదుపుతప్పి పంట పొలాల్లో బోల్తా పడింది. ఈ ఘటనలో ఆటో నుజ్జునుజ్జయింది. ఎప్పటిలాగానే పెద్దమరికి దినసరి కూలీలు సిమెంట్ పని నిమిత్తం కారడవలసకు ఆటోలో వెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను 108 సహాయంతో పార్వతీపురం ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఒకరి కుడి కాలికి తీవ్రంగా గాయాలైనట్లు-తెలుస్తుంది. సంఘటనపై రూరల్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అథ్లెట్స్‌కు స్పోర్ట్స్ యూనిఫామ్ అందజేత



**విజయనగరం, మే6(నినాదం న్యూస్):** ది గోల్డెన్ హెరిటేజ్ విజయనగరం చారిటబుల్ ఫౌండేషన్ తరపున ప్రతినెల చేసే దాతృత్వ కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం 20 మంది జాతీయ అథ్లెటిక్స్ క్రీడాకారులకు స్పోర్ట్స్ యూనిఫాం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి సంస్థ అధ్యక్షురాలు రాధిక మంగిపుడి, ప్రధాని కార్యదర్శి సూర్యలక్ష్మి, ఉపాధ్యక్షులు కేఆర్ కే రాజు, సహాయ కార్యదర్శి హరిగోపాల్, కోశాధికారి రవికుమార్, కార్యవర్గ సభ్యులు సుధా నాయక్, చంద్రశేఖర రావు, మల్లి , గుగ్గిలం రామారావు ,సుభద్ర దేవి తదితరులు పాల్గొన్నారు వీరితో పాటు-గా విజయనగరం జిల్లా అథ్లెటిక్ సంఘ సభ్యులు పి .లీలా కృష్ణ, జి .శ్రీకాంత్ వి .ఆనంద్ కిషోర్ మరియు కోచస్ పి .సతీష్ , పి. శివ పాల్గొన్నారు మరిన్ని రాష్ట్రస్థాయి జాతీయస్థాయి పోటీ-ల్లో పాల్గొని విజేతలుగా నిలిచి పథకాలు సాధించాలని సభ్యులందరూ కూడా పిల్లల్ని ప్రోత్సహించి అభినందనలు తెలిపారు.

## టిడిపి సీనియర్ నేత పాలకొండరాయుడు కన్నుమూత

**• ఎంపిగా, ఎమ్మెల్యేగా ప్రజల్లో సుస్థిరస్థానం**

**• రాయుడు మృతికి మంత్రుల సంతాపం**



**అన్నమయ్య, మే6(నినాదం న్యూస్):** అన్నమయ్య జిల్లా రాయచోటిలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మాజీ ఎంపీ, మాజీ ఎమ్మెల్యే సుగవాసి పాలకొండరాయుడు కన్నుమూశారు.. 80 ఏళ్ల పాలకొండరాయుడు.. అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ప్రాణాలు విడిచారు.. రెండు రోజుల క్రితం అనారోగ్యపాలైన సుగవాసి పాలకొండరాయుడును బెంగుళూరులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించారు. అయితే, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం తెల్లవారుజామున 3 గంటల సమయంలో తుదిశ్వాస విడిచారు.. ఒకసారి రాజంపేట ఎంపీగా, నాలుగుసార్లు రాయచోటి ఎమ్మెల్యేగా గెలుపొందిన సుగవాసి పాలకొండరాయుడు.. రాజకీయాలలో తనకంటూ ఓ స్థానం దక్కించుకున్నారు.. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఎంపీ, ఎమ్మెల్యే గా పనిచేశారు.. పాలకొండరాయుడు మృతి విషయం తెలుసుకుని టీడీపీ శ్రేణుల, ఆయన అభిమానులు దిగ్భ్రాంతికి గురయ్యారు. దీంతో, రాయచోటి నియోజకవర్గంలో విషాదఛాయలు అలుముకున్నాయి.. మరోవైపు, సుగవాసి పాలకొండరాయుడు మృతి పట్ల మంత్రులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్ధన్ రెడ్డి సంతాపం వ్యక్తం చేశారు.. పాలకొండ రాయుడు మరణం పై తీవ్ర దిగ్భ్రాం÷-రతి వ్యక్తం చేసిన మంత్రులు... పాలకొండ రాయుడు మృతి ఆయన కుటుంబానికి, రాయచోటి నియోజకవర్గ ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు తీరని లోటని పేర్కొన్నారు.. రాయచోటి ఎమ్మెల్యేగా నాలుగు సార్లు, రాజంపేట ఎంపీగా ఒకసారి గెలిచిన పాలకొండ రాయుడుకు రాయచోటి ప్రజలతో విడదీయలేని అనుబంధం ఉందన్నారు.. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, దేవుని ప్రార్ధిస్తున్నట్లు- రాంప్రసాద్ రెడ్డి, బీసీ జనార్దన్ రెడ్డి తెలిపారు.

# దేవాలయాల్లో వరుస ఘటనలు




ఇటీవల విశాఖపట్నం జిల్లాలోని సింహాచలం వరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అపశ్రుతి చోటు-చేసుకున్న విషయం తెలిసిందే. ఈదురుగాలులు, భారీ వర్షం కారణంగా రూ.300 టికెట్ క్యూలైన్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ సమీపంలోని సిమెంట్ గోడ కూలిపోయింది. ఈ దుర్ఘటనలో ఎనిమిది మంది భక్తులు మృతి చెందారు. ఆరుగురు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. దీనికి బాధ్యులు ఎవరన్న దానిపై ఐఏఎస్ అధికారి సురేష్ కుమార్ నేతృత్వంలో త్రిసభ్య కమిటీని ముఖ్యమంత్రి చంద్రబాబు నియమించారు. విచారించి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. దీంతో సింహాచలం ఘటనా స్థలంకు వెళ్లి పరిశీలించి త్రిసభ్య కమిటీ-.. మొత్తం 19 మందిని విచారించి ఈ ఘటనకు బాధ్యులెవరో తేల్చి.. మొత్తం ఆరు పేజీలతో నివేదికను ప్రభుత్వానికి సమర్పించింది. వెంటనే యాక్షన్‌లోకి దిగిన ప్రభుత్వం ఏడుగురు అధికారులపై సస్పెన్షన్ వేటు వేసింది.


# క్యూఆర్ కోడ్‌తో కొత్త రేషన్‌కార్డులు




దేశంలో ఎక్కడైనా రేషన్ తీసుకునేలా ఈ కార్డు వెసులుబాటు కల్పిస్తుంది. నెలరోజులపాటు ఈ రేషన్ కార్డు దరఖాస్తుల స్వీకరణ ఉంటుందని అన్నారు. గ్రామ, వార్డు సచివాలయాలకు వెళ్లి పౌరులు తమ వివరాలు తెలుసుకోవచ్చు. జూన్ నుంచే స్మార్ట్ కార్డులు జారీ అవుతాయి. ప్రస్తుతం 95 శాతం మేర ఈ కేవైసీ పూర్తి అయింది. ఈకేవైసీ పూర్తి అయిన వారు కొత్తగా దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదు. వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఈ నెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. అకాల వర్షంతో నష్టపోయిన రైతులందరికీ పంట నష్ట పరిహారం అందజేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఇప్పటి వరకు 1.50 కోట్ల మందికి దీపం పథకం ద్వారా లబ్ధి కలిగిందన్నారు. పాఠశాలలకు 25 కేజీల ఫైన్ క్వాలిటీ రైస్ ఈ ఏడాది నుంచి సరఫరా చేయబోతున్నామని వెల్లడించారు. రేషన్ కార్డులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వానికి సరెండర్ చేసేందుకు అవకాశం ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వేరే ప్రాంతానికి వలస వెళితే రేషన్ కార్డులను సరెండర్ చేయొచ్చని సూచించారు. ఇక, కొత్త రేషన్ కార్డులని స్మార్ట్ కార్డు తరహాలో ఇస్తున్నాం అని తేల్చి చెప్పారు. కొత్త డిజైన్ చేసి రేషన్ కార్డు ఇస్తున్నాం.. అని మనోహర్ పేర్కొన్నారు.అయితే, గ్రామ వార్డ్ సచివాలయంలో కొత్త రేషన్ కార్డు కోసం వివరాలు నమోదు చేసుకోవాలి అని పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల చెప్పారు. జూన్ లో అందరికి కొత్త రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. తడిసిన ధాన్యం ఖచ్చితంగా కొనుగోలు చేసేలా ఆదేశాలు ఇచ్చామని నాదెండ్ల మనోహర్ వెల్లడించారు.

# మెట్టు మార్గంలో మరిన్ని సౌకర్యాలు





**• టోకెన్లు ఇచ్చే కౌంటర్లు పెంచుతాం**

**• టిటిడి ఇవో శ్యామలరావు వెల్లడి**

**తిరుమల, మే6(నినాదం న్యూస్):** తిరుమల శ్రీవారి దర్శనార్థం కాలినడకన వచ్చే భక్తులకు శ్రీవారి మెట్టు మార్గంలో మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో జె. శ్యామలరావు తెలిపారు. కాలినడకన వెళ్లే మార్గంలో టోకెన్లు పొందేందుకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారనే విషయందృష్టికి వచ్చిన నేపథ్యంలో.. తితిదే అదనపు ఈవో సీహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మంతో కలిసి మంగళవారం కాలినడక మార్గంలో పరిస్థితిని పరిశీలించారు. అనంతరం ఈవో మాట్లాడుతూ.. శ్రీవారి మెట్టు మార్గంలో దర్శనానికి సంబంధించి టోకెన్లు పొందడానికి భక్తులు ఇబ్బందులు పడుతున్నారని, ఆటోవాలాల నుంచి సరైన సహకారం లేదనే విషయం బోర్డు దృష్టికి వచ్చిందన్నారు. తితిదే కల్పిస్తోన్న సౌకర్యాలను ఆటోవాలాలు తమ స్వప్రయోజనాలకు వాడుకుంటున్నారని, భక్తుల నుంచి విచ్చలవిడిగా ఛార్జీలు వసూలు చేస్తున్నట్లు- ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చూపించే దిశగా చర్యలు తీసుకుంటామని ఈవో తెలిపారు. శ్రీవారి మెట్టు- మార్గంలో భక్తులకు కల్పిస్తున్న సౌకర్యాలపై సమీక్షించి.. మరింత మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. తిరుపతి నుంచి శ్రీవారి మెట్టు మార్గం వరకు బస్సుల సంఖ్య పెంచడం, టోకెన్ల జారీ కౌంటర్లను పెంచే అంశాలను పరిశీలిస్తామన్నారు. భక్తుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని, అందుకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ఇదిలావుంటే తిరుమలలో బుధవారం తితిదే పాలకమండలి అత్యవసరంగా సమావేశం కానుంది. ఉదయం 11గంటలకు తితిదే ఛైర్మన్ బీఆర్ నాయుడు అధ్యక్షతన సమావేశం జరగనుంది. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించి బోర్డు తీర్మానాలు చేయనుంది.

## రోడ్డు ప్రమాదంలో ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారు

**• మంత్రి కొలుసు పార్థసారధి**



**ఏలూరు, మే6(నినాదం న్యూస్):** జాతీయ రహదారిపై ప్రమాదాల నియంత్రణకు వెంటనే అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆదేశించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్‌లోని గౌతమి సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం మంగళవారం జరిగింది. సమావేశంలో మంత్రి కొలుసు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలోని జాతీయ రహదారిపై ప్రమాదాల్లో ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. ఏలూరు జిల్లాను రహదారి ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రమాదాలను నియంత్రించేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలన్నారు. జాతీయ రహదారిపై అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన దాబా, హెూటల్, అనుమతి లేని ప్రదేశాల్లో భారీ వాహనాల పార్కింగ్, వాహనాలు అతివేగం, తదితర కారణాలతో ప్రమాదాలు సంభవిస్తున్నాయన్నారు. వీటిని నియంత్రించడం ద్వారా ప్రమాదాలను నివారించేలా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలన్నారు. హైవే పెట్రోలింగ్ నిరంతరం నిఘా ఉండాలన్నారు. కలపర్రు నుంచి గుండుగొలను వరకు జాతీయ రహదారిపై సర్వీస్ రోడ్లు లేని ప్రదేశాల్లో సర్వీస్ రోడ్లు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జాతీయ రహదారుల అధికారులను మంత్రి ఆదేశించారు. జాతీయ రహదారిలో ప్రమాదాలు ఎక్కువగా సంభవించే బ్లాక్ స్పాట్స్ ని గుర్తించి ప్రమాదాలను నివారించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఏలూరు ఎంపి పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో జాతీయ రహదారి పై ప్రమాదాల నివారణకు పలు ప్రతిపాదనలు కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించారన్నారు. సీతంపేట సమీపంలోని కొత్తగూడెం వద్ద, గుండుగొలను సమీపంలోని కొమిరెపల్లి వద్ద పాఠశాల విద్యార్థుల ఉపయోగార్థం ఫుట్ ఓవర్ బ్రిడ్జి లు మంజూరు చేయించినట్లు చెప్పారు. దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కలపర్రు నుండి గుండుగొలను వరకు గల జాతీయ రహదారిలో సర్వీస్ రోడ్డు లేవని, సర్వీస్ రోడ్లు ఏర్పాటు చేయాలని కోరారు. జాతీయ రహదారిపై నూజివీడుకి వెళ్లే సర్వీస్ రోడ్డుకు అప్రోచ్ రోడ్డు నిర్మించాలని, అక్కడ ఆర్టీసీ రిక్వెస్ట్ స్టాప్ ఏర్పాటు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కువగా ప్రమాదాలు సంభవించే 33 బ్లాక్ స్పాట్స్ ను గుర్తించామని, అక్కడ ప్రమాద హెచ్చరికను సోలార్ బ్లింకర్స్ ఏర్పాటు చేశామన్నారు. సమావేశంలో ఎమ్మెల్యే ఏలూరు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) , జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా రెవెన్యూ అధికారి వి. విశ్వేశ్వరరావు, రవాణా శాఖ ఉప కమిషనర్ కరీం తదితర అధికారులు పాల్గొన్నారు.

# సచివాలయంలో కలాం విగ్రహావిష్కరణ



**అమరావతి, మే6(నినాదం న్యూస్):** ఏపీ సచివాలయంలో మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం విగ్రహాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంగళవారం ఆవిష్కరించారు. వైబ్రాంట్స్ ఆఫ్ కలాం సంస్థ తయారు చేసిన విగ్రహాల్ని రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే. జూలై 27న అబ్దుల్ కలాం వర్ధంతి రోజున ఈ విగ్రహాలను ఉమ్మడి 13 జిల్లాల్లో ఆవిష్కరించేలా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లోమొత్తం 25 కలాం విగ్రహాలను ఆవిష్కరించాలని భావిస్తున్నామని ఈ సందర్భంగా వైబ్రాంట్స్ ఆఫ్ కలాం ప్రతినిధి విజయ్ తెలిపారు.సుప్రీం కోర్టు మార్గదర్శకాలకు అనుగుణంగా 20 అడుగుల అబ్దుల్ కలాం విగ్రహాలను ఏర్పాటు చేస్తామని తెలిపారు. యువతకు స్ఫూర్తిని ఇచ్చేలా ఈ విగ్రహాల ఏర్పాటు ఉంటుందని విజయ్ పేర్కొన్నారు.

# అటవీ భూములపై సమాధానం చెప్పండి

**• సజ్జలను డిమాండ్ చేసిన సోమిరెడ్డి**



**అమరావతి, మే6(నినాదం న్యూస్):** వైసీపీ ప్రభుత్వ హయాంలో సకల మంత్రిగా వ్యవహరించిన సజ్జల రామకృష్ణా రెడ్డిపై టీడీపీ సీనియర్ నేత, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఆనాడు అధికారం ఉందని ఎగిరిపడిన తాడేపల్లి క్లర్క్..ఇప్పుడు ఏ కలుగులో దాక్కున్నాడు అంటూ ఫైర్ అయ్యారు. గత ప్రభుత్వంలో ఐదేళ్లూ బ్లూ మీడియాను పార్టీ ఆఫీసుకు పిలిపించుకుని ఇంటర్వ్యూల మీద ఇంటర్వ్యూలు ఇచ్చిన సజ్జల నోరు నేడు ఎందుకు మూగబోయిందని ప్రశ్నించారు. నాడు చంద్రబాబు నాయుడుపైనా, నాటి ప్రతిపక్ష పార్టీల ప్రజా పోరాటాలపైనా నీతి మాలిన వ్యాఖ్యలు చేసిన సజ్జల రామకృష్ణారెడ్డి... 64 ఎకరాల అటవీ, ఎసైన్డ్ భూముల కబ్జాపై సమాజానికి సమాధానం చెప్పి తీరాలని డిమాండ్ చేశారు. అధికారం ఉన్నప్పుడు ఎగిరిపడిన ఆ తాడేపల్లి క్లర్క్.. తప్పులు, నేరాలు,ఘోరాలు చేశాడు కాబట్టే నేడు కలుగులో దాక్కున్నాడని అన్నారు. అటవీ భూములు మింగేసిన సజ్జలపై కూటమి ప్రభుత్వం చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు.

## ఎన్టీఆర్ బేబీ కిట్ల పథకం పునరుద్దరణ

**అమరావతి, మే6(నినాదం న్యూస్):** గత ప్రభుత్వ హయాంలో నిలిపివేసిన ఎన్టీఆర్ బేబీ కిట్ల పథకాన్ని ఎన్డీయే కూటమి ప్రభుత్వం పునరుద్ధరించింది. రూ. 1,410తో 11వస్తువులను బేబీ కిట్ ద్వారా పంపిణీ చేయనున్నది. రాష్ట్ర బడ్జెట్ నుంచి ఖర్చు చేయాలన్న ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆమోదం తెలిపారు. గతంలో ప్రజాదరణ పొందిన ఈ బేబీ కిట్ ల సరఫరా పథకాన్ని పునరుద్ధరించాలన్న ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అయితే, 2014-19 మధ్య అమలు చేసిన ఈ పథకాన్ని గత వైసీపీ ప్రభుత్వం రద్దు చేసింది. నవజాత శిశువుల ఆరోగ్యం కోసం 11 వస్తువులతో కూడిన బేబీ కిట్ ను అందజేస్తుంది. అయితే, దోమ తెరతో కూడిన బెడ్, వాటర్ ప్రూఫ్ కాట్ షీట్, బేబీ డ్రెస్, వాషబుల్ నేప్కిన్స్, టవల్, బేబీ పౌడర్, బేబీ షాంపూ, బేబీ ఆయిల్, బేబీ సోప్, సోప్ బాక్స్, బేబీ రాటిల్ టాయ్స్ ఈ బేబి కిట్ లో ఉండనున్నాయి. రాష్ట్రంలో సగానికి పైగా ప్రభుత్వ ఆస్పత్రుల్లోనే ప్రసవాలు జరుగుతున్నాయి. ఎన్డీయే కూటమి ప్రభుత్వ నిర్ణయంతో త్వరలోనే తల్లులకు ఎన్టీఆర్ బేబీ కిట్ల పంపిణీ జరగనుంది.

## ఎమ్మిగనూరు టెక్స్‌టైల్ పార్క్ అభివృద్ధికి కృషి

**• చేనేతలు అండగా బాబు సర్కార్**

**• మంత్రి సవిత**

**అమరావతి, మే6(నినాదం న్యూస్):** సీఎం చంద్రబాబు పాలన చేనేతలకు స్వర్ణయుగం లాంటింది మంత్రి సవిత తెలిపారు. 200ల యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.. ప్రతి నెలా చేనేత ఎగ్జిబిషన్ లు పెడుతున్నాం.. చేనేతలకు 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తున్నాం.. చేనేతలకు లేటెస్ట్ డిజైన్ సెంటర్లను ఏర్పాటు చేసి మొబైల్ షాప్స్ ను పెంచుతాం.. 90 శాతం సబ్సిడీతో ఫ్రేమ్స్, ఇతర పరికరాలను అందిస్తామని చెప్పుకొచ్చింది. ఈ నెలాఖరికి క్రిఫ్ట్ ఫండ్ ను ఏర్పాటు- చేస్తాం.. ఎమ్మిగనూరు టెక్స్‌టైల్స్ పార్క్ ను అభివృద్ధి చేసి రానున్న రోజుల్లో చంద్రబాబుతోనే ప్రారంభిస్తామని మంత్రి సవిత వెల్లడించింది. ఇక, రాష్ట్రంలో 1000 ఎకరాల ల్యాండ్ ఉంటే రిలయన్స్ 65 వేల కోట్ల రూపాయలతో సీబీజీ ప్లాంట్ పెట్టేందుకు సిద్ధంగా ఉందని మంత్రి సవిత తెలిపారు. ఏపీఐఐసీ ద్వారా 7 కోట్ల రూపాయలతో -టెక్స్‌టైల్ పార్క్‌ను మొదటి దశలో 20 ఎకరాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం అని తేల్చి చెప్పారు. ఈ పనులు 3 నెలల్లో పూర్తి చేస్తాం అన్నారు. అలాగే, 20 లక్షల ఉద్యోగలు ఇవ్వాలనే లక్ష్యంతోనే నియోజకవర్గాల్లో ఎంఎస్ఎంఈ పార్కులను పెడుతున్నామన్నారు.

# గ్రామంలో నీటిఎద్దడి..

**• మహిళల పాదయాత్ర**



**కళ్యాణదుర్గం, మే6(నినాదం న్యూస్):** కంబదూరు మండలం అండేపల్లి గ్రామంలో మంచినీటి సమస్యను పరిష్కరించాలని మహిళలు, గ్రామస్తులు మంగళవారం మండుటెండలో పాదయాత్ర చేపట్టారు. అండేపల్లి గ్రామం నుంచి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వరకు దాదాపు రెండు కిలోమీటర్ల మేర ఖాళీ బిందెలను చేత పట్టుకుని పాదయాత్ర చేపడుతూ మహిళలు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు రామాంజనేయులుతో కలిసి గ్రామస్తులు, మహిళలు ఎంపీడీవో కార్యాలయానికి తాళం వేశారు. సమయానికి అధికారులు కార్యాలయంలో లేకపోవడంతో నిరసన తెలుపుతూ రోడ్డుపై బైఠాయించారు. అనంతరం పలువురు మహిళలు మాట్లాడుతూ.. గత మూడు నెలల నుంచి గ్రామంలో నీటి ఎద్దడి ఉన్నప్పటికీ అధికారులు ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటి అవసరాల కోసం నీరు లేక వేసవి కాలంలో దొరికే అరకొర నీటితో నానా ఇబ్బందులు పడుతున్నామని తెలియజేశారు. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఏడాది అవుతున్నప్పటికీ నీటి సమస్యను పరిష్కరించే నాథుడే కరువయ్యారన్నారు. ఇదే విషయమై సర్పంచ్ పద్మావతమ్మను వివరణ అడగగా గ్రామంలో ఇప్పటికే మూడు బోర్లు వేయించామని అయితే వాటిలో నీరు లభ్యం కాలేదని తెలియజేశారు. ఎంపీపీ కూడా మాట్లాడుతూ నూతనంగా బోరు వేయించేందుకు ప్రతిపాదనలు పంపామని త్వరలో బోరు వేయిస్తామని చెప్పారు. ఉన్నత అధికారులు చొరవ తీసుకొని మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని మహిళలు మండల పరిషత్ అధికారులకు వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పారదర్శకంగా యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక

- ప్రతి విభాగంలో కేటాయించిన యూనిట్లలో 1: 2 నిష్పత్తిలో జాబితా అందించాలి
- కలెక్టరేట్ లో రాజీవ్ యువ వికాసంపై సమీక్షించిన కలెక్టర్



**.ఖమ్మం, మే06( నినాదం న్యూస్):** రాజీవ్ యువ వికాసం పథకం క్రింద లబ్ధిదారుల ఎంపిక పూర్తి పారదర్శకంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజీవ్ యువ వికాసంపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ప్రతి మండలంలో ఎస్సి, ఎస్టీ, బీసి, మైనారిటీ, ఈబీసీ వర్గాల క్రింద రాజీవ్ యువ వికాసం క్రింద ఎన్ని దరఖాస్తులు వచ్చాయి, ఎన్ని ధృవీకరణ చేశాం, అర్హుల ఎంపికకు తీసుకున్న చర్యల గురించి కలెక్టర్ మండలాల వారీగా అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం దరఖాస్తుల ధృవీకరణ 90 శాతం పైగా పూర్తయిందని అన్నారు. తుది లబ్ధిదారుల జాబితా ప్రతి విభాగంలో తయారు చేయాల్సి ఉంటుందని, బ్యాంకర్ల చేత లింకేజి రుణాలు మంజూరు చేసుకొని, జూన్ 2 నుంచి యూనిట్ల గ్రౌండింగ్ పై శ్రద్ధ పెట్టాల్సి ఉంటుందని అన్నారు. యువ వికాసం పథకం లబ్ధిదారుల జాబితా ఎంపిక పూర్తి పారదర్శకంగా జరగాలని, ఎటువంటి ఒత్తిడులకు తావు ఇవ్వడానికి వీలు లేదని, ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రాధాన్యత క్రమంలో న్యాయంగా ఉన్న అర్హుల జాబితాను ఎంపిక చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రతి మండలంలో వివిధ విభాగాలకు కేటాయించిన యూనిట్ల లక్ష్యం మేరకు 1:2 నిష్పత్తిలో లబ్ధిదారుల జాబితా తయారు చేయాలని అన్నారు. యువ వికాసం పథకం ద్వారా ప్రజల జీవితాల్లో మంచి మార్పు సాధ్యమవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని అధికారులు చిత్తశుద్ధితో పని చేయాలని అన్నారు. యువ వికాసం దరఖాస్తుదారులలో లబ్ధిదారుల ఎంపిక సమయంలో దివ్యాంగులకు, మహిళలకు, అతి పేదలకు మొదటి ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నాణ్యతతో కూడిన 1:2 నిష్పత్తి జాబితా త్వరితగతిన సమర్పించాలని, ప్రభుత్వం నుంచి బీసీ ఫెడరేషన్ లకు కేటాయింపు జరగకపోతే, మన జిల్లాలో ఉన్న జనాభా లెక్కల ఆధారంగా కేటాయింపు చేసి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డీవో సన్యాసయ్య, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, కల్లూరు ఆర్డీవో రాజేందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులం సీటు సాధించిన మైలారం పాఠశాల విద్యార్థులు

**-పాఠశాల ప్రధానోపాధ్యాయుడు జోగ రాంబాబు అభినందనలు**




**.ఆళ్లపల్లి మే 6 నినాదం న్యూస్ :** మండల కేంద్రంలోని మైలారం పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న నాలుగో తరగతి విద్యార్థులు మోకాళ్ళ శ్రీ వరుణ్, ఈసం అశ్విన్ బాబు చిన్నతనంలోనే గురుకులం సీటు సాధించడంతో విద్యార్థుల తల్లిదండ్రులు ప్రధానోపాధ్యాయుడు జోగ రాంబాబు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉన్నతమైన విద్యకు మార్గదర్శకమైన గురుకులం విద్యకు అడుగుపెట్టిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. వీరు విజ్ఞానంలో రాణించి జీవితంలోని శ్రేష్ట శిఖరాలు అధిరోహించాలని కోరారు. పట్టుదల, కృషి ఫలించి గురుకులం సీటు ఎంపిక కావడం పట్ల గర్వించదగ్గ విషయమని వారన్నారు.

## ప్రపంచ కార్మికుల దినోత్సవ వారోత్సవాలు

- ఉపాధి హామీ పనులు పరిశీలన
- వ్యాకాస కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు



**.ఖమ్మం,మే 06( నినాదం న్యూస్):** మండలం లోని మంచుకొండ గ్రామపంచాయతీలో ఉపాధి హామీ పర్యటన లో భాగంగా ప్రపంచ కార్మికుల దినోత్సవ వారోత్సవాలు జరుపుకున్నారు. గ్రామ దళిత నాయకులు ఆదాము జండాను ఆవిష్కరించారు. పర్యటన లో భాగంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ప్రతాపనేని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కార్మికులు గతంలో 18 గంటల ఉన్న పని దినాన్ని 8గంటల పని దినాన్ని విస్తృతంగా పోరాటం చేసి 10 వెల మంది ప్రాణాలు ఆశువులు బాారారన్నారు. కార్మికుల పోరాట రక్తంతో తడిసిన చొక్క యే ఈ ఎర్ర జెండా అని, ఆయన తెలియజేశారు. ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రతి కార్మికుడికి రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధి హామీలు పెండింగ్ బిల్లులు, కార్మికులకు పనిచేసే ప్రదేశంలో టెంటు నీటి సదుపాయం గడ్డపార పారలు అందుబాటులో ఉంచాలన్నారు. పనిచేస్తున్న కార్మికులకు ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్స్ నాయకురాలు మంగమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ రవి ఉపేందర్ కార్మికు లు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, సకాలంలో పూర్తి చేయాలి

- సిసి డ్రైన్స్, కల్వర్ట్ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల



**.ఖమ్మం, మే06( నినాదం న్యూస్):** అభివృద్ధి పనులు నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం నగరంలోని 46వ డివిజన్, జూబ్లీపురాలో 33.95 లక్షల మునిసిపల్ సాధారణ నిధులతో నిర్మించనున్న సిసి డ్రైన్స్, కల్వర్ట్ నిర్మాణ పనులకు మంత్రి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు మాట్లాడుతూ, నగరాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నట్లు తెలిపారు. నగరాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత అధికారులతో పాటు ప్రజలపై ఉందన్నారు. అభివృద్ధి పనులలో నాణ్యతా ప్రమాణాలు ప్రజాప్రతినిధులు నిరంతరం పరిశీలన చేయాలని, లోటుపాట్లు ఉంటే, కమిషనర్ దృష్టికి తేవాలని అన్నారు. నగరాన్ని సుందర, స్వచ్ఛ నగరంగా తీర్చిదిద్దుటకు అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, 46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు

- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ మండల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు ఒక గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లను గ్రౌండింగ్ చేసే ముందు సంబంధిత లబ్ధిదారులకు, మేస్త్రీ లకు మండల కేంద్రంలో మోడల్ ఇందిరమ్మ ఇళ్లను చూపించి, తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఇంటిని ఎలా నిర్మించుకోవాలో హౌజింగ్ శాఖకు

**.ఖమ్మం, మే 06( నినాదం న్యూస్):** నిబంధనల ప్రకారం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయింపు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో పైలెట్ గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల పనుల పురోగతి, ఇందిరమ్మ లబ్ధిదారుల ఎంపికపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్షించారు. పైలెట్ గ్రామాలలో 878 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే, 409 ఇండ్లు బేస్మెంట్ స్థాయి వరకు నిర్మించామని, 370 లబ్ధిదారులకు ప్రభుత్వం మొదటి విడత లక్ష రూపాయల ఆర్థిక సహాయం విడుదల చేసిందని అన్నారు. మిగిలిన గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ జరుగుతుందని అధికారులు వివరించారు. మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం, పైలెట్ ప్రాజెక్టు మంజూరు చేసిన ఇళ్ల పురోగతి, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపికపై కలెక్టర్ మండలాల వారీగా సమీక్షించి అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రత్యేకంగా కేటాయించిన అసిస్టెంట్ ఇంజనీర్ ద్వారా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. మండల కేంద్రాలలో జరుగుతున్న మోడల్ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతి వివరాలు ప్రతి వారం రిపోర్ట్ అందించాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం 4 విడతల్లో లబ్ధిదారులకు ఆర్థిక సహాయం అందిస్తుందని, మొదటి విడత పెట్టుబడి పెట్టలేని నిరుపేదలు ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని, పైలెట్ ప్రాజెక్టు లో దాదాపు 300 పైగా పేదలకు అందించామని అన్నారు. ఇంటి నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో చర్చించి త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని, డబ్బు సమస్య ఉంటే డ్వాక్రా ద్వారా రుణాలు అందించాలని అన్నారు. క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వివరాలను ఎప్పటికప్పుడు పంచాయతీ కార్యదర్శి ఫోటో తీసి అప్ లోడ్ చేస్తారని, వీటిని అసిస్టెంట్ ఇంజనీర్, డీ.ఈ. క్షేత్ర స్థాయిలో ధ్రువీకరణ చేస్తారని, జిల్లా కలెక్టర్ ఆమోదం తర్వాత ప్రభుత్వానికి వెళ్లి లబ్ధిదారులకు చెల్లింపులు జరుగుతాయని అన్నారు. వివాదాలకు తావు లేకుండా లబ్ధిదారుల జాబితా ఎంపిక చేయాలని, ఖమ్మం జిల్లాలో డబ్బులు లేని కారణంగా గ్రౌండ్ చేయకుండా ఎవరు వేచి చూసేందుకు వీలు లేదని కలెక్టర్ తెలిపారు. గ్రామాల వారీగా లబ్ధిదారులతో సమావేశం నిర్వహించి అవసరమైన వారికి డ్వాక్రా రుణాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. ఖమ్మం జిల్లాకు 14 వేల 763 ఇందిరమ్మ ఇళ్లను కేటాయిస్తే, 10 వేల 921 దరఖాస్తులు సర్వే చేసి 9 వేల 150 దరఖాస్తులకు అర్హత ఉందని తేలిందని తెలిపారు. తుది లబ్ధిదారుల జాబితా ర్యాండమ్ గా చెక్ చేసి అర్హులకు మాత్రమే జాబితాలో చోటు కల్పించారా లేదా గమనించి వివరాలు అందించాలని అన్నారు. ర్యాండమ్ చెక్ పూర్తి చేసుకున్న తర్వాత ఎంపిక చేసిన అర్హుల జాబితాను ఆమోదం తీసుకొని గ్రౌండ్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులకు మాత్రమే ఇళ్ల కేటాయింపు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, డిఆర్డిఓ సన్యాసయ్య, ఈఈ హౌసింగ్ బి. శ్రీనివాస్, డిఇఓ సత్యనారాయణ, మండల ప్రత్యేక అధికారులు, సంబంధిత జిల్లా అధికారులు, ఆర్డీఓ కల్లూరు రాంచందర్, ఎంపీడీఓలు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్ లు, పాల్గొన్నారు.

## 16న కార్పొరేషన్ కార్యాలయం ముట్టడిస్తాం




**.ఖమ్మం,మే 06( నినాదం న్యూస్):** ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ఉన్న స్థానిక సమస్యలు ముఖ్యంగా ఇళ్ల స్థలాల సమస్య, ఇందిరమ్మ ఇల్లు, ఆసరా పెన్షన్లు, రేషన్ కార్డులు, ఇతర స్థానిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మే 16 వ తారీఖున లబ్ధిదారులతో ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఎం ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రం తెలిపారు. 0మంగళవారం సిపిఐ(ఎం)ఖానాపురం హవేలి మండల జనరల్ బాడీ సమావేశం వద్దేపల్లి నరేంద్ర అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో విక్రమ్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఖమ్మం కార్పొరేషన్లో అధికారులకు, ప్రజాప్రతినిధులకు సమన్వయ లోపంతో అనేక సమస్యలు దీర్ఘకాలికంగా తిష్ట వేశాయని అన్నారు. చాలామంది పేదలు ఉపాధి కోసం ఖమ్మం పట్టణంలో నివాసం ఉంటూ అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ ఉపాధి దొరకక చాలే చాలు వేతనాలతో నెలల అద్దెలు చెల్లించలేక నానా అవస్థలు పడుతున్నారని వారందరికీ తక్షణమే ఖమ్మం పట్టణంలో ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, రేషన్ కార్డు లేని వారికి రేషన్ కార్డులు ఇవ్వాలని, అర్హులైన వితంతువులకు వికలాంగులకు వృద్ధులకు పెన్షన్లు మంజూరు చేయాలని అధికారులకు వ్యక్తిగత దరఖాస్తుల ద్వారా మే 16న విన్నవిస్తామని తెలిపారు. అలాగే ఖమ్మం పట్టణంలో ఉన్న దానికి సమస్యలు డ్రైనేజీల్లో రోడ్లు వంతెనలు నిర్మించాలని అందుకోసం అవసరమైన నిధులు కేటాయించాలని కార్పొరేషన్ అధికారుల పై ఒత్తిడి తీసుకొస్తామని తెలిపారు. హవేలీ మండల కార్యదర్శి దొంగల తిరుపతరావు మాట్లాడుతూ ఖానాపురం హవేలీ పరిధిలో స్మశాన వాటిక సమస్యలు, ఎన్ ఎస్ పీ కెనాల్ పై యుపిహెచ్ కాలనీ వద్ద టేకులపల్లి డబుల్ బెడ్రూమ్స్ వద్ద వంతెనలు, రోడ్ల సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించాలని డిమాండ్ చేశారు. మే 16న జరిగే కార్పొరేషన్ ముట్టడి కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని వ్యక్తిగత దరఖాస్తులు తీసుకుని ధర్నాకుహాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు పిన్నింటి రమ్య, డివిజన్ కమిటీ సభ్యులు పోతురాజు వెంకటి కత్తుల అమరావతి, గాలి వెంకటాద్రి, మండల కమిటీ సభ్యులు గాలి అంజయ్య, చారు ప్రసాద్, తాళ్లపూడి మంగమ్మ, సత్తెనపల్లి శ్రీను, తిప్పర్తి నరసింహారావు, జట్ల ఆనందరావు, గొర్రె ముచ్చు నాగేశ్వరరావు, సీనియర్ నాయకులు ధనియాకుల నాగేశ్వరరావు, మాచర్ల గోపాల్, వేదగిరి మురహరి, సత్యనారాయణ, వై వి నారాయణ రావు, పున్నారావు, సరస్వతి, విజయ, మురళి, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాస్యత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు

- పాఠశాలలో అధికంగా ఉన్న ఉపాధ్యాయులను ఇతర పాఠశాలలకు కేటాయించాలి
- విద్యార్థుల సంఖ్య పెంచేలా పకడ్బందీగా బడి బాట కార్యక్రమం నిర్వహించాలి
- కలెక్టరేట్ లో అడల్ట్ ఎడ్యుకేషన్, ఎడ్యుకేషన్ పై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ



**.ఖమ్మం, మే06( నినాదం న్యూస్ ):** అక్షరాస్యత పెంచేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. మంగళవారం స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో విద్య, వయోజన విద్య లపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ, నిరక్షరాస్యత తొలగించే దిశగా ప్రతి ఒక్కరికి చదవడం, రాయడం రావాలని కేంద్ర ప్రభుత్వం న్యూ ఇండియా లిటీరసి ప్రోగ్రాం ను ప్రవేశపెట్టిందని అన్నారు. జిల్లాలో 50 వేలకు పైగా ఉన్న నిరక్షరాస్యులకు ఉల్లాస్ కార్యక్రమం అమలుకు లక్ష్యంగా నిర్దేశించిందని అన్నారు. మండలంలో ఉల్లాస్ కార్యక్రమంపై రివ్యూ నిర్వహించి వాలంటీర్లను గుర్తించాలని, ప్రతి వాలంటీర్ 5 నిరక్షరాస్యులకు అక్షరాస్యత నేర్పించేలా కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలు, పంచాయతీ కార్యదర్శులకు మరోసారి లక్ష్యాన్ని నిర్దేశించి నిరక్షరాస్యుల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏ పాఠశాలలో ఎంత మంది ఉంటున్నారు, అవసరమైన సంఖ్యలో అందుబాటులో ఉన్నారా, లేదా పరిశీలించాలని, ఎక్కడా కూడా అనవసరంగా డిప్యూటేషన్ ఉండటానికి వీలు లేదని అన్నారు. మన సమాజంలో ఉపాధ్యాయ వృత్తి కంటే గొప్ప వృత్తి మరొకటి లేదని, ప్రతి ఒక్కరూ ఆ బాధ్యత దృష్టిలో ఉంచుకొని పని చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో నిర్ణిత క్యాడర్ కంటే అధికంగా స్టాఫ్ ఉన్నట్లు భవిష్యత్తులో తెలిస్తే సంబంధిత హెడ్ మాస్టర్ పై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. పాఠశాలలో అధికంగా ఉన్న డిప్యుటేషన్ లను రద్దు చేసి ఖాళీగా ఉన్న పాఠశాలలకు పంపాలని అదనపు కలెక్టర్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య ఆధారంగా స్కూల్ యూనిఫాం బట్ట వచ్చిందని, మహిళా సంఘాల ద్వారా ఏకరూప దుస్తులు కుట్టి పాఠశాలలకు వస్తుందని, వీటి నాణ్యతను ముందుగా పరిశీలించాలని అన్నారు. విద్యార్థులకు అవసరమైన మేర పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ వచ్చినవి అడిగి తెలుసుకున్నారు. జూన్ 2 వరకు ప్రతి విద్యార్థికి ఏక రూప దుస్తులు, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్ పంపిణీ చేయాలని, ఆ దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. బడి బాట కార్యక్రమం జిల్లాలో పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. గ్రామాలలో ఎంత మంది పిల్లలు ఉన్నారు, ఏ పాఠశాలలో చదువుతున్నారు, మన పాఠశాలలో చదివే విధంగా తీసుకోవాల్సిన చర్యలు, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు కృషి చేయాలని, బడి బాట కార్యక్రమం పక్కా కార్యాచరణ తయారు చేయాలని అన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను ఉపాధ్యాయులు కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను వివరించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. బడి బాట ప్రారంభానికి ముందు ప్రభుత్వ పాఠశాలల్లో సాధించిన విజయాల గురించి విస్తృతంగా ప్రచారం కల్పించాలని అన్నారు. మే 15 నాటికి ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ అప్ డేట్ చేయాలని, ఈ ప్రక్రియను జిల్లా విద్యాశాఖ అధికారి ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. పాఠశాలలో అందుబాటులో ఉన్న స్థలం ఆధారంగా కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ న్యూట్రి గార్డెన్ ఏర్పాటు ప్రణాళిక తయారు చేయాలని, అవసరమైన మొక్కలను నర్సరీ నుంచి తెచ్చుకోవాలని అన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఉల్లాసంగా గడిపేందుకు అవసరమైన క్రీడా సామాగ్రి పరికరాలను కొనుగోలు చేయాలని, దీనికి అవసరమైన గ్రాంట్ ను ప్రతి పాఠశాలకు అందించామని అన్నారు. త్రాగు నీటి సరఫరా సమస్యలు, అదనపు తరగతి గదుల అవసరాలు ఉన్న పాఠశాల వివరాల ప్రతిపాదనలు అందించాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి సత్యనారాయణ, పాఠశాలల హెడ్మాస్టర్లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు గొప్ప స్థాయికి ఎదిగి తోడ్పాటు అందించాలి

- ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించిన కలెక్టర్



**.ఖమ్మం, మే06( నినాదం న్యూస్):** విద్యార్థులు ఆధునిక టెక్నాలజీని అవగాహన చేసుకుని కష్టపడి చదివి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని, గొప్ప లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని వెనుకబడిన తరగతుల బాలుర, బాలికల కళాశాలల వసతి గృహములలో 2024-25 సంవత్సరములో ఇంటర్మీడియెట్ చదువుకొని ఉత్తమ ప్రతిభ కనబరిచి, రాష్ట్ర స్థాయి ర్యాంక్ లు సాధించిన విద్యార్థులను కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అభినందించారు. ఇంటర్ లో సి.హెచ్. త్రివిక్రమ్ 958/1000, కె. రేష్మ 957/1000 మార్కులు సాధించినందుకు, మెమెంటో తో పాటు ఒక్కొక్కరికీ పది వేల రూపాయిల చొప్పున ప్రోత్సాహకం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మనకు అందుబాటులో ఉన్న అవకాశాలను సమర్థవంతంగా ఉపయోగించుకుంటూ గొప్ప స్థాయికి చేరుకోవాలని అన్నారు. చిన్న వయస్సులోనే పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకోవాలని, ఒక్కో మెట్టు ఎక్కుతూ, నిర్దేశించుకున్న లక్ష్యాల సాధన దిశగా కృషి చేయాలని, ఉన్న అవకాశాలను వినియోగించుకుంటూ భవిష్యత్తులో మంచి శాస్త్రవేత్తలుగా, ఐఏఎస్, ఐపిఎస్ అధికారులు, క్రీడాకారులుగా, వివిధ రంగాలలో పెద్ద స్థాయికి చేరుకోవాలని సూచించారు. మనం ఎదిగే క్రమంలో అనేక మంది నిరుత్సాహపరుస్తారని, దొరికిన దానితో సంతృప్తి చెందమని సలహాలు అందిస్తారని, మనం నిర్దేశించుకున్న లక్ష్యం దిశగా ప్రణాళిక ప్రకారం క్రమపద్ధతిలో పనిచేస్తూ వెళ్లాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని విద్యార్థులతో కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, జిల్లా ఇంటర్మీడియెట్ అధికారి కె. రవిబాబు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మిడ్ వేస్ట్ క్వారీ తక్షణమే మూసివేయాలి

**-మంగళ తండా గ్రామ ప్రజలు నిరసన**



**.కోదాడ(రూరల్),మే 6 (నినాదం న్యూస్):** మిడ్ వేస్ట్ క్వారీ తక్షణమే మూసివేయాలనీ.... సూర్యాపేట జిల్లా కోదాడ మండలం మంగళ తండా గ్రామ ప్రజలు పేర్కొన్నారు. మంగళవారం మిడ్ వేస్ట్ క్వారీ ముందు టెంట్ వేసి గ్రామస్తులు భారీ సంఖ్యలో హాజరై తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... క్వారీ వల్ల గ్రామంలో భయం భయంగా బతుకుతున్నామని తెలిపారు. పెద్ద ఎత్తున పగలు రాత్రి తేడా లేకుండా బ్లాస్టింగ్లు చేస్తున్నరని దీంతో భయం గుప్పెట్లో ఉన్నామ న్నారు. బండరాలను పేల్చేందుకు పెద్దపెద్ద బరాలను వినియోగిసు _న్నారని, దీంతో చుట్టుపక్కల ఇండ్లు బీటల మారుతున్నాయని, వాటిలో వాడే కెమికల్స్ వల్ల భూగర్భ జలాల సైతం కలుషితమవు తున్నాయని తక్షణమే మిడ్ వేస్ట్ క్వారీ పై చర్యలు తీసుకోవాలని కోరారు. క్వారీకి సంబంధించిన టన్నులకొద్ది బరువు గల రాళ్లను తరలిస్తున్నారని దీంతో రహదారులు పూర్తిగా ధ్వంసం అవుతున్నాయి అని ఆరోపించారు. క్వారీలో లోతుగా తవ్వకాలు జరపడంతో భూగర్భ జలాలు సైతం ఇంకిపోయి పంట పొలాలు నీరు లేక ఎండిపోతు న్నాయి అన్నారు. ఇదే విషయమై స్థానిక మిడ్ వేస్ట్ కంపెనీ నిర్వా హకులకు దృష్టికి కూడా గ్రామస్తులు తీసుకు వెళితే వారు నిర్లక్ష్యపు సమాధానం చెబుతూ ఏం చేసుకుంటారో చేసుకోండి అంటూ సమాధానం చెప్పారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రజల పట్ల ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఈ క్వారీపై జిల్లా కలెక్టర్ స్పందించి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన క్వారీ నిర్వాహకులు గ్రామ ప్రజలు లేవనెత్తిన సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని కొంత సమయం ఇవ్వాలని కోరారు.


## ముందస్తు సానిటేషన్ చర్యలు చేపట్టండి

**- నగర మేయర్ గుండు సుధారాణి**



**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు సానిటేషన్ చర్యలు చేపట్టాలని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. నగర మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లో మంగళ వారం మేయర్ క్షేత్ర స్థాయి లో పర్యటించి సోమవారం కురిసిన అకాల వర్ష బీభత్సానికి రఘునాథ కాలనీ లో విరిగిన 3 కరెంట్ స్తంభాలను చెట్టును పరిశీలించి డి ఆర్ ఎఫ్ సిబ్బంది చే తొలగించబడుతున్న స్థంభాలు చెట్టును మేయర్ పరిశీలించి సమర్థవంతం గా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. అనంతరం డివిజన్ లో వెంకటేశ్వర స్వామి ఆలయ పక్క గల్లి పోతన రోడ్డు బీట్ బజార్ నవీన్ టాకీస్ గల్లి ప్రాంతాల్లో శానిటేషన్ తీరును పరిశీలించిన మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం సమీపిస్తున్న తరుణం లో ముందస్తు శానిటేషన్ చర్యల్లో భాగం గా శానిటేషన్ ను పక్కా గా నిర్వహించాలని డ్రైనేజీలను శుభ్రంగా ఉంచాలని వరద వంపుకు గురి కాకుండా లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించి నాలల డీసిల్టేషన్ ప్రారంభించుటకు ఇంజనీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ టెండర్ పిలిచి వెంటనే పనులను ప్రారంభించాలని, డస్ట్ బిన్లు ఏర్పాటు చేసుకునేలా చూస్తూ చెత్తను రోడ్ ల మీద డ్రైన్ లలో వేయకుండా చర్యలు చేపట్టాలని ప్రజారోగ్య విభాగానికి సంబంధించి వార్డు లలో చేపట్టబోయే సానిటేషన్ ప్లాన్ ను అమలు. చేయాలని 100% గార్బేజ్ చెత్త సేకరణ జరగాలన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి కృషి



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతి నిధి, మే 6 (నినాదం న్యూస్):** జిల్లాలోని గ్రంథా లయాల అభివృ ద్ధికి కృషి చేస్తా ననీ రాష్ట్ర గ్రంథా లయ చైర్మన్ రియాజ్ అన్నారు. మంగళ వారం సిర్పూరు ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబుతో కలిసి సిర్పూరు, కౌటాలలోని గ్రంథాలయాలను పరిశీలించారు. గ్రంథాలయాల పరిస్థితి అధ్వానంగా ఉందని వాటికి మరమ్మతులు చేపట్టి పాఠకులకు అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే హరీష్ బాబు విన్నపం మేరకు ప్రత్యేకంగా పరిశీలించడానికి జిల్లాకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. కుమురంభీం జిల్లా విద్యారంగంలో చాలా వెనుకబడి ఉందని గుర్తించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థుల అభ్యున్నతికి గ్రంథాలయాల ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. జిల్లాలో 8 గ్రంథాలయాలు అవసరం ఉండగా కేవలం జిల్లాకేంద్రం మినహా ఎక్కడా కూడా గ్రంథాలయాలు చెప్పుకోదగ్గ రీతిలో లేవని ఆయన అన్నారు. కాగజ్ నగర్లో గ్రంథాలయ భవనం నిర్మాణానికి ప్రత్యేకంగా కృషి చేస్తానన్నారు. సిర్పూరు, కౌటాలలో శిథిలావస్థలో ఉన్న గ్రంథాలయ భవనాలకు బదులుగా ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భవనాలను ఎంపిక చేసి పాఠకుల కోసం వాటిని అభివృద్ధి చేసి మౌలిక సదుపాయాలు కల్పిస్తామన్నారు. అనంతరం కౌటాల గ్రంథాలయ అధికారి ప్రవీణను ఎమ్మెల్యే హరీష్ బాబు గ్రంథాలయ పరిస్థితిపై ఆరా తీశారు. త్వరలో కౌటాల, సిర్పూరులో ప్రభుత్వ భవనాలను గుర్తించి వాటి ప్రతిపాదనలు పంపించాలన్నారు.

## తీదేడులో బడిబాట



**చింతపల్లి, మే 6( నినాదం న్యూస్):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంతో పాటు మండలంలోని తీదేడు పాఠశాల ఉపాధ్యాయులు మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి వీధిలో ప్రచారం చేస్తూ, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని హామీ ఇస్తూ, ప్రభుత్వ పథకాలను వివరించారు. ప్రభుత్వ పాఠశాలల్లో, నాణ్యమైన, నైపుణ్యంతో కూడిన విద్య, ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ స్కూల్ యూనిఫామ్, పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం, రాగి జావా అందిస్తున్నామే కాకుండా, డిజిటల్ తరగతుల నిర్వహణ, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్ని అంశాలలో శిక్షణ ఇస్తామని, తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ఉపాధ్యాయులు కోరారు. ఈ సందర్భంగా 15 మంది విద్యార్థులను నూతనంగా చేర్చుకోవడంలో ఉపాధ్యాయులు కృతకృత్యులైనారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు గద్దం సురేందర్ , ఉపాధ్యాయులు సి హెచ్ . వద్ది వై. శ్రీరాములు, జి. దేవకుమార్, పి. శ్రీరాములు, పి. వాసుదేవ రెడ్డి, విష్ణుకాంత, ఎల్. రామ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

## ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు కార్డుల పంపిణీ



**చింతపల్లి, మే 6 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వ పథకాలపై లబ్ధి పొందడానికి ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు కార్డులను పంపిణీ చేయడం జరుగుతుందని మండల వ్యవసాయ శాఖాధికారి శ్రావణి కుమారి అన్నారు. మండల కేంద్రంలోని రైతు వేదికలో మంగళవారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫార్మర్ రిజిస్ట్రీ పట్ల రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె ఫార్మర్ రిజిస్ట్రీ పై మాట్లాడుతూ రైతు తనకున్న భూముల వివరాలను ఆయా గ్రామాలలోని ఏఈవోల వద్ద నమోదు చేయించుకోవాలని సూచించారు. ఈ ఏడాది జనవరి 1 వరకు డిజిటల్ సైన్ పొందిన పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్ కార్డ్ లతోపాటు ఆధార్ లింకు కాబడిన ఫోన్ నెంబర్ తో ఆయా గ్రామాల ఏఈఓ. లను సంప్రదించాలని ఆమె కోరారు. రైతు భరోసా, రుణమాఫీ లాంటి రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు ఫార్మర్ రిజిస్ట్రీ కి ఎలాంటి సంబంధం లేదని ఆయన అన్నారు. ఫార్మర్ రిజిస్ట్రీ కి సంబంధించి, రైతుకు ఎలాంటి చట్టబద్ధమైన యాజమాన్యం హక్కు కల్పించదని ఆమె తెలిపారు. రెవెన్యూ శాఖ వద్ద ఉన్న భూ యాజమాన్యపు వివరాలను ప్రామాణికంగా చేసుకొని రైతులకు విశిష్ట గుర్తింపు కార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. పీఎం కిసాన్ పథకం కింద లబ్ధి పొందే రైతులు విధిగా ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలని ఆమె తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకున్న వారికి మాత్రమే కేంద్ర ప్రభుత్వ పథకాలకు లబ్ధి పొందే అవకాశం ఉంటుందన్నారు. విశిష్ట రైతు గుర్తింపు కార్డు కోసం ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీలో తమ పేరు నమోదు చేసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఏఈఓ మౌనిక కొందరు స్థానిక రైతుల పేర్లను నమోదు చేశారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి మాజీ అధ్యక్షుడు శివర్ల రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్ గౌడ్, రైతులు ఏరుకొండ ధనంజయ, కొప్పుల సురేష్, పాలకూర్ల రాజు, యాచారం శ్రీను, ఎంట్ల వెంకటయ్య, శివర్ల నగేష్ యాదవ్ పాల్గొన్నారు

## సమాచార హక్కురక్షణ చట్టం నియోజకవర్గ అధ్యక్షుని ఎన్నిక

- హుజూర్‌నగర్ నియోజకవర్గ అధ్యక్షునిగా కొమ్ము మహేష్
- నియామకపత్రం అందజేసిన సూర్యపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్



**హుజూర్‌నగర్, మే 06 (నినాదం న్యూస్):** సమాచార హక్కు రక్షణ చట్టం హుజూర్ నగర్ నియోజకవర్గం అధ్యక్షులుగా మేళ్లచెర్వు మండలానికి చెందిన కొమ్ము మహేష్ ను ఏకగ్రీవంగా ఎన్నిక చేయడం జరిగింది.ఎన్నిక అనంతరం సమాచార హక్కు రక్షణ చట్టం సూర్యాపేట జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కాంపాటి సందీప్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం అనేది భారత పౌరులకు ప్రభుత్వ సమాచారాన్ని పొందే హక్కును కల్పించే చట్టం.ఈ చట్టం 2005లో ఆమోదించబడింది.ఇది పౌరులకు ప్రభుత్వ పనితీరులో పారదర్శకతను,జవాబుదారీతనాన్ని పెంచేందుకు,అవినీతిని అరికట్టేందుకు ఉపయోగపడుతుంది అన్నారు.నూతన నియోజకవర్గ అధ్యక్షులుగా ఎన్నికైన కొమ్ము మహేష్ మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం గురించి ప్రజల్లో ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తూ,అవగాహన సదస్సులు నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో బయ్యారపు రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ దుకాణాల్లో పేరుకుపోయిన దొడ్డు బియ్యం



**నూతనకల్ మే 6నినాదం న్యూస్:** గత నెల రేషన్ దుకాణాల్లో పంపిణీ చేసిన దొడ్డు బియ్యం లో కొంత బ్యాక్ లాక్ మిగిలింది. ఈ దొడ్డు బియ్యం మీదే బాధ్యత అంటూ డీలర్ల పైన భారం గా మారింది. సన్న బియ్యం పంపిణీ చేస్తున్న నేపథ్యంలో దొడ్డు బియ్యం నిల్వలను దుకాణాల్లో ఉంచడం కష్టతరంగా మారింది. ఎలుకలు పందికొక్కులు బెడదతో తరుగు ఏర్పడడమే కాక బియ్యం తుట్టెలు కట్టి నాణ్యత కోల్పోతుందని డీలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా రేషన్ దుకాణాల్లో దొడ్డు బియ్యం వల్ల సన్న బియ్యం నిల్వ చేయడానికి స్థలం సరిపోవడం లేదని అలాగే దొడ్డు బియ్యం బస్తాలు లబ్ధిదారులకు కనిపించడంతో డీలర్ల పై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు డీలర్లు.

**తక్షణమే దొడ్డు బియ్యాన్ని తీసుకెళ్లాలి..**


**- డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు శంకర్**



పంపిణీ చేయగా మిగిలిన దొడ్డు బియ్యం రేషన్ దుకాణాల్లో భారీగా మిగిలాయి సన్న బియ్యం పంపిణీలో దొడ్డు బియ్యం మక్కిపోతున్నాయి. ఎలుకలు కుప్పలు పోస్తున్నాయి. డీలర్లకు భారీ ఎత్తున తరుగు భారం పడనుంది.అధికారులు వెంటనే స్పందించి రేషన్ దుకాణాల్లో ఉన్న దొడ్డు బియ్యం నిల్వలను తక్షణమే గోదాములకు తరలించాలి.

## ప్రజల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాల ఏర్పాటు

- రఫీ హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షుడు డా.రఫీ సఫియా



**మహాముత్తారం, మే 6 (నినాదం న్యూస్):** ప్రయాణికులు, బాటసారుల దాహార్తి తీర్చేందుకే చలివేంద్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు రఫీ హెల్త్ ఫౌండేషన్ అధ్యక్షులు డా.రఫీ సఫియా అన్నారు. మంగళ వారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాముత్తారం మండలం యామనపల్లి కూడలిలో రఫీ హెల్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల మండల ప్రాంతంలో గత 25 సంవత్సరాలుగా ఫౌండేషన్ ద్వారా హెల్త్ క్యాంపులు, బ్లడ్ డొనేషన్ క్యాంపులు, వివిధ జబ్బులపై ఆరోగ్య సూత్రాలపై అవగాహన సదస్సులు, పర్యావరణ రక్షణపై సదస్సులు, వికలాంగులకు సహకార కిటులు. హెల్త్ క్యాంపులో ఉచిత మందుల పంపిణీ తదితర సేవా కార్యక్రమాలు చేస్తున్నామని తెలిపారు. ఈ వేసవి కాలంలో ప్రజల దాహార్తి తీర్చేలా చలివేంద్రాలను సైతం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ఇంకా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచి కలవచర్ల రాజు. రత్నం రాజయ్య. రత్నం బొందయ్య. రత్నం శ్రీనివాస్. బట్టల షాప్ సమ్మయ్య. రత్నం లక్ష్మి పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

- కలెక్టర్ డాక్టర్ సత్య శారద
- ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన





**వరంగల్ బ్యూరో (నినాదం న్యూస్):** భూ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సూచించారు. భూభారతి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా మంగళవారం వర్ధన్నపేట మండలంలోని ఉప్పరపల్లి, దివిటిపల్లి గ్రామాల్లో నిర్వహించిన సదస్సుల్లో కలెక్టర్ పాల్గొన్నారు. రైతులతో మాట్లాడి వారి సమస్యలను గురించి తెలుసుకున్నారు. భూభారతి చట్టంపై అవగాహన కల్పించి, వారికున్న సందేహాలను నివృత్తి చేశారు. భూ సంబంధిత సమస్యలు ఉన్నవారు నిర్ణీత ప్రొఫార్మాలో సరైన విధంగా దరఖాస్తు చేసుకునేలా సహకరించాలని హెల్ప్ డెస్కు సిబ్బందిని ఆదేశించారు. ఫార్మ్ రిజిస్ట్రర్ ను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి, వారి భూములపై పూర్తి హక్కులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టం అమలు చేస్తోందని తెలిపారు. సదస్సుల్లో భూ రికార్డుల్లో పేరు తప్పులు విస్తీర్ణం హెచ్చుతగ్గులు వారసత్వ భూముల భూ స్వాధీనం, తప్పులు, నిషేధిత జాబితాలో ఉన్న భూ సమస్యలు, సర్వే నంబర్ మిస్సింగ్, పట్టా పాస్ బుక్కులు లేకపోవడం వంటి వాటిని పరిష్కరిస్తున్నామన్నారు.

**కాట్రియాల జెడ్.పి.హెచ్.ఎస్ వేసవి శిక్షణ శిబిరాన్ని పరిశీలించిన కలెక్టర్**

వర్ధన్నపేట మండలం కాట్రియాల జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో జరుగుతున్న వేసవి శిక్షణ శిబిరాలను కలెక్టర్ డాక్టర్ సత్య శారద పరిశీలించారు. పిల్లలు క్రీడలు మరియు ఇతర సహా పాఠ్య కార్యక్రమాల్లో పాల్గొనేలా చూడాలని, తద్వారా వారి శారీరక, అభిజ్ఞ సామర్థ్యాలను ప్రోత్సహించడంతో పాటు విద్యార్థుల సజాత్మకతను పెంపొందించాలని అధికారులను సూచించారు.

**దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**

దమ్మన్నపేట ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించి కొనుగోలు కేంద్రాల నిర్వహణ సిబ్బంది పనితీరు ధాన్యం నాణ్యత రైతుల అవసరాలు, డబ్బుల చెల్లింపు తదితర అంశాలను పరిశీలించారు. కేంద్రాల్లో ప్యాడి క్లీనర్లు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తాగునీటి అందుబాటులో ఉండాలన్నారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కార్యదర్శికంగా ధాన్యం సేకరణ జరగాలన్నారు. సమస్యలు ఉన్నాయని ధాన్యం ఎగుమతి కొరకు ప్రస్తుతం ఉన్న ఒక లారీ ట్రిప్పు బదులు మరో లారీ ఏర్పాటు చేయాలని రైతులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా అదనంగా లారీ ఏర్పాటు చేయాలని పౌరసరఫరాల జిల్లా మేనేజర్ ను చరవాణిలో కలెక్టర్ ఆదేశించారు.

**ఇందిరమ్మ ఇళ్ల క్షేత్రస్థాయి పరిశీలన**

వర్ధన్నపేట మండలంలోని వర్ధన్నపేట, ఉప్పరపల్లి, రామవరం గ్రామాలలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అయితే అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల స్థితిగతులను పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక అత్యంత పారదర్శకంగా నిరుపేదలకు అందేలా జరగాలని అధికారులకు ఆదేశించారు.

**మంచినీటి సరఫరా పరిశీలన**

రామవరం గ్రామంలో కలెక్టర్ నేరుగా గృహిణి తో మంచినీటి సరఫరా సక్రమంగా అవుతుందా అని అడుగగా, చివరి ఇంటి వరకు ప్రతిరోజు మంచినీరు అందుతుందని వారు తెలుపగా కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

**ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆకస్మిక సందర్శన**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆకస్మికంగా సందర్శించి హాజరు రిజిస్టర్ పరిశీలించారు. గైర్హాజరైన వైద్యులపై తాకీదులు జారీ చేయాలని సూపరింటెండెంట్ రామ్మూర్తిని ఆదేశించారు. వైద్యులు సిబ్బంది సకాలంలో ఆసుపత్రికి హాజరై రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డబ్ల్యూ ఎస్ డి ఈ శ్రీనివాస్, తహసిల్దార్ విజయసాగర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వడగండ్లతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి



**నర్సంపేట, మే 6(నినాదం):** వడ గండ్ల వర్షంతో నష్ట పోయి న రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోవాలని ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు. ఖానాపురం మండలకేంద్రంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రకాష్ రావు మాట్లాడారు. స్థానిక కాంగ్రెస్ నాయకత్వం కనీసం రైతులను పరామర్శించి రైతులను ఓదార్చే పరిస్థితి లేకుండా సొంత వ్యాపారాలని చూసుకుంటున్నారన్నారు. స్థానిక రైతు వేదికలో కలెక్టర్ కి జరిగిన నష్టాన్ని నివేదిక ద్వారా ఇవ్వడానికి వెళ్తుంటే మా పార్టీ కార్యాలయంలో పోలీసుల పహారాలో మమ్మల్ని బయటికి రాకుండా చేశారన్నారు. ఇదే వేదికపై స్థానిక ఎమ్మెల్యే పంట నష్టం సర్వే చేయించి రైతులందరికీ పంట నష్ట పరిహారం ఇస్తానని చెప్పి రైతులచే చప్పట్లు కొట్టించుకున్నాడన్నారు. నేటి వరకు ఒక ఎకరా కూడా సర్వే చేయకుండా తప్పించుకున్నాడని ఆరోపించారు.పది రోజులలో రెండు పెద్ద వర్షాలు పడి రైతులు ఆగమాగం అవుతున్నారని, కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్రపోతున్నదన్నారు.కోతకొచ్చిన పొలాలలో నీరుచేరి కోతకు వీలు గాని సందర్భంలో రైతులను ఓదార్చని స్థానిక కాంగ్రెస్ నాయకత్వం రైతులను నేటి వరకు పట్టించుకున్న పాపాన పోలేదన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అధిక వర్షాలు పడడం వల్ల పంట నష్టపోయిన రైతులను ఓదార్చి మాజి శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రతి గ్రామాన్ని సందర్శించి 15 రకాల పంటలకు 9 కోట్ల రూపాయలను పంట నష్టపరిహారం కింద రైతులకు చెక్ ల ద్వారా అందించడం జరిగిందని వివరించారు.రైతులపై ప్రేమ ఉంటే పాకాల వాగు పై ఉన్నటువంటి బ్రిడ్జి నుండి మంగళవారిపేట బ్రిడ్జి వరకు పంటను పరిశీలించి నష్టపరిహారాన్ని అంచనా వేసి ఎకరా ఒక్కంటికి 25 వేల రూపాయలు రైతు ఖాతాలో వేయాలన్నారు.ఇచ్చిన మాటకు కట్టుబడి రైతులకు నష్టం పరిహారం అందిస్తారో, బ్రోకర్ హామీలకు కేరాఫ్ అడ్రసుగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెప్పుకుంటారో మీ విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.పంట నష్టపరిహారం ఇవ్వకుండా, రైతుబంధు ఇవ్వకుండా, సరైన దాన్యం పండక,రైతులు అల్లాడుతుంటే వారిని కక్షగట్టి వేధించడం మా పార్టీ తరపున ఖండిస్తున్నామని ప్రకాష్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్కే మౌలానా, బీసీ సెల్ మండల అధ్యక్షులు కోరే సుధాకర్,భూసా అశోకు, సొసైటీ డైరెక్టర్ ఆబోతు అశోక్, బోడ పూలు, బంధారపు శ్రీనివాస్, నాగరాజు, రామస్వామి, వల్లెపు రాములు, కోరే రాము, ఎండి పాషా తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాస్వామ్య రక్షణే జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ లక్ష్యం

- కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి



**కోదాడ(అనంతగిరి), మే 6 (నినాదం న్యూస్):** రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యమని, ప్రజాస్వామ్యాన్ని రక్షించుకోవడానికి రాహుల్ గాంధీ జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ నినాదానికి పిలుపునిచ్చినట్లు కాంగ్రెస్ పార్టీ అనంతగిరి మండల అధ్యక్షులు ముసుకు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాలతో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకుతెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వికలాంగుల కో ఆపరేటివ్ కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య పిలుపుమేరకు మండలంలోని బొజ్జగూడెం తండా పాత గోల్ తండా ,కొత్త గోల్ తండా, అమీనాబాద్ ,మొగలాయి కోట ,పాలవరం, కిష్టాపురం గ్రామాలలో జై బాబు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...మన దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చి 75సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా రాజ్యాంగ విలువలపై ప్రజల్లో అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. నేడు పేద, బలహీన వర్గాల ప్రజల ఆకాంక్షలు నెరవేరటం లేదని, ప్రధానికి పేద ప్రజల కంటే బడాబాబులు ముఖ్యమన్నారు. రాజ్యాంగం కేవలం ఒక పుస్తకం కాదని, అంబేద్కర్, గాంధీ, పూలే లాంటి గొప్ప వాళ్ళ ఆలోచనలతో కూడిన ఒక పవిత్ర గ్రంథమన్నారు. పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగాన్ని బీజేపీ పార్టీ అనగదొక్కాలని చూస్తుందన్నారు. అమిత్ షా అంబేద్కర్ ను పార్లమెంట్ సాక్షిగా అవమానించారన్నారు. గ్రామ, మండల స్థాయిలో ఈ కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు,కాంగ్రెస్ సీనియర్ నాయకులు బుర్ర పుల్లారెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్,ఉపాధ్యక్షులు చిలకమూడి శ్రీనివాసరావు,మాజీ ఎంపీపీ చుండూరి వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు డేగా కొండయ్య,మాజీ వైస్ ఎంపీపీ రామ,అమీనాబాద్ మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు, ఆయా గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు మట్టపల్లి రామకోటయ్య, ధారావత్ సైదులు,బాబు,వేణు, మొగలైకోట మాజీ ఉపసర్పంచ్ వీరబాబు, కోటేశ్వరరావు, జ్ఞానేందర్ రెడ్డి,మరియు నాగేందర్ రెడ్డి,నరేష్,విక్రమ్, చంద్రరావు, నాగేశ్వరరావు, అశోక్,విక్రమ్,బాలకృష్ణ టి.శ్రీను, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేట్ పాఠశాలల ప్రచారం



**చింతపల్లి,మే 6 (నినాదం న్యూస్):** ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం ఇష్టానుసారంగా గ్రామాల్లో ప్రచారం నిర్వహించడం పట్ల బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షుడు బొడ్డుపల్లి కృష్ణ అభ్యంతరం వ్యక్తం చేశారు. దేవరకొండ పట్టణంలో విలేకరులతో మంగళవారం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ప్రైవేటు పాఠశాలల ప్రచారం ఎన్నికల ప్రచారాన్ని తలపిస్తుందని అన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో అర్హత లేని వారితో బోధన చేయించడం, విద్యార్థులపై పుస్తకాల భారంతో పాటు, ఫీజుల భారాన్ని అడ్డగోలుగా మోపుతున్నారని ఆయన ఆరోపించారు. శిక్షణ పొందని ఉపాధ్యాయులను పాఠశాలలో చేర్చుకొని విద్యార్థుల భవిష్యత్తుతో, మేధస్సుతో చెలగాటమాడుతున్నారని ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాన్ని ఆయన దుయ్యబట్టారు. ప్రైవేటు పాఠశాలల్లో క్రీడా ప్రాంగణాలు, బోధనా పరికరాలు, డిజిటల్ బోధన, సైన్స్ ల్యాబ్ లు, గ్రంథాలయాలు లాంటి సౌకర్యాలు లేవని ఆయన అన్నారు.ప్రవేట్ పాఠశాలల యాజమాన్యం విచ్చలవిడిగా ప్రచారం నిర్వహిస్తున్నా గాని అధికారులు నిమ్మకు నీరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆయన విమర్శించారు.నిబంధనలకు విరుద్ధంగా ప్రచారం నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని యెడల బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని అయన హెచ్చరించారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్వీ మండల అధ్యక్షులు పాత్లావత్ లక్ష్మణ్,పొట్ట మధు, జమీర్ బాబా,పిల్లి పరమేష్, పంది హరికృష్ణ, మైనంపల్లి ప్రవీణ్,గణేష్,వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం తండ్లాట



**కోదాడ (అనంతగిరి), మే 6 (నినాదం న్యూస్):** వేసవికాలం వచ్చిందంటే చాలు ,చాలా ప్రాంతాల్లో మంచినీటి కోసం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అనంతగిరి మండల పరిధిలోని వాయిల సింగారంలో తాగునీటి సమస్య ఏర్పడింది. గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో త్రాగునీరు రావటం లేదని కాలనీవాసులు మంగళవారం తమ నిరసన వ్యక్తం చేశారు. త్రాగునీరు రాకపోవడంతో తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. మిషన్ భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికి స్వచ్ఛమైన నీటిని అందిస్తామని ప్రభుత్వం ప్రకటించే ఏండ్లు గడుస్తున్నా నేటి వరకు చుక్క నీటిని కూడా అందించలేకపోవడం అధికారుల అలసత్వానికి నిదర్శనంగా కనిపిస్తుంది అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయమే పంచాయతీ కార్యదర్శి కవిత ను వివరణ అడగగా... త్రాగునీరు రావడంలేదని కాలనీవాసులు మంగళవారమే తమ దృష్టికి తీసుకోవచ్చారని తెలిపారు. తమ దృష్టికి వచ్చిన వెంటనే సిబ్బందికి ఆదేశాలు ఇచ్చామని సమస్య ఈరోజు పరిష్కారమవుతుందని తెలిపారు.

## పిల్లలలో సృజనాత్మకతను పెంపొందిస్తుంది

- సమ్మర్ క్యాంపును పిల్లలు సద్వినియోగం చేసుకోవాలి
- మరిపెడ తహసీల్దార్ సైదులు




**దోర్నకల్/మరిపెడ, మే 06(నినాదం న్యూస్):** మరిపెడ మున్సిపాలిటీలోని మరిపెడ ఉన్నత ప్రభుత్వ పాఠశాలలో మరిపెడ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అనంతరావు అధ్యక్షతన మరిపెడ తాసిల్దార్ సైదులు సమ్మర్ క్యాంప్ ప్రారంభోత్సవం చేశారు.ఈ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ వేసవి సెలవులలో ఇలాంటి సమ్మర్ క్యాంప్ కార్యక్రమముల ద్వారా పిల్లల లో సృజనాత్మకతను పెంపొందించడానికి,సెలవులు ఆహ్లాదకరంగా గడుపుకోవడానికి, నూతనమైనటువంటి నైపుణ్యాలను పెంపొందించు కోవడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వం చే ఇంగ్లీష్ లాంగ్వేజ్, కమ్యూనికేషన్ స్కిల్స్,గణిత నైపుణ్యాలు,భౌతిక శాస్త్ర,జీవశాస్త్ర ప్రయోగాలు,ఇండోర్ అవుట్ డోర్ గేమ్స్, చిత్రలేఖనము,పాటలు, నృత్యములు, ధ్యానము,ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ మొదలగునవి నేర్పించడానికి నిర్ణయం తీసుకున్న ప్రభుత్వాన్ని అభినందించారు.విద్యార్థినీ విద్యార్థులందరూ మే 6, 2025 నుండి మే 20, 2025 వరకు ఉదయం ఎనిమిది గంటల నుండి పదిన్నర గంటల వరకు ఇచ్చే ఈ శిక్షణ కార్యక్రమంలో వివిధ నైపుణ్యాలు పెంపొందించుకొని సెలవులని ఆనందంగా,ఆహ్లాదకరంగా గడపాలని కోరారు.ఈ సందర్భంగా పదవ తరగతిలో అత్యంత ఉన్నతమైన ఫలితాలు సాధించి మహబూబాబాద్ జిల్లా రాష్ట్రంలోనే ప్రథమ స్థానం సాధించినందుకు అధికారులను, ఉపాధ్యాయ బృందాన్ని వారు హృదయపూర్వకంగా అభినందించారు.ఈ సమావేశంలో విశిష్ట అతిథి గా మరిపెడ మండల విద్యాధికారిణి అనితాదేవి,పాఠశాల స్టాఫ్ సెక్రటరీ బయగాని రామ్మోహన్, ఉపాధ్యాయ బృందం జనార్ధనా చారి, స్వప్న,శౌరి,ప్రసాదరావు,రమేష్ రెడ్డి, జహీదా, సురేష్, రాజకుమారి,అనిత, సుధ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులతో కలిసి డీఎఫ్ఓను కలిసిన టీపీసీసీ సభ్యులు రామానంద్



**నర్సంపేట, మే 6(నినాదం):** నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి సూచన మేరకు మత్స్యకారులతో కలిసిటీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ డిఎఫ్ఓ వరంగల్ని కలిసి వినతి పత్రాన్ని అందించడం జరిగింది. ఈ సందర్భంగా టీపీసీసీ సభ్యులు రామానంద్ మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా ఖానాపూర్ మండలానికి చెందిన పాకాల సరస్సులో 12 గ్రామాలకు సంబంధించిన దాదాపు 200 కుటుంబాలు తమ కులవృత్తిగా చేపలను పట్టుకొని జీవన ఉపాధి పొందుతున్నారన్నారు. గత 10రోజుల క్రితం పాకాల సరస్సులో చేపలను పడుతున్న మత్స్యకారుల వలలను స్థానిక వరంగల్ డిఎఫ్ఓ ఆదేశాల మేరకు వలలను ఫారెస్ట్ అధికారులు పట్టుకోవడం జరిగిందన్నారు. చేపలను పట్టే వలలను పట్టుకపోవడం వలన మత్స్యకారులు వారి ఉపాధిని కోల్పోవడం జరుగుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని డిఎఫ్ఓ కు వివరించడంజరిగిందన్నారు.గతంలో మాదిరిగానే వారికి కేటాయించిన హద్దుల ప్రకారం వలలు వేసి చేపలు పట్టుకొని అవకాశాన్ని కల్పించాలని కోరడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన డిఎఫ్ఓ వరంగల్ మత్స్యకారులకు గతంలో మాదిరిగాని చేపలను పట్టుకొనే అవకాశాన్ని కల్పిస్తామని హామీ ఇవ్వడం జరిగిందని రామానంద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్ శ్రీను, అల్లోరు, లక్ష్మినారాయణ, రమేష్, రాజేందర్, వెంకన్న, రమేష్, రాజు, యాకన్న, రవి, మల్సూర్, శ్యాంరాజ్, శేఖర్, వి.వెంకటేష్, జితేందర్, పి.వెంకన్న, రాజయ్య, డి కార్తీక్, పి.బిక్షపతి, ఎం.సారంగం, డి. సారంగం, డి. కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీడీవోకు మల్టీపర్పస్ కార్మికులు సమ్మె నోటీస్ అందజేత



**కోదాడ (అనంతగిరి), మే 6 (నినాదం న్యూస్):** అనంతగిరి మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో మంగళవారం గ్రామపంచాయతీ మల్టీపర్పస్ కార్మికులు సమ్మె నోటీసును ఎంపీడీవో రామచందర్ రావుకు అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అనంతగిరి మండల అధ్యక్షుడు డేగ హనుమంతు రావు మాట్లాడుతూ మే 20న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మెరుగైన నిధులు కేటాయించాలని ఈ సమ్మె తలపెట్టడం జరిగిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని 12769 గ్రామపంచాయతీలో పనిచేస్తున్నామని 60 వేల మంది పంచాయతీ ఉద్యోగ కార్మికులు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమంలో గుండు సురేష్, నిమ్మద ఉపేందర్, కే కిరణ్, కే హనుమంతరావు, ఉమా, ఏసమ్మ, రేణుక పాల్గొన్నారు.

## విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలలో చండీహోమం ఫల పుష్ప హిరణ్యధివాసములు



**అల్వాల్, మే6(నినాదం న్యూస్) :** అల్వాల్ పట్టణ పరిధి సాయి సూర్య ఎంక్లేవ్, ఫేస్ -2, మురళీకృష్ణ కాలనీ, వాసవి టెంపుల్ రోడ్, (ఐస్ ఫ్యాక్టరీ రోడ్ లప్పం గోదాం సమీపంలో) మంగళవారం శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి సమేత నగరేశ్వర స్వామి దేవస్థానం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమాలు ముడవ రోజు అంగరంగ వైభవంగా కొనసాగుతున్నాయి. కార్యక్రమానికి అతిధులుగా ఆలయ స్థపతి వేలు, ప్రముఖులు గౌరిశెట్టి మునిందర్, చంద నాగభూషణం హాజరయ్యారు. విగ్రహ ధాన్యాదివాస ఉత్థాపన, ప్రాతకాల పూజ, స్థాపిత దేవత మూలమంత్ర హవణములు చండీ హోమం, అన్న ప్రసాద వితరణ, ఫల పుష్ప హిరణ్య అధివాసములు ప్రదోష పూజ వేద స్వస్తి జరిపారు. సాయంత్రం నటరాజ్ ఆర్ట్స్ అకాడమీ వారిచే భరతనాట్యం ఉత్త ప్రదర్శన తీర్థ ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలు జరిగాయి. కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి మరియు స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ప్రతిష్టాపన చార్యులు బ్రహ్మశ్రీ తెగుళ్ల సనాతన సారథి కృష్ణ యజుర్వేద పండితులు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు సిరిపురం ఆనందబాబు, ప్రొద్దుటూరు నాగేశ్వరరావు, అమర శ్రీను, ఉప్పల రాంబాబు, గంగాధర్, మంచాల రవీందర్, జి జగ్గయ్య, బచ్చు చంద్రశేఖర్, పెద్ది రమేష్, శివ, ఆలయ ధర్మకర్తలు, జీవిత సభ్యులు, దాతలు, మహిళలు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు.

## అవసరమైతే యుద్ధానికి మేము సైతం

- టెర్రరిస్టులను అణిచివేయాలి : మాజీ సైనికులు, అధికారులు



**మేడ్చల్ మల్కాజిగిరి,మే06,(నినాదం న్యూస్):** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కన్వీనర్ గోపు రమణారెడ్డి మాజీ సైనికుల విభాగం ఆధ్వర్యంలో టెర్రరిస్ట్ అణచివేయాలని ప్రభుత్వానికి మాజీ సైనికులు సంపూర్ణ మద్దతు తెలిపారు. మంళవారం నెరేడ్ మెట్ జరిగిన సమావేశానికి భారతీయ జనతా పార్టీ కేంద్ర సీనియర్ నాయకులు తమిళనాడు కర్ణాటక రాష్ట్రాలకు కో ఇంచార్జ్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైనారు. మాజీ సైనికులతో ప్రతిజ్ఞ చేయించటం టెర్రరిస్టులు చేస్తున్న అరాచక చర్యలకు విరుద్ధముగా పాకిస్తాన్ డౌన్, టెర్రరిజం నశించాలి అనే నినాదాలతో స్లోగన్స్ ఇస్తూ భారతదేశం పట్ల మాతృభూమి పట్ల బోర్డర్లో పనిచేస్తున్నటువంటి సైనికులకు సపోర్టుగా ఉంటాం.. అవసరమైతే మేము కూడా యుద్ధంలో పాల్గొంటాం తప్పకుండా ప్రపంచపటంలో పాకిస్తాన్ లేకుండా చేస్తాం.. అనే పౌరుషంతో మాజీ సైనికులు ఏకధాటిగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సైనిక అధికారులకు డాక్టర్ పొంగులేటి సుధాకర్ రెడ్డి సన్మానం చేసి అభినందించడం జరిగింది. మాజీ సైనికులతో అల్పాహారం చేసి అందరికీ కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఎల్లారెడ్డి హైమా రెడ్డి హానరీ కెప్టెన్ పెరుమాళ్, హానర్ కెప్టెన్ శర్మ , రమేష్, కృష్ణ, కళిందర్ సింగ్, ధనుంజయ, రవి ఏక మంది మాజీ సైనికులు పాల్గొని జాతీయ జెండా పట్టుకొని ఉత్సాహంగా ఉగ్రవాదాన్ని పోషిస్తున్న పాకిస్థాన్ ను బుద్ధి చెప్పాలని పలువురు మాజీ సైనికులు కోరడం జరిగింది .

## కొలను హనుమంత రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన సొంటిరెడ్డి పున్నారెడ్డి



**కుత్బుల్లాపూర్, మే 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజ్గిరి కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి తో కలిసి టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి శాలువా కప్పి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన



**నాచారం, మే 6 (నినాదం న్యూస్):** నాచారం డివిజన్ లో 10 లక్షల రూపాయల నిధులతో స్నేహపురి కాలనీ డాక్టర్ సైదయ్య హాస్పిటల్ ముందు పార్క్ లోపల ఓపెన్ జిమ్ ఏర్పాటు కొరకు, 50 లక్షల రూపాయల నిధులతో అన్నపూర్ణ కాలనీలోని బుడగ జంగాల స్మశాన వాటిక అభివృద్ధి పనులకు కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేఖర్ తో కలిసి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, డిఈ బాలకృష్ణ, ఏఈ కీర్తి శ్రీ, కాలనీవాసులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నాలా పూడికతీత పనులను పరిశీలించిన కార్పొరేటర్



**అల్వాల్, మే 6 (నినాదం న్యూస్):** అల్వాల్ జిహెచ్ఎంసి పరిధిలోనిమచ్చ బొల్లారం కుట్టియ్య టెంపుల్ దగ్గర కొనసాగుతున్న పూడికతీత పనులనుపరిశీలించిన కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ ఆయన మాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో నీరు నిల్వ ఉండకుండా ఎప్పటికప్పుడు సాఫీగా పోయేందుకు పూడికతీత పనులను కొనసాగిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డి ఈ రఘు, ఏఈ రవళి, అఫ్రోజ్, విగ్నేష్, హరిబాబు, డివిజన్ నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, వెంకటేష్, ఆనంద్, దేవేందర్, వెంకట్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యం

- బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్, మే 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన నాయకులు, కార్యకర్తలు, కాలనీల సభ్యులు, మహిళలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ ను కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ప్రాంతాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. అందుకు శంబిపూర్ కృష్ణ సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్లి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పలు ప్రాంతాలలో జరగబోయే వివిధ శుభకార్యాలు, వేడుకలు, వివాహ వేడుకల్లో పాల్గొనాలని ఆహ్వాన పత్రికను అందజేశారు.

# అర్హులందరికీ రాజీవ్ యువ వికాసం

- ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ మరింత వేగవంతం
- అధికారులతో జరిగిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ గౌతమ్ ఆదేశాలు



**మేడ్చల్ మల్కాజిగిరి,మే06,(నినాదం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకం లో వచ్చిన దరఖాస్తుల పై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరు గౌతం జిల్లా సంక్షేమ శాఖ అధికారులు, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలతో కలిసి మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకం ద్వారా లబ్ధిచేకూరేలా దరఖాస్తులను పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. మండలాల వారీగా ఎన్నెన్ని దరఖాస్తులు వచ్చాయని వాటిలో పరిశీలించినవి ఎన్నని కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. పరిశీలనలో ఎలిజిబిలిటి ఉన్న దరఖాస్తులను బ్యాంకర్స్ లాగిన్ లోకి పంపాలని, ఆన్ లైన్ లో అప్ లోడ్ చేయని అవసరమైన సర్టిఫికెట్ల కోసం అభ్యర్థులకు ఫోన్ చేసి తెప్పించుకొని బ్యాంకర్స్ లాగిన్ కి పంపాలని, పూర్తి అర్హత లేని దరఖాస్తులను పెండింగ్ లో పెట్టాలని, ఏవి కూడా రిజెక్టు చేయకూడదని కలెక్టరు తెలిపారు. బ్యాంకర్స్ తప్పనిసరిగా సిబిల్ స్కోర్ వెరిఫై చేయాలని సూచించారు. అయితే ఇందులో మొదటి,రెండవ కేటగిరిలకు సిబిల్ స్కోర్ అవసరం లేదని, 3, 4 కేటగిరిలలోని ధరఖాస్తులకు మాత్రం తప్పకుండా సిబిల్ స్కోర్ పరిశీలించాలన్నారు. ఒక మున్సిపాలిటివి వేరొక మున్సిపాలిటీలో కి, అదేవిధంగా ఒక వర్గానికి సంబంధించినవి వెరొక వర్గంలోకి దరఖాస్తు వచ్చి ఉంటే వాటిని వెంటనే సంబంధిత మున్సిపాలిటికి, సంబంధిత వర్గాలకు ఆన్‌లైన్‌లో పంపాలన్నారు. ఎంపికైన దరఖాస్తుల సెలెక్షన్ లిస్టులను వెంటవెంటనే పంపాలని అధికారులకు సూచించారు. వచ్చినవి, పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను మండలాల వారీగా కలెక్టరు పరిశీలించారు. ఈ ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకురాగా, అవసరమైన సలహాలను సూచనలను కలెక్టరు అధికారులకు సూచించారు. దరఖాస్తులను జాగ్రత్తగా పరిశీలించాలని, ధరఖాస్తుల ఎంపిక ప్రక్రియలో పూర్తి బాధ్యత అధికారలదేనని కలెక్టరు స్పష్టం చేసారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి వచ్చిన దరఖాస్తులను పంశీలించి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగంగా లబ్దిదారుల ఎంపిక ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కలెక్టరు ఆదేశించారు.
లబ్దిదారుల ఎంపిక ఎంతవరకు పూర్తయితే అంతవరకు ఏరోజుకారోజు లబ్దిదారుల జాబితాను ఆన్ లైన్ లో తనకు పంపాలని కలెక్టరు సూచించారు. ఈ సమావేశంలో జెడ్పిసిఈఓ కాంతమ్మ, డిఆర్డిఓ సాంబశివరావు, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి వినోద్ కుమార్, బిసి సంక్షేమ శాఖాధికారి విజయలక్ష్మి, ఎస్సీ కార్పొరేషన్ఈడి బాబు మోసిస్, ఎల్డిఎం, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి, హౌజింగ్ఈడిరమణ మూర్తి, మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాల ఏర్పాటే లక్ష్యం

- పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గ సమగ్ర, సంతులిత, అభివృద్దే నా ధ్యేయం అని, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఈస్ట్ సాయి నగర్, మొగులమ్మ బస్తీ, పీజేఆర్ నగర్, దత్తత్రేయ నగర్, శంషిగుడా ఇంద్రహిల్స్, హెచ్ఎంటి శాతవాహన నగర్, జయ నగర్ కాలనీలలో రూ. 2 కోట్ల 48 లక్షల 70 వేల రూపాయల అంచనావ్యయంతో నూతనంగా చేపట్టబోయే సీసీ రోడ్ల నిర్మాణము పనులకు పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ ముఖ్యఅతిథిగా విచ్చేసి కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రజల సంక్షేమం, శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్దే ధ్యేయంగా నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజల సౌకర్యార్థం 2 కోట్ల 48 లక్షల 70 వేల రూపాయలతో ఈస్ట్ సాయి నగర్, మొగులమ్మ బస్తీ, పీజేఆర్ నగర్, దత్తత్రేయ నగర్, శంషిగుడా ఇంద్రహిల్స్, హెచ్ఎంటి శాతవాహన నగర్, జయ నగర్ కాలనీలలో సీసీ రోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకోవడం జరిగినదన్నారు. సంక్షేమం, అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకంలో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదితానని తెలియచేసారు. అదేవిధంగా మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని, సీసీ రోడ్లు వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడ రాజి పడకూడదని అధికారులకు, కాంట్రాక్టర్లకు సూచించారు. ప్రజలకు ట్రాఫిక్ రహిత సుఖవంతమైన, మెరుగైన రవాణా సౌకర్యం కొరకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, కాలనీ వాసులు, కాలనీల అసోసియేషన్ సభ్యులు, మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి

- తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ పిలుపు



**కాప్రా, మే6 (నినాదం న్యూస్):** కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కార్మికులకు కనీస వేతనాలు రూ.26వేలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 20వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కార్యదర్శి ఏం రేవతి కళ్యాణి కార్మికులకు పిలుపునిచ్చారు. మంగళవారం కుషాయిగూడ ఆశా వర్కర్లు నిర్వహించిన సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన నాటి నుంచి 5కార్మిక వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ స్వాతంత్రానికి పూర్వం కార్మికులు పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం ఏక పక్షంగా రద్దు చేసిందన్నారు. 8 గంటలు ఉన్న కార్మికుల పని గంటలు 12 గంటలకు పెంచుతుందన్నారు. యూనియన్ ల ఏర్పాటు చేసుకోవాలంటే కార్మికుల అవసరాన్ని బట్టి కాకుండా అధికారికి ఇష్టం ఉంటే యూనియన్ ఏర్పాటు చేయవచ్చు అనే పరిస్థితి ఇచ్చి యాజమాన్యాల చేతిలో యూనియన్ ని పెట్టిందని విమర్శించారు. కార్మికుల సమ్మె హక్కును ప్రశ్నార్థకం చేసిందని మోడీ ప్రభుత్వాన్ని విమర్శించారు. కార్మికుల కనీస వేతనాలు అమలు చేయకుండా, స్కీం వర్కర్స్ సమస్యలను, అసంఘటిత రంగ కార్మికుల సమస్యలను గాలికొదిలేసి మోదీ ప్రభుత్వం కార్పొరేట్ లకు మాత్రం 16 లక్షల 35 వేలకోట్లు కోట్లు మాఫీ చేసిందని విమర్శించారు. దేశ వ్యాపితంగా సిఐటియు, ఏఐటీయూసీ, ఐ యన్ టి యు సి, హెచ్ యం యస్, ఐఎఫ్టీయు, టి ఆర్ యస్ కె వి లాంటి జాతీయ , రాష్ట్ర కార్మిక సంఘాలు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయని కార్మిక హక్కుల కోసం జరిగే ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఆశా వర్కర్లకు కేంద్ర ప్రభుత్వం కార్మికులుగా గుర్తించాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని పెన్షన్ 10000 రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశా కార్మికుల్ని కార్మికులుగా గుర్తించాలని వారికి ఈఎస్ఐ,పిఎఫ్ కల్పించాలని, ప్రమాద బీమా పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో విజయ, ప్రవీణ లలిత కవిత అన్నపూర్ణ ఆండాలు శిరీష జ్యోతి లహరి పాల్గొన్నారు.

## ఘనంగా కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు





- శుభాకాంక్షలు తెలిపిన మైనంపల్లి హనుమంతరావు హరివర్ధన్ రెడ్డి, సొంటిరెడ్డి పున్నారెడ్డి

**కుత్బుల్లాపూర్, మే 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి జన్మదిన వేడుకలు కుటుంబ సభ్యులు పార్టీ ముఖ్య నేతలు అభిమానులు ఆత్మీయుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి , మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంత్ రావు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు నర్సారెడ్డి భూపతి రెడ్డి, సొంటిరెడ్డి పున్నరెడ్డి తదితరులు హాజరై శాలువాలు కప్పి కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కోలన్ శ్రీనివాస్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షురాలు ఆర్ లక్ష్మి, యువజన నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ అధ్యక్షులు, కార్పొరేషన్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు, మహిళ కాంగ్రెస్ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఐ ఎన్ టి యు సి, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, అభిమానుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.

## రూ.కోటి 70 లక్షలతో.. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి ఆధునీకరణ

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- నిరుపేదలకు ఆధునిక వైద్యం అందించడమే లక్ష్యం



**జిన్నారం/ పటాన్‌చెరు, మే 06 (నినాదం న్యూస్):** పటాన్‌చెరు పెద్ద ఆసుపత్రిగా పేరుందిన టంగుటూరి అంజయ్య ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కోటి 70 లక్షల రూపాయలతో ఆధునీకరణ పనులు చేపడుతున్నట్లు పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో 70 లక్షల రూపాయలతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వందే పడకలతో ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగుల సంఖ్యకు అనుగుణంగా సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఆస్పత్రి నిర్మించి దశబ్ది కాలం పూర్తి కావడం మూలంగా.. పైపులైన్లు, డ్రైనేజీలు, డోర్లు, ఫ్లోరింగ్ మరమ్మత్తుల కోసం ప్రభుత్వం ఇటీవల 70 లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఈ నిధులతో పాటు ఏరియా ఆసుపత్రి పక్కనే నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిధుల నుండి మరో కోటి రూపాయలు ఏరియా ఆసుపత్రి మరమ్మతుల కోసం కేటాయించబోతున్నట్లు తెలిపారు. త్వరితగతిన పనులను పూర్తి చేయాలని సంబందించిన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పటాన్ చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, ఆస్పత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు కంకర సీనయ్య, ఆస్పత్రి సూపరింటెండెంట్ శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, టీఎస్ఎంఐడిసి ఏఈ రవీందర్ రెడ్డి, ఆస్పత్రి ఆర్ఎంవో ప్రవీణ, డాక్టర్ సల్మా, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి సహకరిస్తా..

- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్, మే 6 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ మున్నూరు కాపు సంఘం నియోజకవర్గ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా నియమితులైన లక్ష్మీ నారాయణ మున్నూరు కాపు సంఘం కుల బంధువులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ను మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 2023 తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించి నా గెలుపులో అత్యంత కీలకంగా వ్యవహరించిన "మున్నూరు కాపు" సంఘం కుల బాంధవులందరికీ ఎల్లవేళలా రుణపడి ఉంటానని, మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి నా సహాయ సహకారాలు ఎప్పుడూ ఉంటాయని అన్నారు. మున్నూరు కాపు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన లక్ష్మీ నారాయణ కు సంఘం బలోపేతం, డిమాండ్లను సాధనలో మంచి అవగాహన ఉందని అన్నారు. కుల బంధువులు, సంఘ సభ్యుల సహకారంతో సంఘాన్ని మరింత బలోపేతం చేసే దిశగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి లోని ఎనిమిది డివిజన్లు, నిజాంపేట్ కార్పొరేషన్, దుండిగల్, కొంపల్లి మున్సిపాలిటీ ప్రాంతాలకు చెందిన వివిధ సంఘాల కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పవర్ బోర్ల పనులు ప్రారంభం

- కార్పొరేటర్ శ్రీ స్వర్ణరాజ్ శివమణి



**కాప్రా, మే 6 (నినాదం న్యూస్):** కాప్రా డివిజన్ లోని అశోక్ ఎన్ క్లేవ్ ఎన్ ఆర్ ఐ కాలనీల పార్కుల్లో నూతన పవర్ బోర్ల డ్రిల్లింగ్ పనులు స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణి ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ శ్రీ స్వర్ణరాజ్ శివమణి మాట్లాడుతూ డివిజన్ లోని అశోక్ ఎన్ క్లేవ్ ఎన్ ఆర్ ఐ కాలనీల పార్కుల్లో రూ. 17లక్షల వ్యయం తో నూతన పవర్ బోర్ల డ్రిల్లింగ్ పనులు ప్రారంభించామని తెలిపారు. డివిజన్‌లోని కాలనీలలో మౌలిక సదుపాయల కల్పన తో పాటు వాతావరణ సంరక్షణ ప్రజల ఆరోగ్య క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని స్వచ్ఛమైన వాతావరణ కొరకు ఆహ్లాదకరమైన పార్కుల సుందరికరణ పనులకు కృషిచేస్తున్నానని తెలిపారు. ఆయా పార్కుల్లో పచ్చదనం పెంపొందించడానికి మొక్కలను నాటి సంవృద్దిగా నీటి సదుపాయం కల్పించదానికి నూతన పవర్ బోర్ల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు అదునాతన వసతులతో కూడిన ఆహ్లాధకరమైనా సుందర ప్రకృతి వనం వంటి పార్కులను నిర్మిస్తున్నామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ ను పచ్చని పర్యావరణం గల గ్రీన్ సిటీ గా పునరుద్దరించడానికి కృషి చేస్తున్నారని తెలిపారు. కాప్రా డివిజన్ జిహెచ్ఎంసిలో మొదటి డివిజన్ కావటం తో రాష్ట్ర ప్రభుత్వ ప్రోత్సాహం పూర్తిగా లభిస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా అశోక్ ఎన్ క్లేవ్ ఎన్ ఆర్ ఐ కాలనీల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ కార్పొరేటర్ శ్రీ స్వర్ణరాజ్ శివమణిని సన్మానించి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమం లో యు బి డి మేనేజర్ లోకేష్ ,సిబ్బంది జి అజయ్, కాప్రా డివిజన్ కాంగ్రెస్ నాయకులు పడమటి మల్లారెడ్డి, బాబురావ్, నరేందర్ గౌడ్, సంతోష్ చారి కాలనీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం

- కార్పొరేటర్ వై.ప్రేమ్‌కుమార్



**అల్వాల్, మే 6 (నినాదం న్యూస్):** మల్కాజిగిరి ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ సత్తి రెడ్డి నగర్ నుండి లాలాపేట డివిజన్ లక్ష్మి నగర్ కాలనీ వాసుల ముంపు సమస్య శాశ్వత పరిష్కారం జరుగుతుందని కార్పొరేటర్ వై ప్రేమ్ కుమార్ తెలిపారు. కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ ప్రాంతంలో తీవ్ర సమస్యగా గతంలో ఉండేదన్నారు. లాలాపేట కార్పొరేటర్ , డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డితో కలిసి ఆరు నెలల క్రితం సంయుక్తంగా కాలనీలో పర్యటించే సమస్య పరిష్కారం కు సిద్ధం చేశామన్నారు. సుమారు 65 లక్షలు బాక్స్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేశారన్నారు. పనులు చురుగ్గా జరుగుతున్నాయని వర్షాకాలం ప్రారంభమయ్యే లోపు పూర్తి చేస్తామన్నారు. నిధులు మంజూరు చేసినటువంటి డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి గారికి కి డివిజన్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అధికారులతో కలిసి పరిశీలించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఈ ఈ లక్ష్మణ్, డీ ఈ లు లౌక్య,సువర్ణ, ఏ ఈ శ్రీకాంత్, నాయకులు బాబు, సత్యనారాయణ, సంపత్ రావు,ఉదయ్ కుమార్ తదితరులు ఉన్నారు

# విద్యార్థులు, యువత పుస్తక పఠనం అలవర్చుకోవాలి

- తెలంగాణ రాష్ట్ర మహిళ కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద



**కరీంనగర్, మే6 (నినాదం న్యూస్) :** విద్యార్థులు, యువతరం పుస్తక పఠనాన్ని అలవర్చుకోవాలని, తద్వారా జ్ఞానం పెంపొందుతుందని తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద అన్నారు. రామడుగు మండలం వెధిర గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గ్రంథాలయాన్ని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ నేరెళ్ల శారద మాట్లాడుతూ జీవితాన్ని చక్కగా మలుచుకునేందుకు పుస్తకం ఉపకరిస్తుందని అన్నారు. ఆడపిల్లలు, మహిళలకు ఎటువంటి ఆపద వచ్చినా కుటుంబ సభ్యురాలిగా సాయం చేస్తానని తెలిపారు. వెదిర సహా రామడుగు మండల అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని వివరించారు. జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ, పుస్తకాలు సమాజం పట్ల అవగాహనను, జ్ఞానాన్ని పెంచుతాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పుస్తక పఠనానికి ప్రత్యేక గదులు కేటాయిస్తున్నామని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న వేసవి శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, పుస్తక పఠనాన్ని అందరూ అలవర్చుకోవాలని, చెడు దుష్పరిణామాలను పుస్తకపఠనంతో దూరం చేయవచ్చని అన్నారు. నిత్యం పుస్తక పఠనంతో విద్యార్థులు తమ లక్ష్యాన్ని చేరుకోవాలని సూచించారు. అనంతరం వెదిర గ్రామానికి చెందిన కోరుకొండ పల్లవి, ప్రణీతలు ఇంటర్ లో రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించడంతో వారిని సన్మానించారు. లైబ్రరీ ఏర్పాటు చేసిన కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణను సత్కరించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, తహసీల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి, ఎం ఈఓ వేణు కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి, ప్రధానో పాధ్యాయులు రాజమౌళి పాల్గొన్నారు. కేరళ విద్యార్థినికి అభినందనలు తొమ్మి దవ తరగతి చదువుతున్న కేరళకు చెందిన విద్యార్థిని ఆకర్షణ సతీష్ ను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అభినందించారు. అందరికీ పుస్తకాలు అందాలన్న ఆలోచనతో చిన్న వయసులోనే ఇప్పటికి వివిధ ప్రాంతాల్లో 21 లైబ్రరీలు ఏర్పాటు చేశారని, 22వ లైబ్రరీని వెదిర ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

## లిక్కర్ వ్యాపారి బొంగోని రాజేందర్ ఇక లేరు

- రాజేంద్ర ఆత్మ శైవైక్యం చెందాలి
- పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్





**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్) :** జమ్మికుంట పట్టణానికి చెందిన ప్రముఖ లిక్కర్ వ్యాపారి బొంగోని రాజేందర్ సోమవారం అనారోగ్యంతో మృతి చెందారు. జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలకు లిక్కర్ వ్యాపారిగా సుపరిచితుడైన రాజేందర్ గత కొద్ది కాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం పట్టణంలోని తన నివాసంలో తుది శ్వాస విడిచారు. లక్కీ వైన్స్ రాజేందర్ గా పేరు పొందిన ఆయన మృతి విషయం తెలుసుకున్న పట్టణ ప్రజలు ఆయన నివాసానికి చేరుకొని ఘన నివాళులర్పించారు. రాజేందర్ మృతి విషయం తెలుసుకున్న ఆయన సమీప బంధువు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పిం చారు. పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పొన్నగంటి మల్లయ్య ఇల్లంతకుంట దేవస్థానం మాజీ చైర్మన్ దేశిని కోటి ఆయనకు ఘన నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అర్హులైన ప్రతి లబ్ధిదారునికి రేషన్ కార్డు

- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- సన్న బియ్యంతో నిరుపేద కుటుంబాల్లో ఆనందం
- కాంగ్రెస్ పార్టీ నాయకుడు పాతకాల అనిల్



**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్) :** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ వచ్చిందని ముఖ్యంగా పేదలకు రేషన్ షాపుల ద్వారా సన్నబియ్యాన్ని అందిస్తూ వారి కళ్ళల్లో ఆనందం చూసేలా రేవంత్ రెడ్డి సర్కార్ గొప్ప పథకానికి శ్రీకారం చుట్టిందని జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 15 వ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాతకాల అనిల్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ, గత పది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వలేదని పది సంవత్సరాలుగా ప్రజలు ఎదురు చూస్తున్నప్పటికీ అప్పటి ప్రభుత్వం అధికారులు స్పందించలేదని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందిస్తూ వారికి సన్నబియ్యాన్ని కూడా అందిస్తుందని ఆయన పేర్కొన్నారు. 15వ వార్డు ప్రజలు గతంలో రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకోగా అర్హులైన వారందరికి రేషన్ కార్డులు ఇప్పించడం జరిగిందని ఇంకెవరైనా అర్హులు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రేషన్ కార్డు పొందిన ప్రతి కుటుంబం సన్నబియ్యాన్ని రేషన్ షాప్ ల ద్వారా తీసుకొని కడుపునిండా భోజనం చేసి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు. వార్డులో ఏ సమస్య ఉన్న నా దృష్టికి తీసుకువస్తే నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ బాబు దృష్టికి తీసుకువెళ్లి ఆ సమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తానని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. వార్డు ప్రజల సంక్షేమమే తనకు ముఖ్యమని వారి ఆశీర్వాదం నాపై ఎల్లప్పుడూ ఉండాలని ఆయన కోరారు.

## ప్రతిభ ఉన్న విద్యార్థినికి ప్రోత్సాహం

- స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన రూ70వేల విమాన టికెట్ ను అందజేశారు
- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, మే 6(నినాదం న్యూస్) :** ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించి అండగా నిలవడంలో ముందుంటారని మరోసారి నిరూపించుకున్నారు చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళుతున్న విద్యార్థినిని ప్రోత్సహించి మరోసారి తన గొప్ప మనసును చాటుకున్నారు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం బూరుగుపల్లి గ్రామానికి చెందిన గడ్డం శతాక్షి కి లండన్ లోని గ్రీన్ విచ్ యూనివర్సిటీలో ఉన్నత చదువులు చదవడానికి అవకాశం వచ్చింది. ఉన్నత చదువుల కోసం శతాక్షి దేశాలకు వెళుతున్న విషయాన్ని స్థానికుల ద్వారా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దృష్టికి వచ్చింది. ప్రతిభ ఉన్న విద్యార్థులను ప్రోత్సహించడంలో ముందుండే ఎమ్మెల్యే మేడిపల్లి శతాక్షికి ఆర్థిక సహకారం అందజేయాలని నిర్ణయించుకున్నారు. మంగళవారం కరీంనగర్ లోని తన నివాసంలో శతాక్షిని అభినందించి, స్వంత ఖర్చులతో కొనుగోలు చేసిన రూ. 70 విలువైన విమాన టికెట్ ను అందజేశారు. ఖండాంతరాలు దాటి చదివి, నిర్మాత అంబేద్కర్ వలె భారతదేశానికి ఖ్యాతిని తీసుకురావాలని విద్యార్థినికి ఎమ్మెల్యే సూచించారు. విమాన టికెట్ను అందజేసిన ఎమ్మెల్యేకు శతాక్షీ కృతజ్ఞతలు తెలిపారు. కాగా విద్యార్థినిని ప్రోత్సహించి ఆర్థిక సహకారం అందజేసిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంను మండల ప్రజలు అభినందించారు.

## హిందూ ఎక్తా యాత్ర పోస్టర్ ఆవిష్కరణ



**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్) :** ఇల్లందకుంట మండల కేంద్రంలో మే 22 గురువారం రోజున జరిగే హనుమాన్ జయంతి సందర్భంగా జరిగే హిందూ ఎక్తా యాత్ర పోస్టర్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బీజేపీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ లో జరిగే మే 22 హనుమాన్ జయంతి రోజున జరిగే హిందూ ఎక్తా యాత్ర లో హిందూ బంధువులు అందరూ తప్పకుండా పాల్గొనాల్సిందిగా కోరడం జరిగింది కార్యక్రమంలో గుత్తికొండ రాంబాబు, అబ్బిడి తిరుపతి రెడ్డి, తడిగొప్పుల రమేష్,నల్ల లింగారెడ్డి, తాళ్ల లావణ్య,రావుల విజయ్ బాబు, మురహరి గోపాల్, మురహరి శంకర్,మట్ట పవన్ రెడ్డి, కొక్కుల దేవేందర్, చదువు సాయిరెడ్డి, వలసాని సునీల్, ఇంగ్లీ రమేష్, జోడు సంపత్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గురుకుంట్ల అనిల్, రావుల అశోక్ మరియు హనుమాన్ స్వాములు పాల్గొన్నారు

## భారత్ పాకిస్తాన్ల మధ్య యుద్ధ వాతావరణం

- ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్



**కరీంనగర్, మే 6(నినాదం న్యూస్) :** ఏప్రిల్ 22న పహేల్ గంలో తీవ్రవాదుల దాడి జరిగిన తర్వాత ఇటు భారతదేశం అటు పాకిస్తాన్ ల మధ్య ఒక యుద్ధ వాతావరణం ఏర్పడ్డదని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. మంగళవారం ప్రజామిత్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏప్రిల్ 24 న హెూం మంత్రిత్వ శాఖ ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశంలో జూన్ 2014 నుండి మే 2024 వరకు జరిగిన ఉగ్రవాద సంఘటనల వివరాలు ఇవ్వడం జరిగిందన్నారు. 1643 ఉగ్రవాద సంఘటనలు సంభవించాయన్నారు. 1925 సొరబాటు ప్రయత్నాలు జరిగాయని తెలిపారు. 726 ప్రయత్నాలు సఫలం అయినాయి, ఉగ్రవాద దాడుల్లో 576 మంది భద్రత దళ సిబ్బంది మరణించారు. ఇలాంటి చర్యలు పాకిస్తాన్ అనే దేశం 1947లో భారతదేశం నుంచి విడిపోయినప్పటి నుంచి ఇప్పటివరకు ఇలాంటి చర్యలకు పాల్పడుతూనే ఉందన్నారు. ఒక మాజీ ప్రధానమంత్రి బెనజీర్ భుట్టో ను చంపివేశారు, ఇంకో మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ జైల్లో పెట్టారు ఇది ఆ దేశ రాజకీయ పరిస్థితి అన్నారు. ఇప్పుడు భారతదేశ ముందున్న సవాల్ ఏదో ఒక రాజకీయ పార్టీకి సంబంధించింది కాదన్నారు. ఇది 140 కోట్ల భారత ప్రజలు, భారత ప్రభుత్వానికి సంబంధించినటువంటి విషయం అన్నారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వాము అన్ని రాజకీయ సామాజిక పక్షాల ఏకాభిప్రాయం తీసుకొని పాకిస్తాన్ తీవ్రవాదంపై తగు చర్యలు తీసుకోవాలని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమక్రటిక్ ఫ్రంట్ విజ్ఞప్తి చేస్తుందన్నారు .ఈ మీడియా సమావేశంలో కొంపెల్లి రవీందర్, సిగిరి శ్రీధర్, బైరం రాజేందర్, గజ్జల రవీందర్ లు పాల్గొన్నారు.

## దుబ్బ మల్లన్న ఆలయ అభివృద్ధికి సహకరించండి

- మున్సిపల్ కమిషనర్ కు వినతి



**జమ్మికుంట, మే6 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మున్సిపల్ పరిధి లోని ధర్మారం గ్రామ శివారులో గల శ్రీ దుబ్బ మల్లన్న స్వామి ఆలయ అభివృద్ధికి సహకరించాలని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి ఆయాజ్ కు వినతిపత్రం సమర్పించిన ఆలయ పూజారులు మేడిపల్లి వెంకన్న, ఓదెలు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఎంతో పురాతన చరిత్ర కలిగిన శ్రీ దుబ్బ మల్లన్న ఆలయ ప్రాంగణంలో విద్యుత్తు లైట్లు అమర్చాలని ఆలయం ముందర భాగం వెనుక భాగాన విద్యుత్తు లైట్లు ఏర్పాటు చేస్తే భక్తులకు సౌకర్యంగా ఉంటుందని వారు మున్సిపల్ కమిషనర్ కు విన్నవించగా వెంటనే స్పందించిన కమిషనర్ ని పిలిచి అక్కడ విద్యుత్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సూచించినట్లు వారు తెలిపారు. సమస్యను విన్నవించిన వెంటనే స్పందించిన మున్సిపల్ కమిషనర్ కు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఆలయ అభివృద్ధి విషయంలో సహాయ సహకారాలు అందించిన మున్సిపల్ బిల్ కలెక్టర్ మేడిపల్లి మొగిలయ్యకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి శ్రీనివాస్ కుమారస్వామి రాజు రాసమల్ల మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## విత్తనాల కొనుగోళ్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి

- మండల వ్యవసాయ అధికారి ఎండీ ఖాదర్ హుస్సేన్



**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్) :** రైతులు విత్తనాల కొనుగోలులో తగిన జాగ్రత్తలు తీసుకోవాలనీ జమ్మికుంట మండల వ్యవసాయ అధికారి ఎండి ఖాదర్ హుస్సేన్ అన్నారు. జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ రైతు వేదిక పరిధిలో రాబోవు వానాకాలం సీజన్ కి సంబంధించి రైతులు పత్తి, వరి విత్తనాలు కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్ రైతులకు అవగాహన కల్పించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు విత్తనాలు కొనుగోలు సమయంలో తప్పనిసరిగా లైసెన్స్ కలిగిన డీలర్ల దగ్గర్నుంచి మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. కొనుగోలు చేసిన ప్రతి విత్తనం ప్యాకెట్ కు తప్పనిసరి రసీదు తీసుకోవాలనీ లాట్ నెంబర్ వివరాలు ఉన్నా రసీదు ను పొందాలని తెలిపారు. అనధికారిక వ్యక్తుల నుంచి ఎలాంటి విత్తనాలు కొనుగోలు చేయరాదని తెలియజేశారు. ఎట్టి పరిస్థితుల్లో లూస్ పత్తి విత్తనాలు కొనుగోలు చేయరాదనీ అన్ని బిజీ పత్తి విత్తనాల రకాలు దాదాపుగా ఒకే రకమైన దిగుబడి సామర్థ్యాన్ని కలిగి ఉంటాయని రైతులు కేవలం కొన్ని రకాల పత్తి విత్తనాలు మాత్రమే అధిక దిగుబడి ఇస్తున్నాయని అపోహపడి వాటి కోసము బ్లాక్ మార్కెట్లో కొనుగోలు చేయరాదని సూచించారు. పత్తి విత్తనాలు మే నెలలో వర్షాలు పడకముందే పెట్టడం వల్ల ఎండ తీవ్రతకు వాటి యొక్క మొలక సామర్థ్యం దెబ్బ తినే అవకాశం ఉంది కాబట్టి సరైన వర్షాలు పడిన తర్వాత మాత్రమే రైతులు పత్తి విత్తనాలు వేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తరణ అధికారి మహేందర్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ సిహెచ్ రాజును సన్మానించిన యూత్ కాంగ్రెస్ నేతలు



**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండల తహసిల్దార్ గా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన చలమల్ల రాజును ఎమ్మార్వో కార్యాలయంలో యువజన కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ ఆధ్వర్యంలో యువజన కాంగ్రెస్ కమిటీలు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ మాట్లాడుతూ జమ్మికుంట పట్టణ మండల ప్రజలకు ఏ సమస్య వచ్చినా సకాలంలో స్పందించి ఆ సమస్యను వెంటనే పరిష్కరించే విధంగా సహకరించి మెరుగైన సేవలు అందించాలని వారు కోరారు. ఈ కార్య క్రమం లోబీ యువజన కాంగ్రెస్ జిల్లా కమిటీ జనరల్ సెక్రెటరీ చైతన్య రమేష్, సంధ్యా నవీన్, సెక్రటరీ సజ్జు అసెంబ్లీ ఉపాధ్యక్షురాలు నాగమణి, ప్రధాన కార్యదర్శి అజయ్, కార్యదర్శులు గొడుగు మానస, రోమాల రాజ్ కుమార్, పాతకాల రమేష్, మండల కమిటీ ఉపాధ్యక్షులు వినయ్, శ్యామ్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, కార్యదర్శులు రవి, అజయ్, 15వ వార్డు అధ్యక్షులు మైస సురేష్, యువజన నాయకులు ప్రవీణ్, జావీద్, శివ, శ్రీకాంత్, భాను, పవన్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి



**కరీంనగర్, మే 6(నినాదం న్యూస్) :** కరీంనగర్ పట్టణం కోతిరాంపూర్ లోని సుజుకి షోరూం వద్ద గల యూటర్న్ వద్ద నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల నివారణ కోసం తగిన చర్యలు తీసుకోవాలని మంగళవారం రోజున 9వ డివిజన్ బిజెపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ మాసం గణేష్ మున్సిపల్ కమిషనర్ ను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇక్కడ జరుగుతున్న ప్రమాదాలపై గతంలో అనేక ఫిర్యాదులు చేస్తే అక్కడి ప్రాంతంలో జీబ్రా లైన్స్ వేశారు . కానీ రాత్రుళ్ళు అవి కనపడక స్పీడ్ గా వస్తున్న వాహనాల వల్ల యాక్సిడెంట్స్ జరుగుతున్నాయని వివరించారు. ఇటీవల జరిగిన అక్కడ జరిగిన ఒక వ్యక్తి మృతి చెందగా మరొకరు తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. ప్రధానంగా ఈ ప్రాంతం మీదుగా హైదరాబాద్, వరంగల్ లకు అనునిత్యం వందలాది వాహనాలు రాకపోకలు కొనసాగుతాయని, అయితే వాహనాలు స్పీడ్ గా రావడం, యూటర్న్ వద్ద తగిన ప్రమాద నివారణ చర్యలు లేకపోవడంతో ఈ ప్రాంతం యాక్సిడెంట్ స్పాట్ గా మారిందన్నారు.. ముఖ్యంగా రాత్రి వేళలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని, అందుకే ఇక్కడి ప్రాంతంలో వాహనాల వేగాన్ని నియంత్రించడానికి, స్పీడ్ లిమిట్ పెట్టడంతోపాటు ప్రమాదా నివారణకు బ్లింకింగ్ లైట్స్ , స్టాపర్లు , స్పీడ్ బ్రేకర్లు , తగిన సూచికలు ఏర్పాటు చేయాలని కోతి రాంపూర్ తొమ్మిదవ డివిజన్ ప్రజల పక్షాన ఆయన కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

## పాకిస్థాన్ జాతీయులను దేశం నుండి బహిష్కరించాలి

- తహసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన బీజేపీ నేతలు



**జమ్మికుంట, మే 6 (నినాదం న్యూస్) :** పాకిస్తాన్ జాతీయలను భారత దేశం దేశం నుండి బహిష్కరించాలని బిజెపి పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు కోలకాని రాజు ఆధ్వర్యంలో బిజెపి నాయకులు మంగళవారం జమ్మికుంట తహసిల్దార్ రాజుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు కొలకాని రాజు, ఆకుల రాజేందర్ మాట్లాడుతూ కాశ్మీర్ లోని పహల్గాం లో ఏప్రిల్ 22 రోజున పాకిస్థాన్ ఐఎస్ఐ శిక్షణ పొందిన మతోన్మాద ఉగ్రవాదులు భారతీయులపై ముఖ్యంగా హిందువుల పై కాల్పులు జరిపి 26 మంది అమాయకులను చంపిన చర్యను యావత్ భారత దేశం ముక్తకంఠంతో ఖండించిందని, ప్రపంచ దేశాలు కూడా ఈ చర్యను ఖండించాయనీ, ఇలాగే పాక్ కవ్విం పు చర్యలకు పాల్పడితే భారత్ యుద్ధం ప్రకటిస్తే అమెరికా , జపాన్, ఇజ్రా యెల్ మెజారిటీ దేశాలు పాకిస్థాన్ నీ ప్రపంచ పటంలో లేకుండా చేస్తామని బహిరంగంగా మద్దతు ప్రకటించాయని తెలిపారు. కానీ ఇక్కడున్న రాష్ట్ర ప్రభుత్వాలు బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, కర్ణాటక, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాలు పాక్ జాతీ యుల ను గుర్తించడంలో మీనమేషాలు లెక్కించడం శోచనీయం అని అన్నారు. ఇప్ప టికైనా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పాక్ జాతీయుల ను అన్ని జిల్లాల్లో దేశం నుంచి తరిమి కొట్టాలని అన్ని రాష్ట్రాలకు నరేంద్ర మోడీ ప్రభుత్వం కేంద్ర హెూం శాఖ ఏప్రిల్ 25 న ఇచ్చిన ఆదేశాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిర్ణ యం తీసుకుని పాకిస్థాన్, బంగ్లాదేశ్ ఇతర దేశాల జాతీయుల ను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారిని వారి దేశాలకు పంపేందుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా ఓబీసీ ప్రధాన కార్య దర్శి ఆకుల రాజేందర్, కైలాసకొటి గణేష్, రాజేష్ ఠాకూర్, గండ్ల సంపత్, మోతె స్వామి, ఎదులాపురం అశోక్, ఇటుకాల స్వరూప, బచ్చు శివన్న, పల్లపు రవి, మోడం రాజు, రాకేష్ ఠాకూర్, రాము, కనుమల్ల లక్ష్మి, కేస స్వరూప, పొనగంటి రవి, ఉడు గుల మహేందర్, గంగాభవాని, కొండ్ర సులోచన, అప్పాల రవిందర్, ముకుందా సుధాకర్, కొండపర్తి ప్రవీణ్, రాచపల్లి ప్రశాంత్, శ్రీవర్తి అఖిల్ పాల్గొన్నారు.

## బ్లాక్ కరెన్సీ పేరుతో నయా మోసం : నిందితుల అరెస్ట్



**వెల్గటూర్, మే6(నినాదం న్యూస్) :** బ్లాక్ కరెన్సీ పేరుతో అమాయకులను మోసం చేస్తున్న ముఠాను జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. కెమికల్స్ ఉపయోగించి బ్లాక్ కరెన్సీని ఒరిజినల్ నోట్లుగా మారుస్తామని చెప్పి పలువురిని మోసం చేస్తున్న గ్యాంగ్ కటకటాల పాలైంది. మండలంలోని చేగ్యం గ్రామానికి చెందిన రామిళ్ళ విజయ్ సాగర్ అనే వ్యక్తిని బ్లాక్ కరెన్సీ పేరుతో ఎనిమిది మంది నిందితులు 7 లక్షల రూపాయలకు టోకరా వేశారు. వెల్గటూర్ పోలీస్ స్టేషన్ లో డీఎస్పీ రఘు చందర్ సిఐ రాం నర్సింహ రెడ్డి,ఎస్సై ఉమా సాగర్ లతో కలిసి పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డీఎస్పీ రఘు చందర్ మాట్లాడుతూ.. చేగ్యం గ్రామానికి చెందిన విజయ్ సాగర్ కు తుంగూర్ కి చెందిన కంది నరేష్ అనే వ్యక్తి ద్వారా అదే గ్రామానికి చెందిన పాలాజీ శ్రీనివాస్ ను పరిచయం చేశాడు. వీరు ఎంబడి మల్లేష్,అల్తపు రాజు,మగ్గిడి కిషన్ లను పరిచయం చేసి,వారికి కొన్ని కంపెనీలు ఉన్నాయని బాధితునికి నమ్మ బలికారు. కొన్ని కెమికల్స్ లో బ్లాక్ కరెన్సీని మించితే ఒరిజినల్ నోట్లుగా మారుతాయని తన ముందు కొన్ని బ్లాక్ కరెన్సీని నుంచి తీసి ఒరిజినల్ నోట్లుగ మారాయని నిజమైన నోట్లు ఇచ్చి బలంగా నమ్మకం కల్పించారు. నమ్మకం కుదిరాక లక్ష రూపాయలకు 5 లక్షల చొప్పున ఇస్తామని,7 లక్షలకు ,35 లక్షలు ఇస్తామని చెప్పారు. ఇందులో భాగంగా గత మార్చి 4 వ తేదీన విజయ్ సాగర్ ఇంటికి బైక్ పైన కంది నరేష్,శ్రీనివాస్, రాజు,బియ్యాల నవీన్, మగ్గిడీ కిషన్, ఎంబడీ మల్లేష్ లు కారు లో వచ్చారు. అక్కడ వారి కారులో చిన్న పిల్లలు ఆడుకునే 500 రూపాయల బొమ్మ కరెన్సీ నోట్లను ఒక బ్యాగ్ లో చూపించారు. అప్పుడు అక్కడికి పోలీ సులమని చెప్పి కడెం మండలం కల్లెడ గ్రామానికి చెందిన వెంబడి రాజశే ఖర్,జన్నారం మండలానికి చెందిన కార్తీక్ అనే వ్యక్తులు వచ్చి బెదిరించగా.. ఎంబడి మల్లేష్ అనే వ్యక్తి మేము పోలీసులతో మాట్లాడ తామని బాధితుడిని కొంత దూరం వెళ్ళమని చెప్పి అక్కడి నుండి అందరూ నిందితులు 7 లక్షల రూపాయలతో పరారయ్యారు. బాధితుడు తన 7 లక్షల రూపాయలను ఇవ్వా లని ఫోన్ ద్వారా వారిని కోరగా డబ్బులు అడిగితే చంపేస్తామని హెచ్చ రించారు. నమ్మదగిన సమాచారం మేరకు పోలీ సులకు మంగళవారం స్థంభం పల్లి సమీపంలో హరిత హెూటల్ వద్ద వాహన తనిఖీల్లో నిందితుల్లో ఐదుగురిని శ్రీనివాస్, రాజు,మల్లేష్, రాజశేఖర్, కంది నరేష్ లను పట్టుకుని వారి వద్ద నుండి ఆల్టో కారు,5 సెల్ ఫోన్లు,2.04.000/- నగదు,6 బ్లాక్ కరెన్సీ నోట్లు,570 పిల్లలు ఆడుకునే బొమ్మ కరెన్సీ నోట్లు,ఒక బైక్ స్వాధీనం చేసుకు న్నారు. పరారీలో ఉన్న మిగతా ముగ్గురు నిందితులు మగ్గిడి కిషన్,బియ్యాల నవీన్, కార్తీక్ లను కూడా త్వరలోనే పట్టుకుంటామని డీఎస్పీ రఘు చందర్ వెల్లడించారు. నిందితులను చాక చక్యంగా పట్టుకోవడం లో కృషి చేసిన ధర్మపురి సిఐ రాం నర్సింహ రెడ్డి,స్థానిక ఎస్సై ఉమా సాగర్,ఎస్సై లు శ్రీధర్ రెడ్డి,ఉదయ్ కుమార్,కానిస్టేబుల్ లో ఆధిల్,కిరణ్ లను డీఎస్పీ అభినందించారు.

## చర్మంపై ఇలాంటి లక్షణాలు
# కనిపిస్తున్నాయా..?
### వామ్మో.. ప్రమాదకర కాలేయ వ్యాధికి సంకేతం కావచ్చు..!

కాలేయం మన మొత్తం శరీరాన్ని జాగ్రత్తగా చూసుకుంటుంది. కాలేయంలో ఏదైనా ఇన్ఫెక్షన్ ఉంటే, దాని ప్రభావం మొత్తం శరీరంపై కనిపిస్తుంది. కొన్నిసార్లు ఈ ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. లివర్ ఇన్ఫెక్షన్ చర్మంపై కూడా చాలా చెడు ప్రభావాన్ని చూపుతుంది. కాలేయ సంక్రమణ లక్షణాలు కనిపిస్తే, వెంటనే వైద్యులను సంప్రదించి చికిత్సను పొందాలి.. కాలేయ ఇన్ఫెక్షన్ పెరిగితే, అనేక తీవ్రమైన వ్యాధులు మిమ్మల్ని చుట్టుముట్టవచ్చు. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉన్నప్పుడు, చర్మంపై కొన్ని లక్షణాలు కనిపిస్తాయి. ఈ లక్షణాలను తేలికగా తీసుకోకూడదంటున్నారు వైద్య నిపుణులు.. కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉంటే చర్మంపై ఎలాంటి లక్షణాలు కనిపిస్తాయి.. వైద్య నిపుణులు ఏం చెబుతున్నారు.. వివరాలను తెలుసుకోండి..



కాలేయంలో ఇన్ఫెక్షన్ ఉంటే, అనేక చర్మ సంబంధిత వ్యాధులు వస్తాయి. చర్మంపై ఎర్రటి దద్దుర్లు రావడంతో పాటు, అవి దురదను కూడా కలిగిస్తాయి. శరీరంలో ఎక్కడైనా దురద ఎక్కువసేపు కొనసాగితే, కాలేయాన్ని ఖచ్చితంగా తనిఖీ చేయాలి. చర్మం దురదను ఎక్కువసేపు నిర్లక్ష్యం చేస్తే, అది తీవ్రమైన కాలేయ వ్యాధికి దారితీస్తుంది. దీనితో పాటు, కామెర్లు కూడా సంభవించవచ్చు. కాలేయ ఇన్ఫెక్షన్ కారణంగా కూడా అనేక ప్రాణాంతక వ్యాధులు సంభవిస్తాయి. వీటిలో హెపటైటిస్ %-% లివర్ సోరియాసిస్ కూడా ఉన్నాయి.


చర్మంపై తీవ్ర ప్రభావం..

కాలేయం ఒకే సమయంలో బహుళ పాత్రలను పోషిస్తుంది. ఆహారం, నీరు, విష పదార్థాలను ఫిల్టర్ చేసి తొలగించడానికి ప్రత్యేకంగా పనిచేస్తుంది. ఈ విధుల్లో ఏదైనా ఆటంకం ఏర్పడితే, దాని ప్రభావాలు చర్మంపై కనిపించడం ప్రారంభిస్తాయి. కాలేయ పనితీరు తగ్గినప్పుడు, చర్మంపై దురదతో కూడిన దద్దుర్లు కనిపిస్తాయి. దీనితో పాటు, చర్మంపై పాచెస్ లాగా కనిపించే దద్దుర్లు కూడా ఉంటాయి. ఇది శరీరంలో ఎక్కడైనా జరగవచ్చు. ఇవి నిరంతరం దురదకు కారణమవుతాయి. ఈ మొటిమలను గీకడం ద్వారా, అవి పెరిగి పెద్ద ప్రదేశంలో వ్యాపిస్తాయి. ఈ వ్యాధి కాలేయం పనితీరు తగ్గడం వల్ల వస్తుంది. కాలేయానికి చికిత్స చేయకపోతే ఈ వ్యాధి పూర్తిగా తగ్గదు.

ఏం చేయాలి..

చర్మంపై అలెర్జీ లేదా దురద దద్దుర్లు ఉంటే, వాటికి చికిత్స చేయించుకోవడంతో పాటు, మీ కాలేయాన్ని కూడా తనిఖీ చేయించుకోండి. దీనితో పాటు, మీ దినచర్య, ఆహారాన్ని మార్చుకోండి. మీ ఆహారంలో వేయించిన, కారంగా ఉండే ఆహారాన్ని నివారించండి. మద్యం, పొగాకు సేవించడం మానేయండి. దీనితో పాటు, కాకరకాయ, లీక్స్, జిన్సెంగ్, పుదీనా, మొక్కజొన్న, కూరగాయలు లాంటివి ఆహారంలో చేర్చుకోండి. దీనితో పాటు, శరీరాన్ని డీహైడ్రేషన్ బారిన పడనివ్వకండి.. తగినంత నీరు త్రాగుతూ ఉండండి. దీనితో పాటు, మీ దినచర్యను క్రమబద్ధీకరించుకోండి.. వ్యాయామం చేయండి.

## బాబోయ్ తలనొప్పి
# భరించలేకపోతున్నారా..?



ఈ టిప్స్ పాటిస్తే ఐదు నిమిషాల్లో మైగ్రేన్, తలనొప్పి మాయం ..! మైగ్రేన్ అనేది ఒక రకమైన తలనొప్పి. ఇది సాధారణంగా తలలో ఒక వైపు తీవ్రమైన నొప్పిని కలిగిస్తుంది. కొన్నిసార్లు వికారం, వాంతులు, కాంతి, శబ్దాలకు సున్నితత్వం వంటి లక్షణాలు కూడా ఉంటాయి.

మైగ్రేన్ తలనొప్పులు కొన్ని గంటల నుండి కొన్ని రోజుల వరకు ఉంటాయి. తలనొప్పి సాధారణంగా తలకు రెండు వైపులా నొప్పిని కలిగిస్తుంది. నొప్పి తీవ్రత తేలికపాటి నుండి మితంగా ఉంటుంది. కానీ మైగ్రేన్లు అలా కాదు. అవి కొన్ని గంటల నుండి కొన్ని రోజుల వరకు ఉంటాయి. ఇది ఒత్తిడి, అలసట, నిర్జలీకరణం, నిద్ర లేకపోవడం లేదా కండరాల ఉద్రిక్తత వంటి అనేక కారణాల వల్ల సంభవించవచ్చు. వేధించే మైగ్రేన్ సమస్యకు కొన్ని ఇంటి నివారణలు అద్భుతంగా పనిచేస్తాయని నిపుణులు చెబుతున్నారు. అవేంటో ఇక్కడ తెలుసుకుందాం..

మైగ్రేన్ తలనొప్పిని తగ్గించడానికి కొన్ని ఇంటి నివారణలు ఇక్కడ ఉన్నాయి. డీహైడ్రేషన్ వల్ల మైగ్రేన్లు వస్తాయి. అందువల్ల, తలనొప్పి వచ్చినప్పుడు పుష్కలంగా నీరు త్రాగటం చాలా ముఖ్యం. అలాగే, తలకు కోల్డ్ కంప్రెస్ వేయడం వల్ల రక్త నాళాలు సంకోచించి నొప్పి తగ్గుతుంది. మెడ వెనుక భాగంలో వెచ్చని కంప్రెస్‌ను వర్తింపజేయడం వల్ల కండరాలు సడలించబడతాయి. నొప్పి తగ్గుతుంది. ఇకపోతే, మైగ్రేన్ తలనొప్పికి అల్లం కూడా చక్కటి పరిష్కారంగా పనిచేస్తుంది. అల్లం యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటుంది. ఇది వికారం, నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది.

అల్లం టీ లేదా అల్లం ముక్క నమలడం వల్ల కూడా మైగ్రేన్ తలనొప్పి నుంచి ఉపశమనం లభిస్తుంది. లావెండర్ ఆయిల్ వాసన చూడటం లేదా తలకు మసాజ్ చేయడం వల్ల కూడా కొంతవరకు నొప్పి తగ్గుతుంది. లేదంటే, నుదురు, మెడపై పుదీనా నూనెను మసాజ్ చేయడం వల్ల నొప్పి తగ్గుతుంది. మెగ్నీషియం లోపం వల్ల మైగ్రేన్లు వస్తాయి. కాబట్టి, మెగ్నీషియం అధికంగా ఉండే ఆహారాలు తీసుకోవడం మంచిది. కొద్ది మొత్తంలో కెఫిన్ మైగ్రేన్ నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. అయితే, ఎక్కువ కెఫిన్ తలనొప్పిని మరింత తీవ్రతరం చేస్తుంది అనే విషయం తప్పనిసరిగా గుర్తుపెట్టుకోవాలి. ఇకపోతే, ముఖ్యంగా మైగ్రేన్‌తో ఇబ్బంది పడేవారు ప్రశాంత వాతావరణంలో విశ్రాంతి తీసుకోవడం వల్ల నొప్పి తగ్గుతుంది. అదేవిధంగా, యోగా, ధ్యానం ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడతాయి.

## చిగురించని
## అడవి బిడ్డల
# ఆశలు



### కరువులో బతుకు దెరువుపై దెబ్బ
### అమ్ముడుపోని తునికాకు యూనిట్లు
### గిరిజన బిడ్డల 'ఉపాధి'కి గండి
### తునికాకు సేకరణపై నీలినీడలు



ప్రతి ఏడాది తునికాకు సేకరణతో ఉపాధి పొందే అడవి బిడ్డల ఆశలు ఆవిరయ్యాయి. గిరిజనులు వరంగా భావించే తునికాకు సీజన్‌పై నీలి నీడలు అలుముకున్నాయి. మే మొదటి వారంలో ఆకు సేకరణ ప్రారంభం కావాల్సి ఉండగా యూనిట్లు అమ్ముడుపోక పోవడంతో గిరిజన బిడ్డలు దిక్కులు చూడాల్సిన పరిస్థితులు దాపురించాయి. ప్రతి ఏటా వేసవి సీజన్‌లో పెట్టుబడి లేని పంటగా భావించే తునికాకు నిరుపేద కూలీలకు ఆధారంగా నిలుస్తుందని బావిస్తే వ్యాపారుల అనాసక్తి కారణంగా ఉపాధికి దెబ్బ పడింది. వేలాది కుటుంబాలకు ఉపాధినిచ్చే తునికాకు సేకరణ ఈసారి టెండర్లు పూర్తిస్థాయిలో అమ్ముడు పోక సేకరణకు గ్రహణం పట్టినట్లు అయ్యింది. ఈ సీజన్‌లో చిన్న, పెద్దా తేడా లేకుండా గిరిజన బిడ్డలు ఉపాధి పొందుతారు. ప్రకృతి పరంగా వచ్చే ఈ ఆదాయం ఈసారి దూరమైందని గిరిజన కూలీలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేలాది మంది రైతులు, కూలీలు వ్యవసాయేతరులకు ఈ సీజన్ ఆదుకోలేక పోతున్నది. ఈ ఏడాది జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిదిలోని భూపాలపల్లి, మహాదేవపూర్ డివిజన్‌ల పరదిలో 30 యూనిట్లకు 10 యూనిట్లు మాత్రమే అమ్ముడు పోగా మిగతా 20 యూనిట్లు అమ్ముడు పోకపోవడంతో అడవి బిడ్డల ఆశలు ఆవిరయ్యాయి.

–జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం)





గిరిజన బిడ్డల ఉపాధిపై దెబ్బ

ఈసారి ప్రభుత్వం తునికాకు టెండర్ల కోసం వ్యాపారులను ఐదు సార్లు టెండర్లకు పిలిచిన యూనిట్ల కొనుగోలుపై వ్యాపారులు అనాసక్తి చూపడంతో తునికాకు సేకరణకు గిరిజనులు దూరం కానున్నారు. దీంతో గిరిజనులు ఉపాధి మార్గం కోల్పోయి ఆదాయంపై నీలినీడలు అలుముకున్నాయి. నెల రోజుల పాటు ఉపాధి పొందే ఈ సీజన్ గిరిజనులకు అందకుండా పోతుంది. ఈ సీజన్లో అడవి బిడ్డలు చిన్నా, పెద్దా తేడా లేకుండా తునికాకు సేకరించి వేలాది రూపాయలు సంపాదించి వ్యవసాయ పనులు, పిల్లల చదువులకు ఉపయోగించేవారు. అడవిబిడ్డల ఇంట్లో జరిగే ప్రతి కార్యక్రమాలకు ఆర్థికంగా అండగా ఈ సీజన్ ఉపయోగపడేది.

యూనిట్లు 30
అమ్ముడు పోయినవి10

జయశంకర్ భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా మొత్తం 30 యూనిట్లు ఉండగా కేవలం 10 యూనిట్లు మాత్రమే అమ్ముడు పోయాయి. కాటారం రేంజ్ పరిధిలో వీరాపూర్, చింతకాని బీ యూనిట్లలో, మహదేవపూర్ రేంజ్ లో ఎలికేశ్వరం, పల్గుల యూనిట్లలో, పెగడపల్లి రేంజ్‌లో సింగంపల్లి, రెడ్డిపల్లి యూనిట్లలో, పలిమెల రేంజ్ పరిధిలోని నీలంపల్లి యూనిట్ లో, దూదేకులపల్లి రేంజ్ పరిధిలో సింగారం, బయ్యక్కపేట, కొయ్యూరు రేంజ్ పరిధిలోని తాడిచర్ల యూనిట్ లో తునికాకు సేకరణ జరుగుతుందని అటవీశాఖ అధికారులు తెలిపారు. మిగతా యూనిట్లు అమ్ముడు పోకపోవడంతో ఆ యూనిట్ల పరిదిలో ఆకు సేకరణ జరుగక కూలీలు నష్టపోతున్నారు.

50 ఆకుల తునికాకు కట్ట రేటు రూ. 3.30 పైసలు

గత సీజన్ లో 50 ఆకుల కట్టకు కూలీలకు రూ.3మాత్రమే చెల్లించగా ఈసారి కట్టకు 30పైసలు మత్రమే పెంచింది. ఎక్కువగా ఆకు సేకరణపై ఆసక్తి పెంచేలా ప్రభుత్వం ఈసారి ధర పెంచుతుందని ఆశించిన కూలీలు 30 పైసలతోనే సరిపెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ సీజన్లో ఒక్కో కుటుంబం రూ. 15వేల నుంచి రూ. 25వేల వరకు సంపాదిస్తారు.కూలీలే కాకుండా యువకులు, విద్యార్థులు తునికాకు కల్లాలపై పని చేసి యువకులు వేల రూపాయల ఉపాధి పొందుతారు. అయితే ఆకు సేకరణలో కూలీల శ్రమను గుర్తించి కనీసం కట్టకు రూ.5లు చెల్లిస్తే బాగుంటుందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.

నినాదం మార్కెట్

NINADAM
# MARKET

## పిల్లలకూ పీపీఎఫ్ ఖాతాలు..
# నిబంధనలు ఏమి చెబుతున్నాయంటే..?

భారత ప్రభుత్వం 1968 జూలై ఒకటిన పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్ పథకాన్ని ప్రారంభించింది. పెట్టుబడిదారులకు ఆకర్షణీయమైన రాబడితో పాటు పన్ను ప్రయోజనాలను అందిస్తుంది.

అయితే పెట్టుబడిదారులు తమ మైనర్లయిన పిల్లల పేరుమీద కూడా పీపీఎఫ్ ఖాతాను తెరవొచ్చు. ఆ ఖాతాకు మీరే సంరక్షకులుగా ఉంటారు. అయితే మీ ఖాతాతో పాటు మీ పిల్లల ఖాతాలో వార్షిక డిపాజిట్ రూ.1.50 లక్షలకు మించకూడదు. ఉదాహరణకు మీ సొంత పీపీఎఫ్ ఖాతాలో రూ.1 లక్ష పెట్టుబడి పెడితే, అదే ఏడాది పిల్లల ఖాతాలో రూ.50 వేలు మాత్రమే జమచేయాలి.

నిబంధనల ప్రకారం ఒక వ్యక్తి తన పేరుమీద ఒక పీపీఎఫ్ ఖాతాను మాత్రమే తెరవొచ్చు. వేర్వేరు పోస్టాఫీసులు, బ్యాంకులను సంప్రదించినా రెండో ఖాతా ఇవ్వరు. ఒక వేళ తెరిచినా ఆ అదనపు ఖాతా చెల్లదు. ఒకవేళ అనుకోకుండా రెండో ఖాతాను



తెరిస్తే సంబంధిత బ్యాంకు, పోస్టాఫీసు, ఆర్థిక మంత్రిత్వ శాఖకు తెలియజేయండి. వెంటనే రెండో ఖాతాను మూసివేస్తే, మీ డిపాజిట్ ను వెనక్కు ఇచ్చేస్తారు. కానీ ఆ మొత్తంపై వడ్డీ మాత్రం ఇవ్వరు.

ప్రభుత్వ మద్దతుతో కూడిన దీర్ఘకాలిక పొదుపు పథకమైన పీపీఎఫ్ భారతీయ పౌరులందరికీ అందుబాటులో ఉంది. పెద్దలతో పాటు పిల్లల పేరు మీద కూడా వీటిని తెరవొచ్చు.

వార్షిక డిపాజిట్ గా కనీసం రూ.500 చేయాలి. గరిష్ఠంగా రూ.1.50 లక్షలకు మించకూడదు. ఏడాదికి 12 వాయిదాల్లో వీటిని చెల్లించవచ్చు.

పీపీఎఫ్ ఖాతా కాలపరిమితి 15 ఏళ్ల పాటు ఉంటుంది. ఆ తర్వాత ఐదేళ్ల చొప్పున పొడిగించుకోవచ్చు.

దీనిపై వడ్డీరేటును త్రైమాసికానికి ఒకసారి ఆర్థిక మంత్రిత్వశాఖ సవరిస్తుంది.

చందాదారుడి అభ్యర్థన మేరకు ఒక బ్యాంకు నుంచి మరో బ్యాంకుకు, లేదా ఒక బ్యాంకు శాఖ నుంచి మరో శాఖకు బదిలీ చేసుకోవచ్చు.

పీపీఎఫ్ ఖాతాలో 15 ఏళ్ల పాటు ఏటా కనీసం ఒక్కసారైనా డిపాజిట్ చేయాలి. ఖాతా తెరిచి సమయంలో, లేదా ఆ తర్వాతైనా నామినీ వివరాలు నమోదు చేయించుకోవాలి.

ఖాతాపై మూడో ఏట, ఐదో ఏట రుణం తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. నిబంధనల ప్రకారం ఖాతా కాలపరిమితి పూర్తయిత తర్వాతే నగదు విత్ డ్రా చేసుకోవాలి.

## భారీ నష్టాలతో మార్కెట్లు..
### ఈ కంపెనీలకు బిగ్ లాస్

భారత స్టాక్ మార్కెట్ సూచీలు మంగళవారం (మే 6, 2025న) భారీ నష్టాలతో ముగిశాయి. ఈ క్రమంలో సూచీలు మొత్తం రెడ్‌లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 156 పాయింట్లు నష్టపోయి 80,641 స్థాయిలో ఉండగా, నిఫ్టీ 82 పాయింట్లు తగ్గిపోయి 24,379 పరిధిలో ఉంది. మరోవైపు బ్యాంక్ నిఫ్టీ 648 పాయింట్లు దిగజారీ 54,271 వద్ద ఉండగా, నిఫ్టీ మిడ్ క్యాప్ 100 సూచీ 1240 పాయింట్లు దిగజారింది. ఈ నేపథ్యంలో మదుపర్లు కొన్ని గంటల వ్యవధిలోనే లక్షల కోట్ల రూపాయలను నష్టపోయారు.

టాప్ 5 లాసింగ్ స్టాక్స్

అన్ని రంగాల్లోనూ అమ్మకాలు పెరగడంతో సూచీలు ఒత్తిడిలో కనిపించాయి. ఈ నేపథ్యంలో Eternal (Zomato), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (SBI), టాటా మోటార్స్, NTPC, అదానీ పోర్ట్స్ కంపెనీల స్టాక్స్ భారీగా నష్టపోయాయి. ఇక లాభాల్లో నిలిచిన కంపెనీలలో భారతి ఎయిర్‌టెల్, టాటా స్టీల్, మహీంద్రా ,మహీంద్రా (M&M), హిందుస్థాన్ యూనిలీవర్, నెస్లే ఇండియా ఉన్నాయి. ఇదే సమయంలో Nifty Midcap100 సూచీ 2.27% పడిపోగా, Nifty Smallcap100 సూచీ 2.50% నష్టపోయింది.

రంగాల వారీగా చూస్తే..

ఇక రంగాల వారీగా చూస్తే ఆటోమొబైల్ తప్ప, NSEలోని అన్ని ప్రధాన రంగాల సూచీలు నెగటివ్ ట్రెండ్‌ను కనిపించాయి. ప్రత్యేకంగా ప్రభుత్వ రంగ బ్యాంకులపై తీవ్ర ఒత్తిడి కనిపించింది. నిఫ్టీ PSU బ్యాంక్ ఇండెక్స్ 4.84% పడిపోయింది. బ్యాంక్ ఆఫ్ బరోడా 10.91%, యూనియన్ బ్యాంక్ 6.33%, బ్యాంక్ ఆఫ్ ఇండియా 6.19% నష్టపోయాయి.

## జొమాటో నుంచి 19 వేల రెస్టారెంట్లు తొలగింపు.. కారణమిదే?

ప్రముఖ ఆన్‌లైన్ ఫుడ్ డెలివరీ ప్లాట్‌ఫామ్ జొమాటో పలు రెస్టారెంట్లకు షాకిచ్చింది. వినియోగదారుల ఫిర్యాదు ఆధారంగా ఆహార నాణ్యత, పరిశుభ్రత ప్రమాణాలు పాటించని రెస్టారెంట్లు, ఇతర బ్రాండ్?లను కాపీ చేసి కస్టమర్లను తప్పుదారి పట్టించిన దాదాపు 19,000 రెస్టారెంట్లను యాప్ నుంచి తొలగించింది. ఈ విషయాన్ని స్వయంగా సంస్థ సీఈఓ దీపిందర్ గోయల్ తెలిపారు.




ఈ ఏడాది జొమాటో ఫుడ్ డెలివరీ విభాగంలో ఊహించిన దాని కంటే చాలా తక్కువ వృద్ధిని నమోదు చేసింది. గతేడాది నవంబర్?లో కంపెనీ వార్షిక (ఇయర్ ఆన్ ఇయర్?) వృద్ధి 20 శాతంగా ఉండాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నారు. కానీ వాస్తవానికి జొమాటో వృద్ధి చాలా తక్కువగా ఉందని గోయల్? పేర్కొన్నారు. వినియోగదారులు ముఖ్యంగా రెస్టారెంట్లకు వెళ్లడం, అక్కడ నుంచి ఆహారాన్ని తెప్పించుకోవడం బాగా తగ్గించారని చెప్పారు. అలాగే, ఫుడ్ డెలివరీ విభాగంలో పోటీ పెరుగుతుందని, డెలివరీ సిబ్బందికి కూడా డిమాండ్ బాగా పెరుగటంతో జొమాటో తాత్కాలికంగా డెలివరీ పార్టనర్స్? కొరతను ఎదుర్కొంటోందన్నారు.

కాగా, తాజాగా జొమాటో క్విక్ డెలివరీ సేవలను మళ్లీ నిలిపేసింది. ఫలితంగా ప్రారంభించిన నాలుగు నెలలకే క్విక్ డెలివరీ సేవలు క్లోజ్ అయ్యాయి. 2022లో 'జొమాటో ఇన్‌స్టంట్' పేరుతో 10 నిమిషాల డెలివరీ సర్వీస్‌ను ప్రారంభించి, ఏడాదిలోనే నిలిపివేసింది. తాజాగా మరోసారి క్విక్ సేవను కూడా ఆపేయడం వెనుక నిర్వహణలో ఏర్పడిన సవాళ్లు, పోటీ సంస్థల ఒత్తిడి వంటి అంశాలే ప్రధాన కారణాలుగా పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.

# నాణ్యమైన ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తాం

- కలెక్టర్ కోయ శ్రీ హర్ష



**.మంథని మే 6 (నినాదం న్యూస్):** నాణ్యమైన వరి ధాన్యాన్ని పూర్తిస్థాయిలో కొనుగోలు చేస్తామని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.మంగళవారం మంథని మండలంలో విస్తృతంగా ఆయన పర్యటించారు. మంథని మండలం లోని వేంపాడు గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి పనులు, పుట్టపాక, మంథని వ్యవసాయ మార్కెట్ యార్డ్, ఎక్లాస్పూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను, పట్టణంలోని పాత పాల కేంద్రంలో కుట్టు శిక్షణ కేంద్రం ఏర్పాటు పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ - మంచిర్యాల జాతీయ రహదారి కి సంబంధించి జరుగుతున్న సీ.ఎన్.జి పనులను వేగవంతం చేయాలని, 3 రోజుల వ్యవధి లోగా ఈ పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. యాసంగి పంట సీజన్ లో రైతులు పండించిన నాణ్యమైన ధాన్యం చివరి గింజ వరకు ప్రభుత్వం మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేస్తుందని తెలిపారు. ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరుగుతుందని, కొనుగోలు కేంద్రాల వద్ద అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామని, ఎఫ్.ఏ.క్యూ ప్రమాణాలు రాగానే కొనుగోలు చేస్తున్నామని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని సత్వరమే కేటాయించిన రైస్ మిల్లులకు తరలించేలా ఏర్పాటు చేశామని అన్నారు.మంథని పట్టణ ప్రాంతంలో మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ అందించేందుకు వీలుగా ఏర్పాటు చేస్తున్న ట్రైనింగ్ సెంటర్ 3 రోజులలో పనులు పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. అనంతరం రామగిరి మండలంలోని ఆదివారం పేట గ్రామంలో జరుగుతున్న జాతీయ రహదారి సీ.ఎన్.జి పనులను కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు తెలిపారు. ఈ పర్యటనలో ఆయన వెంట జిల్లా సహకార అధికారి శ్రీ మాల, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, మంథని తహసిల్దార్ కుమారస్వామి,రామగిరి తహసిల్దార్ సుమన్, ఏడిఎం అంజని, ప్యాక్స్ సీఈఓ అశోక్, ఏపిఎం పద్మ, ఏఈ మౌనిక, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలి

-కలెక్టర్ కోయ శ్రీహర్ష



**.పెద్దపల్లి, మే 06(నినాదం న్యూస్):** పంచాయతీరాజ్ శాఖ పరిధిలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ.హర్ష అన్నారు.మంగళవారం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ పై సమీకృత జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ. హర్ష మాట్లాడుతూ,గ్రామీణ పంచాయతీ రాజ్ విభాగానికి సంబంధించి పురోగతి ఉన్న పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అన్నారు. జిల్లాలోని హెల్త్ సెంటర్స్ మరమ్మత్తు పనులు,సబ్ సెంటర్ భవనాలు, పాఠశాలల మరమ్మత్తు,కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు,రెసిడెన్షియల్ పాఠశాలల ,హాస్టల్స్ మరమ్మత్తు పనులకు నిధులు మంజూరు చేయడం జరిగిందని,అందుబాటులో ఉన్న నిధులను వినియోగించుకుంటూ సమ్మర్ సీజన్ పూర్తయ్యే లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈ పంచాయతీరాజ్ గిరీష్ బాబు,ఏవో,డి. శ్రీనివాస్,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పై చేస్తున్న అసత్య ప్రచారాలను ఖండించిన కాంగ్రెస్ నాయకుడు

- ఎమ్మెల్యేపై అసత్య ప్రచారాలు చేస్తే ఉరుకునేదే లేదు
- చెన్నూర్ పట్టణ కాంగ్రెస్ సీనియర్ నాయకులు పాతర్ల నాగరాజు



**.చెన్నూర్ మే 6 (నినాదం న్యూస్):** చెన్నూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం అను నిత్యం శ్రామిస్తున్న చెన్నూర్ శాసన సభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి పై అసత్య ప్రచారాలు మానుకోవాలని బి ఆర్ఎస్ పార్టీ నాయకులను హెచ్చరించిన చెన్నూర్ టౌన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాతర్ల నాగరాజు మాట్లాడుతూ మీ బి ఆర్ఎస్ హయాంలో ఎమ్మెల్యే బాల్క సుమన్ నిధులు తెచ్చినప్పుడు కాంగ్రెస్ పార్టీ తరపున మేమేమైనా అడ్డుపడి అభివృద్ధిని ఆపామా అని ప్రశ్నించారు.10 సంవత్సరాలు బి ఆర్ఎస్ ప్రభుత్వం నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి ఏంటీ కమిషన్లకు కక్కుర్తి పడి చేసిన పనులు తప్ప ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి ఏం చేశారో చెప్పాలని అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ చేస్తున్న అభివృద్ధిని బి ఆర్ఎస్ నాయకులు ఓర్వలేక సోషల్ మీడియాలో ఇష్టానుసారంగా పోస్టులు చేస్తూ బురద జల్లడం సరికాదని అన్నారు చెన్నూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి సారాధ్యంలో అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.బి ఆర్ఎస్ నాయకులకు అవి కనపడడం లేదు కావాలనే ఏదోరకంగా కాంగ్రెస్ ప్రభుత్వం పై అసత్య ప్రచారాలు చేస్తూ బురద చల్లడం వారికీ అలవాటై పోయింది ఖబర్దార్ అసత్య ప్రచారాలు చేయడం మానుకోండి లేకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదు ఇష్టం వచ్చినట్టు ఆరోపణలు చేస్తామంటే చూసి ఊరుకునేది లేదని కాంగ్రెస్ చెన్నూరు పట్టణ నాయకుడు పాతర్ల నాగరాజు హెచ్చరించారు.

## రిటైర్డ్ ఎస్ఎఫ్ అధికారి ఎస్టిపిపి సందర్శన



**.చెన్నూర్ మే 6 (నినాదం న్యూస్):** జైపూర్ సింగరేణి ఫారెస్ట్ మరియు ఎన్విరాన్మెంట్ సలహా దారు మోహన్ చంద్ర పర్గేయిన్ (రిటైర్డ్ ఐఎఫ్ఎస్) జైపూర్ మండల కేంద్రంలోని ఎస్ టి పి పి ని మంగళవారం సందర్శించారు ఎస్ టి పి పీ జిఎం (ఈ అండ్ ఎం) కె శ్రీ నివాసులు అధికారులతో కలిసి పూలమొక్క తో స్వాగతం పలికారు. ప్లాంట్ లోని 2 టి ఎం సి రిజర్వాయర్ ను, నీటి కుంటలను, రక్షిత అడవులను మోహన్ చంద్ర పర్గేయిన్ సందర్శనలో భాగంగా తనిఖీ చేశారు.ప్లాంట్ లో ఆయా ప్రాంతాల్లోని నేల యొక్క స్వభావాన్ని బట్టి దానికి అనుగుణమైన మొక్కలను నాటలని అధికారులకు ఆయన సూచించారు.అనంతరం 800 మెగావాట్ ప్లాంట్ నిర్మాణ స్థలాన్ని, సోలార్ ప్లాంట్ ను, ఫ్లోటింగ్ సోలార్ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిజీఎం (సోలార్) ఎస్. శ్రీనివాస్, డిజీఎం (సివిల్) అజాజుల్ల ఖాన్, డిజీఎం (ఎన్విరాన్మెంట్) వాసుదేవ మూర్తి, మేనేజర్ (ఫారెస్ట్) శ్రీ చంద్రమణి ఇతర అధికారులు పాల్గొన్నారు.


## పేకాట రాయుళ్ల అరెస్టు



**.మంచిర్యాల ప్రతినిధి, మే 6 (నినాదం న్యూస్):** గుట్టు చప్పుడు కాకుండా పేకాట ఆడుతున్న 06 వ్యక్తులను అరెస్టు చేసిన సంఘటన నస్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్సై ఉపేందర్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. నస్పూర్ లోని సుందరయ్య కాలనీలో ఇరుగాదిండ్ల రవి ఇంటి లో మూడు ముక్కల పేకాట ఆడుతున్నారు. నమ్మదగిన సమాచారం మేరకు దాడి చేయగా 06 పేకాట ఆడుతునట్టు గుర్తించామని పేర్కొన్నారు. పేకాట ఆడుతున్న వారిని అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ. 26,770 మరియు ఆరు సెల్ ఫోన్స్ స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. నిందితులు రవి, రాజ్ కుమార్ , శ్రీనివాస్ , కిషోర్ , సాయికుమార్ , రాజు ల పై కేసు నమోదు చేశామని ఎస్సై పేర్కొన్నారు. ఎక్కడైనా పేకాట ఆడిన తమకు సమాచారం ఇవ్వాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. ప్రజలు, యువత అసాంఘిక కార్యకలాపాలకు, చట్ట వ్యతిరేక పనులకు, వ్యసనాలకు పాల్పడవద్దని సూచించారు.

## చింతలపాలెంలో సమ్మర్ క్యాంప్

**.హుజూర్ నగర్ ( చింతలపాలెం), మే 6 (నినాదం న్యూస్) :**



.వేసవి సెలవుల్లో విద్యార్థులు సమ్మర్ క్యాంపు ను సద్వినియోగం చేసుకోవా లని మండల విద్యాధికారి శ్రీనివాస్ అన్నారు. చింతలపాలెం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 7 నుండి 23వ తేదీ వరకు సమ్మర్ క్యాంప్ నిర్వహించ నున్నట్టు తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి 10 గంటల వరకు జరిగే ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, డ్రాయింగ్, క్రాఫ్ట్, డాన్స్ వంటి విభాగాల్లో నిపుణులతో ఉచితంగా శిక్షణ కల్పించనున్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో పాటు, ప్రైవేట్ పాఠశాలల నుంచి ప్రభుత్వ పాఠశాలలకు చేరాలనుకునే విద్యార్థులు కూడా ఈ శిక్షణ లో పాల్గొనవచ్చని. ఈ అవకాశాన్ని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈఓ కోరారు. ఈ సమ్మర్ క్యాంపు ద్వారా విద్యార్థుల సృజనాత్మకత పెంపొందించుకోవచ్చని అన్నారు.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

### పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వప్నరాణి



**.సుల్తానాబాద్, మే 06 (నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండా లని పెద్దపల్లి జిల్లా లీగల్ సర్వీస్ సెక్రటరీ స్వప్న రాణి పిలుపు నిచ్చారు. సుల్తానాబాద్ మండలం చిన్నకల్వల గ్రామపంచాయతీ ఆవరణలో మంగ ళవారం న్యాయ సేవా ధికార సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సు కార్యక్ర మాన్ని గ్రామపంచాయతీ సెక్రటరీ రణధీర్ అధ్యక్ష తన నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅ తిథిగా పెద్దపల్లి జిల్లా జడ్జి స్వప్నరాణి హాజరై మా ట్లాడారు. ప్రజలకు ఉచిత న్యాయ సహాయం అం దాలనే ఉద్దేశంతో, చట్టాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహి స్తున్నట్లు తెలిపా రు.అలాగే సైబర్ క్రైమ్ నేరాల పట్ల ఉద్యోగస్తులు, రైతులు, ప్రజలు జాగ్రత్తగా ఉం డాలని సూచించారు. 18 సంవత్స రాలు దాటని యువకులు లైసెన్సులేకుండా రోడ్లపై ఇష్టానుసా రంగా వాహనాలు నడపడం వల్ల అధిక ప్రమాదా లు జరుగుతున్నాయని, దీనికి కారణమైన యువ కులు, వారి యొక్క తల్లిదండ్రులపై కేసులు నమో దు చేస్తామని హెచ్చ రించారు. వరకట్న వేధింపు లు, భూతగాదాలు, గృహహింస కేసుల యొక్క చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ మధ్య కా లంలో యువత అత్యధికంగా చేలరేగుతున్న డ్ర గ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు లోను కా కుండా పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని తల్లి దండ్రులకు దిశానిర్దేశం చేశారు. గంజాయి, డ్రగ్స్ కేసులలో నేరం నమోదవుతే, కఠినపరమైన శిక్షలు తప్పవని తెలిపారు. అనంతరం ప్రజల యొక్క సమస్యలను జిల్లా జడ్జి స్వప్నరాణి అడిగి తెలు సుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పా ల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలనలో గ్రామీణ రోడ్లకు మహర్దశ

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు



**.ఎలిగేడు(సుల్తానాబాద్), మే 06 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పాలనలో గ్రామీణ రోడ్లకు మహర్దశ ప ట్టిందని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు స్పష్టం చేశారు. పెద్దపల్లి జిల్లా ఎలిగే డు మండలం శివపల్లి గ్రామం నుండి నర్సయ్య ప ల్లి (ఎస్. సి. కాలనీ) వరకు బి.టి రోడ్డు నిర్మాణం కోసం గ్రాంటు సి ఆర్ ఆర్ 2024-25 ద్వారా రూ. 2, కోట్ల 40, లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి శంకు స్థాపన చేశారు. అనం తరం ఆయన మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవం త్ రెడ్డి పాలనలోగ్రామీణ ప్రాంతాల కు రోడ్లు నిర్మిం చడం ద్వారా ఆయా ప్రాంతాల అభివృద్ధి చెందు తాయని అన్నారు. ఇందుకోసమే గొలుసు రోడ్లను గుర్తించి అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు. త్వరలో నే శివపల్లి నుండి సుల్తాన్పూర్ రోడ్డును కూడా అ భివృద్ధి చేయనున్నట్టు చెప్పారు.గ్రామీణ ప్రాంతా ల్లోని రోడ్లు చెడిపో కుండా కాపాడుకునే బాధ్యత అందరిపై ఉందన్నారు.ట్రాక్టర్ల ద్వారా కేజీ వీల్స్ ను రోడ్లపై నడపవద్దని,ఇందుకోసం ప్రత్యామ్నా య ఏర్పాట్లు చేసుకోవాలని ఎమ్మెల్యే రైతుల కు విజ్ఞప్తి చేశారు. ఎలాంటి కటింగులు లేకుండా పె ద్దపల్లి నియోజక వర్గంలో వడ్ల కొనుగోళ్ళు సాఫీగా జరుగుతున్నాయని చెప్పారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎ మ్మెల్యే చెప్పారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణు లు దుగ్యాల సంతోష్ రావు తో పాటు నాయకు లు,గ్రామస్తులు తది తరులు పాల్గొన్నారు.

## ఆసుపత్రి భవనం కూల్చివేత పనులు త్వరితగతిన పూర్తి చేయాలి



**.పెద్దపల్లి, మే06(నినాదం న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని పాత ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలో ప్రభుత్వ ఆసుపత్రి కూల్చివేత పనులు పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,పెద్దపల్లి లోని ప్రభుత్వ పాత ఆసుపత్రి భవన కూల్చివేత పనులు వారం రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పాత ఆసుపత్రి స్థానంలో నూతన ఆసుపత్రి భవన నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభమవుతాయని కలెక్టర్ తెలిపారు.ఈపర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# దశాబ్ది ఉత్సవాల్లో సామాజిక బాధ్యత సేవలు



**.చెన్నూర్ మే 6 (నినాదం న్యూస్):** తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈ నెల ఐదు నుండి పదిహేను వరకు సామాజిక బాధ్యత సేవలు, అవగాహన సదస్సులు,సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతున్నట్లు డివిజనల్ మేనేజర్ శ్రావణి పేర్కొన్నారు.ముప్పై ఆరువేల విలువగల సోలార్ ఐమాక్స్ వీధి దీపాన్ని సామాజిక బాధ్యత సేవలో భాగంగా జైపూర్ మండలంలోని కాన్కూర్ గ్రామపంచాయతీకి మంగళవారం తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ వారు అందజేశారు. ఈ సందర్భంగా డివిజనల్ మేనేజర్ శ్రావణి మాట్లాడుతూ స్థానిక మండల పరిధిలోని ముదిగుంట,కాన్కూర్ అటవీ ప్రాంతంలో టి జి ఎఫ్ డి సి ఆధ్వర్యంలో నీలగిరి ప్లాంటేషన్లను పెంచు తూ, పర్యావరణ పరిరక్షణతో పాటు స్థానికులకు ఉపాధి కల్పిస్తున్నామని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుండి అటవీ అభివృద్ధి సంస్థ ఆర్గనైజేషన్ ద్వారా మండల పరిధిలోని వివిధ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో సామాజిక అభివృద్ధి సేవా కార్యక్రమాలను చేసినట్లు తెలిపారు.అనంతరం స్థానిక గ్రామ శివారులోని నీలగిరి ప్లాంటేషన్లో పనిచేస్తున్న ఉపాధి హామీ కూలీలకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీజీ ఎఫ్ డీసీ మంచిర్యాల రేంజ్ ప్లాంటేషన్ మేనేజర్ గోగు సురేష్ కుమార్, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్,ఫీల్డ్ సూపర్ వైసర్ లు రాజేష్, శ్రీనివాస్, వాచర్ లు శంకర్,సాయికిరణ్, ఓదెలు, రాకేష్, సిబ్బంది షాహిద్, సంజీవ్ పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తే సహించేది లేదు



**.మంథని మే 6 (నినాదం న్యూస్):** ఐకెపి కేంద్రాలలో రైతులను మోసం చేస్తే సహించేది లేదని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేష్ అన్నారు.మంథని మండలంలోని సూరయ్యపల్లి, కాకర్లపల్లి ఐకెపి కేంద్రాలను సిపిఎం పార్టీ బృందం సందర్శించారు. అక్కడే ఉన్నటువంటి రైతులతో సిపిఎం బృంద నాయకులు రైతుల సమస్యలను వడ్ల కొనుగోలు పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వడ్ల కొనుగోలు ప్రక్రియలో కంటలను వేగవంతం చేయాలని రోజుల తరబడి రైతులు వడ్ల కొనుగోలు కేంద్రాలలో ఆరబోసుకొని పడిగావులు కాస్తున్నారని అన్నారు. అకాల వర్షం కారణంగా రైతులు వడ్లు తడిసి ఇప్పటికే చాలా నష్టపోవడం జరిగిందనీ ఇప్పటికైనా మిగిలిన వడ్లను అకాల వర్షానికి తడవకుండా వారికి న్యాయం చేసే విధంగా వడ్ల కాంటలను తొందరగా నిర్వర్తించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అలాగే అలాగే వడ్లను గ్రేడ్ల వారిగా కాకుండా కామన్ గ్రేట్ విధంగా తీసుకోవడం వలన రైతులు క్వింటాల్కి 20 రూపాయలు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు. అన్ని రకాల వడ్లను ఏ గ్రేడ్గా గా తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్ల సందీప్, మంథని లింగయ్య, గొల్లంకల సురేష్, రైతులు పాల్గొన్నారు.

## ఆటో జేఏసీ ఆధ్వర్యంలో రథయాత్ర చేపట్టిన కార్మికులు



**మంథని టౌన్ మే06 (నినాదం న్యూస్):**
ఆటో కార్మికుల హక్కుల సాధనకై ఆటో జేఏసీ నాయకులు రాష్ట్రవ్యాప్తంగా పర్యటన చేస్తూ మంగళవారం మంథని పట్టణం లోని అంబేద్కర్ చౌక్ నుండి పాత పెట్రోల్ బంక్ వరకు ఆటో జేఏసీ ఆధ్వర్యంలో ఆటో రథయాత్ర చేపట్టి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేశారు.అనంతరం జేఏసీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫ్రీబస్సు పథకం వల్ల ఆటో కార్మికుల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు.కాంగ్రెస్ పార్టీ ఎలక్షన్ ముందు అధికారం చేజిక్కుకోవడానికి అనేక హామీలు ఇచ్చింది కానీ ఆ హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఉచిత ప్రయాణం వల్ల ఆటో డ్రైవర్లకునష్టంకలుగుతుందని భావించి,ఆటో రిక్షా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి సంవత్సరానికి 12,000 ఇస్తామని హామీ ఇచ్చి ఆ వాగ్దానాలన్నిటిని తుంగలోతొక్కిందన్నారు.తెలంగాణ ప్రభుత్వం ఫ్రీ బస్సు పథకాన్ని అధికారికంగా ప్రారంభించింది.మహాలక్ష్మి పథకానికి ఎలాంటి నియమ,నిబంధనలు లేకపోవడం వల్ల కొన్ని వేల కోట్ల ప్రజాధనం వృధా అవుతుందన్నారు.ఫ్రీ బస్సు పథకం పెట్టింది పేదల కోసమని పుట్టింటికి,దైవదర్శనాలకు ఉచితంగా వెళ్లి రావడానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని కాంగ్రెస్ పార్టీ నాయకులు చెబుతున్నారు. కానీ ఈ పథకం ఎక్కువగా లబ్ధి చేకూరేది ఆర్టీసీ బస్సుల్లో నిరంతరం ప్రయాణం చేసేది గవర్నమెంట్ ఉద్యోగులు,సరదాగా కాలక్షేపానికి తిరిగేమహాలక్ష్మిలు ఎక్కువయ్యారుఅన్నారు.ఉచిత బస్సు ప్రయాణం వల్ల ఆటోలో ఎక్కే ప్రయాణికులేకరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు.కొన్ని సంవత్సరాల నుండి ఆటోని జీవనాధారంగా ఎంచుకొని ఫైనాన్స్ కంపెనీలో లక్షలు పెట్టి ఆటోలు కొనుగోలు చేసి కిస్తీలు చెల్లించే స్తోమత లేక,పిల్లల చదువులకు ఫీజులు కట్టలేని స్థితికి వచ్చి ఆటో డ్రైవర్ల జీవితాలు రోడ్డున పడ్డాయన్నారు.పూట గడవక మనోవేదనకు గురై ఇప్పటికీ 80 మందికి పైగా ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ మొద్దు నిద్ర వీడి ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా పేదవానికి లబ్ధి చేకూర్చే ఆశాజనకమైన కార్యక్రమాలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రానున్న రోజుల్లో ఈ ఆటో డ్రైవర్ల సమస్య తీవ్రతరమయ్యే పరిస్థితి రాకముందే ఈ సమస్య పరిష్కారానికి ప్రభుత్వము చొరవ చూపి మాకు ప్రత్యామ్నాయ మార్గం చూపాలని ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్, జిల్లా అధికార ప్రతినిధి మంథని అశోక్,నియోజకవర్గ ఇన్చార్జ్ గడిపెల్లి శ్రీనివాస్, అధ్యక్షులు జంజర్ల రమేష్, ముఖ్య సలహాదారు రేపాక శంకర్, ప్రధాన కార్యదర్శి తుంగల రాజు అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు..

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



**నేరేడుచర్ల మే06(నినాదం న్యూస్):**
లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిమ్మల పాండురంగరావు ఆర్థిక సహకారంతో మంగళవారం నేరేడుచర్ల పట్టణం లో పేదలకు అల్పాహార పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి పాల్గొని వారు మాట్లాడుతూ... పేదలు,బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం సేవలందించడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుండే సంస్థ. అని,అవసరం ఉన్న ప్రతి ఒక్కరికీ సేవలు అందించేందుకు క్లబ్ సభ్యులంతా తమ తోడ్పాటును అందించాలి అని తెలిపారు.కార్యక్రమంలో జోన్ చైర్పర్సన్ చల్ల ప్రభాకర్ రెడ్డి,డిస్ట్రిక్ట్ చైర్పర్సన్ బట్టు మధు,పూర్వ అధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి,క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి,కోశాధికారి షేక్ యూసుఫ్,లయన్స్ క్లబ్ సభ్యులు చింతకుంట్ల పూర్ణచంద్రారెడ్డి,కీత కనకయ్య,ఉప్పల లక్ష్మారెడ్డి,చిలకరాజు శ్రీను,లాయర్ విశ్వనాథం,తక్కెళ్ళ నాగార్జున,మూలగుండ్ల వెంకటరెడ్డి,బసవ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నినాదం
నిఖార్సైన జర్నలిజం
బుధవారం । తెలంగాణ
7 మే 2025
www.ninadam.co.in

## పంట మార్పిడి విధానం పాటించాలి

- సేంద్రియ ఎరువుల వినియోగం పెంచాలి
- రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు" కార్యక్రమంలో కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, మే 6(నినాదం న్యూస్):** రైతులు పంట మార్పిడి విధానాన్ని అవలంబిస్తూ సేంద్రియ ఎరువుల వాడకాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఆచార్య జయశంకర్ వ్యవసాయ విద్య విశ్వవిద్యాలయం పరిధిలోని కరీంనగర్ వ్యవసాయ పరిశోధన స్థానం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం కొత్తపల్లి మండలం బద్దిపల్లి రైతు వేదికలో మంగళవారం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ యూరియా విరివిగా వాడడం వల్ల భవిష్యత్ తరాలకు నేల పనికిరాకుండా పోయే అవకాశం ఉందని అన్నారు. వీలైనంత తక్కువగా రసాయనాలను వాడాలని సూచించారు. సేంద్రియ ఎరువుల వల్ల దిగుబడిలో అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. దుక్కి దున్నడం నుండి పంట కోత వరకు వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు, సూచనలు తీసుకోవాలని అన్నారు. నాసిరకం, ఎరువులు పురుగుమందులు వాడకం వల్ల రైతు నష్టపోయే అవకాశం ఉందని, డీలర్ల వద్ద కొనుగోలు చేస్తే తప్పనిసరిగా రసీదు తీసుకోవాలని తెలిపారు. లాభాలు సాధించడంలో, నేల స్వభావాన్ని తిరిగి పొందడంలో పంట మార్పిడి విధానం ఉత్తమమైనదని అన్నారు.

వరికి మాత్రమే ప్రాధాన్యం ఇవ్వకుండా చిరుధాన్యాలు, పండ్లు, పూల మొక్కలు, కూరగాయల పెంపకం వంటి వాటిని సాగు చేయాలని, తద్వారా అదనపు ఆదాయాన్ని కూడా పొందవచ్చని తెలిపారు. ఆరుతడి పంటలను సాగు చేయాలని సూచించారు. పంట వ్యర్థాలను కాల్చడం ద్వారా విపరీతమైన కాలుష్యంతో పాటు వృక్ష సంపదకు వాటిల్లుతోందని వివరించారు. చెట్లను కాపాడాలన్నారు. అనంతరం సాగు విధానానికి అవలంబించవలసిన పద్ధతులపై కరపత్రాలను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, శాస్త్రవేత్తలు ఉషారాణి, మధుకర్ రావు, శ్రావణి, విద్యా భాస్కర్, మదన్మోహన్ రెడ్డి, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా సాగుతున్న ప్రభుత్వ పాలన

- వర్షాకాలంలోపు అంతర్గత రోడ్డు నిర్మాణ పనులు పూర్తి
- భూ భారతి చట్టం ద్వారా భూ సమస్యల పరిష్కారానికి చర్యలు
- కూసుమంచి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి పొంగులేటి.



**ఖమ్మం, మే06( నినాదం న్యూస్):** సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లులా ప్రజా ప్రభుత్వ పాలన సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీని వాసరెడ్డి అన్నారు.మంగళవారం మంత్రి, కూసుమం చి మండలంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. కూసుమంచి మండలం నేల పట్ల గ్రామం ఎస్సీ కాలనీలో 24 లక్షలతో, మల్లేపల్లి ఎస్సీ కాలనీలో 36 లక్షలు, జక్కేపల్లి గ్రామం ఎస్సీ కాలనీలో 20లక్షలు అంచనా విలువతో నిర్మిం చనున్న అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులకు,15 కోట్ల అంచనా వ్యయంతో పాలేరు పట్టణ పరిధిలో సూర్యాపేట-అశ్వరావుపేట రోడ్డు విస్తరణ, అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఆర్థిక పరిస్థి తిని బాగు చేసుకుంటూ ప్రజలకు సంక్షేమ కార్యక్ర మాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రతి గ్రామం, మండలంలో సంక్షేమ కార్యక్రమాలు అమ లు చేస్తూనే, అభివృద్ధి పనులు సైతం చేపట్టామని, పేదలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు.నేలపట్లలో పెండింగ్ అంత ర్గత రోడ్డు నిర్మాణ పనులు వర్షాకాలంలోపు పూర్తి చేస్తామని, ఇండ్లపై నుంచి వెళ్తున్న హై టెన్షన్ విద్యు త్ వైర్లను తొలగించే కార్యక్రమం చేపట్టామని, గ్రామాల మధ్య లింక్ రోడ్డు నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని, సాగు నీరు అందించే చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం రేషన్ ద్వారా నిరు పేదలకు ఉగాది నుండి సన్న బియ్యం సరఫరా చేస్తుందని, ఇందిరమ్మ కమిటి అందించిన జాబితా ప్రకారం ఇందిరమ్మ ఇండ్లను మొదటి విడతలో నిరుపేదలకు అందిస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల విషయంలో ఎక్కడా చిన్న పొరపాటు జరగ డానికి వీలు లేదని మంత్రి స్పష్టం చేశారు. నిరుద్యో గ యువతకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం క్రింద యూనిట్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని అన్నారు. సన్న వడ్లకు క్వింటా లుకు 500 రూపాయల బోనస్ ఇచ్చామని, యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తామని అన్నారు.రైతులకు ఉన్న భూ సమస్య లను అధికారులు నేరుగా గ్రామాలకు వచ్చి పరిష్క రించే దిశగా భూ భారతి చట్టం ద్వారా చర్యలు తీసు కున్నామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద పేద కుటుంబా నికి కార్పొరేట్ ఆసుపత్రిలో వైద్యం అందించేందుకు పరిమితిని 10 లక్షలకు పెంచామని అన్నారు.పేదల కుటుంబాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. రైతులు, నిరుద్యోగులు, మహిళలు, గ్రామీణ నిరుపే దలకు ఇచ్చిన భరోసా ప్రకారం చిత్తశుద్ధితో పనిచేస్తా మని, ఇచ్చిన ప్రతి మాటను పేదవానికి చేర్చడానికి చర్యలు తీసుకోవాల మంత్రి అన్నారు.కార్యక్ర మంలో రాష్ట్రగిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఆర్అండ్‌బి ఎస్ఇ యాకుబ్, ఇర్రిగేషన్ ఎస్ఇ ఎం. వెంకటేశ్వర్లు, పీఆర్ ఇఇ వెంకట్ రెడ్డి, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహా రావు, ఏడిఏ సరిత, కూసుమంచి మండల తహశీ ల్దార్లు కరుణశ్రీ, ఎంపిడివో వేణుగోపాల్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎస్ రామకృష్ణరావుకి మంత్రి సురేఖ అభినందనలు

### రాష్ట్ర పురోగతికి మీ అపార అనుభవం అవసరం:మంత్రి



**హైదరాబాద్, (నినాదం న్యూస్):** తెలంగాణ నూతన సీఎస్‌గా బాధ్యతలు స్వీకరించిన సీనియర్ ఐఏఎస్ రామకృష్ణరావుకి రాష్ట్ర దేవాదాయ, అటవీ, పర్యావరణ శాఖ మంత్రి కొండా సురేఖ అభినందనలు తెలిపారు. ఆయన సీఎస్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తొలిసారిగా మంత్రి సురేఖను సెక్రటేరియట్ లోని ఆమె ఛాంబర్‌లో ప్రత్యేకంగా కలిశారు. ఈ సందర్భంగా శాలువా కప్పి ఆయన్ను సన్మానించి... సురేఖ, సీఎస్ రామకృష్ణరావుకి అభినందనలు తెలిపారు.అనంతరం మంత్రి సురేఖ మాట్లాడుతూ... రాష్ట్ర పరిపాలన విభాగంలో, తెలంగాణ ఆర్థిక కార్యకలాపాల్లో సీఎస్ రామకృష్ణరావుకి ఉన్న అపార అనుభవం ప్రస్తుతం రాష్ట్ర పురోగతి ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అటువంటి సీనియర్ ఐఏఎస్ నేతృత్వంలో పరిపాలన సంబంధిత అంశాల్లో రాష్ట్రంలోని అన్ని విభాగాలు ముందుకు వెళుతాయని ఆమె ధీమా వ్యక్తం చేశారు. త్వరలో తమ ఎండోమెంటు డిపార్టుమెంటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న కాళేశ్వరం సరస్వతీ నది పుష్కరాలు సమర్థవంతంగా నిర్వహించేందుకు రామకృష్ణరావు కృషి చేయాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖకి రామకృష్ణరావు ధన్యవాదాలు తెలిపారు.

## పరిపాలన చేతకాకపోతే రాజీనామా చేయాలి

### మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి



**సూర్యాపేట ప్రతినిధి మే 06 (నినాదం న్యూస్)** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే సీఎం రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యుడు గుంట కండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడినప్పుడే తెలంగాణ అప్పుల తో మొదలైందని అటువంటి తెలంగాణను పదేళ్లలో కేసీఆర్ అభివృద్ధి చేసి చూపించారని తెలిపారు.కేసీఆర్ కు రేవంత్ కు పరిపాలనలో వ్యత్యాసం ఉందని రేవంత్ మాట్లాడిన ప్రతి మాట అబద్ధమేనని అన్నారు .రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితిని చూసి కేసిఆర్ హామీలు ఇచ్చామని అధికార కోసమైతే ఎన్నో హామీలు ఇచ్చి గెలిచేవారమని తెలిపారు . తెలంగాణ ప్రజల సొమ్ముతో మంత్రులు తమ జేబులు నింపుకోవడమే కాకుండా ఢిల్లీ పెద్దల జేబులను సైతం నింపారని అన్నారు. ఇచ్చిన హామీలను గాలికి వదిలేసి గాలి మోటార్లలో తిరిగి అప్పులు చేస్తున్నారని ఎద్దేవ చేశారు. 420 హామీలను అమలు పరచలేక రేవంత్ దొంగ ఏడుపులు ఏడుస్తున్నారని పేర్కొన్నారు. త్వరలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు.


## ఇందిరమ్మ ఇండ్ల నమూనా ను పరిశీలించిన హౌసింగ్ ఎండి గౌతమ్



**కొడంగల్ మే 06 (నినాదం న్యూస్)** తెలంగాణ రాష్ట్ర ప్రతీష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన ఇందిరమ్మ ఇండ్ల నమూనా ను హౌసింగ్ ఎండి వి.పి.గౌతమ్ మంగళవారం కొడంగల్ మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఆవరణలో పరిశీలించారు. దుద్యాల మండలంలోని సంగాయపల్లి, కొడంగల్ మున్సిపల్ పరిధిలోని హుస్సేన్ పూర్ గ్రామాలలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల నమూనా లను కూడా పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో అధికారులతో సమావేశమై ఇందిరమ్మ ఇండ్లకు లబ్ధిదారులు చేసుకున్న దరఖాస్తులను పరిశీలించారు.ఇండ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడంలో ఎలాంటి అవకతవకలకు పాల్పడరాదనీ అధికారులకు సూచనలు చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ కుమార్, కడ అధికారి వెంకట్ రెడ్డి, హౌసింగ్ పిడి కృష్ణయ్య, తహసీల్దార్ విజయ్ కుమార్, ఎంపిడిఓ ఉషశ్రీ, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్, దుద్యాల ఎంపిడిఓ మహేష్, హౌసింగ్ డిప్యూటీ ఈఈ చందర్ నాయక్, సిరాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు

## అనసూయకు ఫ్యామిలీ సపోర్ట్

అనసూయ భరద్వాజ్.. ఈ పేరుకు పరిచయం అక్కర్లేదు. బుల్లి తెరపై జబర్దస్త్ షో ద్వారా యాంకర్‌గా ఎంట్రీ- ఇచ్చి సెన్సేషన్ క్రియేట్ చేసింది. తన అందం, అభినయంతో చెరగని ముద్ర వేసుకుని, తనకంటూ స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది. ఈ ఇమేజ్ కాస్త తనకు వరుస సినిమా అవకాశాలు కూడా తెచ్చి పెట్టింది. ఇప్పటి వరకు 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప', 'ఖిలాడీ' వంటి చిత్రాలతో మంచి గుర్తింపు తెచ్చుకుంది. చివరిగా పుష్ప 2, రాజాకార్ వంటి చిత్రాల్లో నటించింది. నెక్స్ట్ పవన్ కళ్యాణ్ 'హరి హర వీరమల్లు : పార్ట్ 1' చిత్రంతో అలరించబోతోంది. అలాగే వీటితో పాటు-గా 'ఫ్లాష్ బ్యాక్', 'వోల్ఫ్' అనే చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది. ఇక మూవీస్ విషయం పక్కన పెడితే వ్యక్తి గతంగా అనసూయ చాలా స్ట్రాంగ్ అని చెప్పాలి. ఆమె వస్త్రధారణ పై ఎన్నో ట్రోల్స్ వస్తున్న ఎదుర్కొంటూ వారికి తగిన సమాధానం ఇస్తూ ఉంటుంది. అయితే తాజాగా ఈ అమ్మడు కెరీర్ విషయంలో తన ఫ్యామిలీ సపోర్ట్ గురించి ఇంట్రెస్టింగ్ విషయాలు పంచుకుంది..ఇలాంటి బట్టలు వేసుకుంటే ఇంట్లో వారు ఆమెను ఏం అనడం లేదా? అని కొన్ని ప్రశ్నలు సోషల్ మీడియా వినిపిస్తున్నాయి వాటి మీద మీ అభిప్రాయం ఏంటని ప్రశ్నించగా.. అనసూయ మాట్లాడుతూ.. 'ఇంట్లో భార్యగా, కోడలిగా, తల్లిగా, ఒక మహిళగా నా బాధ్యతలు నిర్వర్తిస్తూనే ఉన్నాను. అందుకే నా కుటుంబం మొత్తం నా వృత్తికి ఎంతో సహకరిస్తారు. నా భర్త సుశాంక్ భరద్వాజ్ తో తెరపై 15 ఏళ్ల వరకు నా కెరియర్ ఉంటుందని ముందే పర్మిషన్ తీసుకున్నా. అనుమతి తీసుకున్న తర్వాతే టెలివిజన్ రంగంలో అడుగు పెట్టాను. ఇక డ్రెస్సింగ్ విషయంలో నేను నా ఫ్యామిలీ క్లారిటీగా ఉన్నాం' అంటూ చెప్పుకొచ్చింది.



NINADAM CINEMA

## కర్నాటక షూటింగ్ ముగించిన ఎన్టీఆర్



జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ప్రశాంత్ నీల్ సినిమాతో ఫుల్ బిజీగా గడిపేస్తున్నాడు. కర్ణాటకలో మొన్నటి వరకు షూటింగ్ నిర్వహించారు. షూటింగ్ సెట్స్ నుంచి తాజాగా ఎన్టీఆర్ హైదరాబాద్ చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎయిర్ పోర్ట్ వద్ద ఎన్టీఆర్ స్టైలిష్ లుక్ లో కనిపించారు. చూస్తుంటే చాలా రగ్గడ్ లుక్ లో ఉన్నారు. కాస్త బక్కగా మారిపోయిన ఎన్టీఆర్.. గుబురు గడ్డంతో కొత్త లుక్ లోకి మారిపోయాడు. ఇందుకు సంబంధించిన పిక్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. జూనియర్ ఎన్టీఆర్ ఇలాంటి లుక్ లో గతంలో కనిపించాడు. మళ్లీ ఇప్పుడే కనిపిస్తున్నాడు. ఓ వైపు వార్-2 పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుగుతున్నాయి. అది ఇంకా రిలీజ్ కాకముందే ప్రశాంత్ నీల్ మూవీని సెట్స్ మీదకు తీసుకెళ్లాడు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుపుకుంటోంది. 2026 జూన్ 25న రిలీజ్ చేస్తున్నట్టు- ఇప్పటికే ప్రకటించారు. త్వరలోనే విదేశాల్లో షూటింగ్ ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ప్రశాంత్ నీల్ మూవీ అంటే కచ్చితంగా ఎలివేషన్లు ఉండాల్సిందే. ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్ కు ఎలాంటి ఎలివేషన్లు ఉంటాయో చూడాలి. ఈ మూవీలో ఇంకా నటీ-నటు-లను తీసుకుంటూనే ఉన్నారు.

## తండ్రి కాబోతున్న వరుణ్ తేజ్



ప్రేమ పెళ్లి చేసుకున్న మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, హీరోయిన్ లావణ్య త్రిపాఠి అందరికి షాక్ ఇచ్చారు. చాలా కాలంగా లవ్‌లో ఉన్నఈ జంట తమ బంధాన్ని సీక్రెట్ గా ఉంచారు. వరుణ్ తేజ్ - లావణ్య మధ్య ఏదో నడుస్తోందని మీడి యా కోడై కూసింది. మెగా కాంపౌండ్‌లో లావణ్య త్రిపాఠి ఎక్కుగా కనిపిస్తుండటం.. మెగా -అల్లు కుటుంబాలలో ఏ శు భకార్యం జరిగినా పాల్గొనడంతో ఈ అనుమానాలకు తావిచ్చింది. ఇద్దరూ ఈ గాసిప్స్‌పై మౌనంగానే ఉన్నారు. కానీ మొత్తనికి తమ రిలేషన్‌పై మౌనం వీడిన వరుణ్ - లావణ్య పెద్దల అంగీకారంతో ఒకటయ్యారు. ఇక తాజాగా ఈ యంగ్ కపుల్స్ కు సంబంధించి ఓ ఆసక్తికం మైన వార్త సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ జంట త్వరలో తల్లిదం డ్రులు కాబోతు న్నారు.ఈ విషయాన్ని స్వయంగా వరుణ్ తేజ్, లావణ్య అఫీషియల్‌గా ప్రకటిం చేసారు. ఒక బ్యూటిఫుల్ పిక్‌ని షేర్ చేసుకొని తాము అతి త్వరలోనే తల్లిదండ్రులు కాబోతున్నట్టుగా రివీల్ చేశా రు. వరుణ్ కూడా 'జీవితంలో అత్యంత అందమైన పాత్ర పోషించను న్నాను' అని క్యాప్షన్ పెట్టేశాడు. ప్రస్తుతం ఈ పోస్ట్ వైరల్ అవుతుండగా సినీ ప్రముఖులు ఈ జంటకు శు భాకాంక్షలు తెలుపుతున్నారు. మొత్తనికి వరుణ్ తండ్రి కాబోతున్నాడు. మెగా ఫ్యామిలి లోకి మరో వారసుడు రాబోతున్నారు. మొన్నటి వరకు వైరల్ అవుతున్న ఈ వార్త కన్ఫర్మ్ అయ్యింది.

## క్యాథరిన్ థెస్రాకు బంపర్ ఆఫర్



టాలీవుడ్‌లో అందం అభినయంతో ఆకట్టుకొనే గ్లామర్ హీరోయిన్ లో క్యాథరిన్ త్రెసా ఒకరు. 'చమ్మక్ చలో' మూవీతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ- ఇచ్చి నానితో 'పైసా', అల్లు అర్జున్‌తో 'ఇద్దరు అమ్మాయిలతో', 'రుద్రమదేవి', 'సరైనోడు' వంటి చిత్రాల్లో నటించింది. వరుస విజయాలతో దూసుకెళ్లిన క్యాథరిన్ తెరపై కనిపించి చాలాకాలం అవుతుంది. అవకాశాలు తగ్గడంతో సైలెంట్ అయిపోయింది. సోషల్ మీడియాలో కూడా కనిపించడం లేదు. ఇక తాజాగా ఈ అమ్మడు బంపర్ ఆఫర్ కొట్టేసింది..మెగాస్టార్ చిరంజీవి, దర్శకుడు అనిల్ రావిపూడి కాంబోలో మంచి ఫ్యామిలీ మూవీ తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మే లాస్ట్ వీక్ లో ప్రారంభం కానుంది. పూజా కార్యక్రమాలు, ఓపెనింగ్ అయిపోయింది కాబట్టి నేరుగా సెట్స్ లోకి వెళ్ళిపోతారు. ఇక ముందు నుంచి వైరల్ అవుతున్నట్లు-గా మెయిన్ హీరోయిన్‌గా నయనతార ఒకే అయిన విషయం తెలిసిందే. ఇక రెండో కథానాయికగా క్యాథరిన్ త్రెస్సా ఓకే అయ్యిందట. సెకండ్ హీరోయిన్ అయినప్పటికి చిరుతో ఒకటి రెండు పాటలు ఉండబోతున్నయట. అయితే ఇక్కడ క్యాథరిన్ చిరుకి సంబందించి ఓ వార్త వైరల్ అవుతుంది..ఏంటీ- అంటే.. చిరంజీతో నటించే అవకాశం క్యాథరిన్ కు 2017లోనే వచ్చిందట. 'ఖైదీ నెంబర్ 150' కోసం వివి వినాయక్ తొలుత ఆమెనే అనుకున్నారట. కానీ సుష్మితతో వచ్చిన విబేధాల కారణంగా క్యాథరిన్‌ని తప్పించి కాజల్ అగర్వాల్‌ని తీసుకున్నారట. ఇక కట్ చేస్తే తొమ్మిది సంవత్సరాల తర్వాత క్యాథరిన్ తిరిగి ఆ ఛాన్స్ దక్కించుకోవడం విశేషం.

## ఎట్టకేలకు క్షమాపణలు చెప్పేసిన సోనూ నిగమ్



కొన్ని రోజులుగా సింగర్ సోనూనిగమ్ పేరు వార్తల్లో నిలుస్తోన్న విషయం తెలిసిందే. తాజాగా ఆయన కర్ణాటక ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. బెంగళూరులో జరిగిన కాన్సర్ట్‌లో ఆయన చేసిన కామెంట్స్‌పై 'కర్ణాటక రక్షణ వేదిక' బెంగళూరు సిటీ యూనిట్ అధ్యక్షుడు ధర్మరాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదైన విషయం తెలిసిందే. తాజాగా ఈ మొత్తం వ్యవహారంపై సోనూనిగమ్ క్షమాపణలు చెప్పారు. మొదట తన కామెంట్స్‌పై పూర్తి వివరణ ఇచ్చిన ఆయన.. తాజాగా మరో పోస్ట్‌లో కన్నడ ప్రేక్షకులకు క్షమాపణలు చెప్పారు. సారీ కర్ణాటక.. నాకున్న అహం కంటే మీపై ఉన్న ప్రేమే ఎక్కువ అని పోస్ట్ చేశారు. ప్రస్తుతం ఆ పోస్ట్ వైరల్‌గా మారింది. ఇక ఈ వ్యవహారంపై వారంలోగా ఇన్వెస్టిగేషన్‌కు హాజరుకావాలంటూ బెంగళూరు పోలీసులు గాయకుడికి నోటీసులు జారీ చేశారు. మరోవైపు, సోనూపై 'కర్ణాటక ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్' బ్యాన్ విధించినట్టు సమాచారం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741